సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 193 పేజీలు: 12 వెల: 6.50

## జస్టిస్ వర్మ అభిశంసన ప్రక్రియ మొదలు

9లో

## బంగ్లా జనపనార ఉత్పత్తులపై భారత్ నిషేధం

# సాఫీగా 'స్త్రీ శక్తి'

### మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి అంతా సిద్ధం

### ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు

### సిబ్బందికి పూర్తి సాంకేతిక శిక్షణ

### 15 నుంచి ప్రారంభం కానున్న కొత్త పథకం: సిఎం చంద్రబాబు



మంగళవారం సచివాలయంలో స్త్రీశక్తి సన్నద్ధతపై అధికారులతో సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్ట్ 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని మహిళలు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్ట్ 15 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఎపిఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం 'స్త్రీశక్తి' సన్నద్ధతపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సమీక్షలో సిఎం అధికారులను ఆదేశించారు. అధిక రద్దీకి అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణ సమర్థంగా చేయాలని, అందుకు తగ్గట్టు సామర్థం పెంచుకోవాలని, భద్రత కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని... ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సూచించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు సంబంధించి ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకుని, దానికి అనుగుణంగా పథకాన్ని మరింత మెరుగ్గా అమలు పరచాలని సిఎం నిర్దేశించారు. సర్వీస్ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా సేవలు అందించేలా చూడాలన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించేలా ఈపోస్ మిషన్లకు జిపిఎస్ తప్పనిసరిగా ఎనేబుల్ చేసి ట్రాక్ చేయడం ద్వారా ప్రయాణికులకు సమాచారాన్ని అందించాలి. ఆర్టీజిఎస్‌తో అనుసంధానమై పనిచేయాలి. సమస్యలు ఎక్కడైనా ఉత్పన్నమైతే వాటిని వెంటనే పరిష్కరించేలా వ్యవస్థ సిద్దంగా ఉండాలి. బస్ స్టేషన్లు అత్యంత పరిశుభ్రంగా ఉండాలి. ఎప్పటికప్పుడు చెత్త తొలిగించాలి. టాయిలెట్లను ప్రతి 2 గంటలకు ఒకసారి శుభ్రపరచాలి. దీనిపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలి. ప్రయాణికులు ఎక్కడా అసౌకర్యానికి గురి కాకూడదు. అన్ని బస్ స్టేషన్లలో తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రూ.30 కోట్లతో చేపట్టిన బస్ స్టేషన్ల మరమ్మతులు, పెయింటింగ్ పనులు ఈ ఏడాది డిసెంబర్‌నాటికి పూర్తికావాలి. అవసరమైనచోట్ల కొత్తగా ఫ్యాన్లు, చైర్లు ఏర్పాటుచేయాలి. ప్యాసింజర్లకు >>2



మంగళవారం పులివెందులలో ఓటు వేయడానికి వచ్చిన స్థానికులు

# బాక్సుల్లో తీర్పు భద్రం

### ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

#### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



**మంగళగిరి, ఆగస్టు 12:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నికలు రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక చారిత్రాత్మక మలుపు అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఈ రెండు ప్రాంతాల్లో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. గతంలో నామినేషన్ వేయడం అంటే ప్రాణాలను పణంగా పెట్టినట్టే. అభ్యర్థుల పత్రాలు లాక్కో వడం, రోడ్లపై దాడులు, ఇళ్ల వద్ద >>2

### ప్రశాంతంగా ముగిసిన జడ్పిటిసి ఉప ఎన్నికలు

### పులివెందులలో ఎంపి అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ హౌస్ అరెస్టు

### ఒంటిమిట్టలో ఉద్రిక్త వాతావరణం

**కడప, ఆగస్టు 12, ప్రభాతవార్త బ్యూరో:** స్వల్ప ఘటనల మినహా మంగళవారం పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలకు జరిగిన ఉప ఎన్నికలపోలింగ్ ప్రశాంతంగాముగిసింది. పులివెందులలో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కడప ఎంపి అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి లను హౌస్ అరెస్టు చేయగా ఒంటిమిట్టలో వైఎస్సార్సీ నేతలు వర్సెస్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నట్టుగా పోలింగ్ జరిగింది. పులివెందులలో పోలింగ్ ప్రశాంతంగా జరగగా, ఒంటిమిట్టలో మాత్రం కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొన్ని చోట్ల వైసిపి, టిడిపి నేతలు పరస్పర వాగ్వాదం చేసుకున్నారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సాలాబాగులోని 29, 30 పోలింగ్ కేంద్రాలకు వెళ్లారని తెలుసుకున్న రాజంపేట ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ మంత్రి అంజాద్‌బాష, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు అక్కడకు చేరుకోవడంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. ఎస్పీ రంగప్రవేశం చేసి అక్కడ >>2

### రెండు స్థానాలు టిడిపివే: మంత్రి రాంప్రసాద్ రెడ్డి 2లో

## హాస్టళ్ల నిర్వహణకు రూ. 300 కోట్లు విడుదల

### -మంత్రి వీరాంజనేయ స్వామి

**విజయవాడ. ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** హాస్టల్స్ నిర్వహణ, నూతన హాస్టల్స్ నిర్మాణాలకు రూ. 300 కోట్లు విడుదల చేసినట్లు సంక్షేమ, వికలాంగుల సీనియర్ సిటిజన్ సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాల మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. హాస్టల్స్‌లో తమ పిల్లలను చేర్పించే విద్యార్థుల తల్లితండ్రుల్లో భరోసా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని. విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రీజనల్ కాన్ఫరెన్స్‌ను మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ వసతి గృహాల మరమత్తుల నిమిత్తం రూ. 143 కోట్లు, నూతనంగా నిర్మించే హాస్టల్ భవనాలకు రూ. 100 కోట్లకు పైగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి దాదాపు రూ. 50 కోట్లు విడుదల చేయడం జరిందన్నారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నా >>2

## గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయెల్: ప్రియాంక

9లో

# 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ

### కూటమి సర్కార్‌లో టిడిపి విధేయులకే ఎక్కువ పదవులు

### నాదెండ్ల బ్రహ్మం, పోతుల బాల కోటయ్య, కమ్మరి పార్వతి ప్రభృతులకు చోటు

### బిజెపికి దక్కిన తెలుగు, సంస్కృత అకాడెమీ చైర్మన్ పదవి

### జనసేనకు జానపదకళల అకాడెమీ

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్లకు సంతృప్తి కలిగిస్తూ ప్రభుత్వం నామినేటేడ్ పదవులను కట్టబెట్టింది,గత శాసనసభ ఎన్నికలో అధిష్టానం ఆదేశాల మేరకు ఎన్నికల బరినుంచి తప్పుకున్న పలువురు టిడిపి ప్రముఖులకు ఈ పర్యాయం అవకాశం లభించింది.మొదటి నుంచి టిడిపిని నమ్ముకున్న ప్రముఖుల్లో పార్టీ తెలుగుదేశం సామాజిక మధ్యమం, తెలుగునాడు విద్యార్థి సంఘంలో చురుగ్గా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మంకు కమ్మ కార్పోరేషన్ పదవి దక్కింది.అమరావతి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన పోతుల బాలకోటయ్య నామినేటెడ్ పదవి దక్కింది.ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్ పదవి బుచ్చి రామ్ ప్రసాద్ (గుంటూరు వెస్ట్)కు దక్కింది. కూటమి పక్షాల్లో జానపద కళలు సృజనాత్మకత అకాడమీ - వంపూరు గంగులయ్య - పాడేరు - జెఎస్పి దక్కింది, ఎస్సీ కారోషన్ బాధ్యత టిడిపి వీరవిదేయుడు ఆకే పోగుకు దక్కింది. ఎపిలో 31 నామినేటేడ్ పోస్టు ప్రభుత్వం భర్తీ చేసింది.ఆ మేరకు ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది, ఓసి 6, బీసీ 17, ఎస్సి 4, ఎస్టీ 1, మైనార్టీ 2 కేటాయించారు.ఇందులో టిడిపికి 26, జనసేనకి 3, బిజెపికి 2 పదవులను ఇచ్చింది.అయితే టిడిపికి కేటాయించిన ఒక నామినేటేడ్ పదవిని చివరి క్షణంలో అమరావతి బహుజన ఎజెఎసికి చెందిన బాల కోటయ్యకు కేటాయించింది. గత ఎన్నికల్లో ఆయన తిరువూరు టిడిపి సీటును ఆశించి భంగపడ్డారు.ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఆకేపోగు ప్రభాకర్ - కొడుమూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు - పోతుల బాల కొట్టయ్య - నందిగామ,ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ అధ్యక్షునిగా బ్రహ్మం చౌదరి - గురజాల, ఆంధ్రప్రదేశ్ ముదలియార్ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - సి.ఎస్. త్యాగరాజన్ - చిత్తూరు,ఆంధ్రప్రదేశ్ బొందిలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - డి. విక్రమ్ సింగ్ - కర్నూలు, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్‌కి దాసరి శ్రీనివాసులు - తిరుపతి బిజెపికి కేటాయించారు. ఆంధ్ర ప్రదేశ్ వడ్డీ అభివృద్ధి కార్పొరేషన్ - గుంటసల వెంకట లక్ష్మి దెందులూరు - జెఎస్పి ఆంధ్ర ప్రదేశ్ ఆరెకటిక / కటిక / ఆరే సూర్యవంశీ సంక్షేమ,అభివృద్ధి సంఘం - హరికృష్ణరావు హనుమంతకరి - తాడిపత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - కమ్మరి పార్వతి - పాణ్యం- టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి వక్కలిగ,వక్కలిగర, కుంచిటిగ సంక్షేమఅభివృద్ధి సంఘం - లక్ష్మీనారాయణ - మడకశిర ఆంధ్రప్రదేశ్ నగరాలు సంక్షేమ >>2

## ప్రైవేటు స్కూళ్లలో ఉచిత విద్య

### విద్యాహక్కు చట్టం కింద కోటా సీట్ల భర్తీకి అదనపు నోటిఫికేషన్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలోని పేద విద్యార్థులకు తీపి కబురు తెలిపింది. ఆర్థికంగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్దులకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచితంగా విద్యను అభ్యసించేందుకు ఎపి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఇందులో భాగంగా విద్యా సంవత్సరం 2025-26కు సంబంధించి విద్యాహక్కు చట్టం కోటా సీట్లభర్తీకి అదనపు నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టంకింద పేద, బలహీన వర్గాల పిల్లలకు ఉచితంగా విద్యనందించేందుకు 25శాతం సీట్లను కేటాయిస్తుంది. అయితే, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ >>2

## తిరుపతి కేంద్రంగా ఆధ్యాత్మిక కారిడార్

### బిజెపి రాష్ట్ర చీఫ్ మాధవ్

**తిరుపతి, ఆగస్టు12. ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమలుచేస్తున్న సంక్షేమపథకాల స్ఫూర్తితో ఎపిలో బిజెపిని సంస్థాగతంగా బలపరచడానికి ఒక రోడ్‌మ్యాప్ రూపొందిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. రాష్ట్రంలో పార్టీకోసం పనిచేస్తున్న కార్యకర్తల శ్రమ వృధాకానివ్వబోనని భరోసానిచ్చారు. రాష్ట్రరాజధాని అమరావతిని స్మార్ట్ సిటీ పథకం క్రింద అభివృద్ధి చేయడానికి, అమలుకు కేంద్రప్రభుత్వం అనుమతిమంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో ఆధ్యాత్మికనగరం తిరు పతిని కేంద్రాంగా చేసుకుని ఆధ్యాత్మిక కారిడార్ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమత ఉద్యోగులను ఇతర >>2

## షెడ్యూలు ప్రకారం పోలవరం పనులు

### - మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టును అందుబాటులోకి 2027 డిసెంబర్ నాటికి తీసుకొచ్చేలా చురుకుగా పనులు జరుగుతున్నాయని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. తెలిపారు. గత ప్రభుత్వం ముంచేసిన పోలవరం ప్రాజెక్టు పనులను గాడిలో పెట్టి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు షెడ్యూల్ విడుదల చేశారని, ఆయన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు ప్రాజెక్టు పనుల్లో కీలకమైన గ్యాప్2 డయా ఫ్రంవాల్‌ను 1396 మీటర్ల పొడవున నిర్మించాల్సి ఉండగా మంగళవారం నాటికి 500మీటర్ల పొడవున నిర్మాణ పనులు పూర్తిచేశామనిస్పష్టం చేశారు. >>2

## రాష్ట్రానికి కొత్తగా సెమీ కండక్టర్ ప్రాజెక్టు

### ఒడిశా, పంజాబ్‌లోనూ ఏర్పాటు

### కేంద్ర కేబినెట్ నిర్ణయం



**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటుచేయాలని కేంద్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల్లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మొత్తంగా రూ.4594కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు తెలియజేశారు. ఏపీలో అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ సంస్థ రూ.468 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.

దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ కేంద్ర కేబినెట్ నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. తాజాగా ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. తద్వారా 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా మారనున్నాయని కేంద్రంతెలిపింది. ఎలక్ట్రానిక్‌తయారీ ఎకో >>2

## జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కొనుగోళ్లు!

### ఎసిబి కోర్టుకు సమర్పించిన అనుబంధ ఛార్జిషీటు-2లో సిట్

### అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులు పాత్ర కూడా..

### పలు డిస్టిలరీలతో జరిపిన చర్చల వివరాలు వెల్లడించిన సిట్

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ స్కామ్‌లో మాజీ సిఎం జగన్ పాత్ర ఉందని స్పష్టం చేసింది. ఈ కథంతా ఆయన ఆదేశాలతో, ఆయన అనుమతి జరిగిందని వాదిస్తుంది. సోమవారం సిట్ అనుబంధ చార్జిషీట్-2ను విజయవాడ ఎసిబి కోర్టుకు సమర్పించింది.ఈ నివేదికలో జగన్ కనుసన్నల్లోనే లిక్కరు కొనుగోళ్లు జరిగినట్లు ప్రస్తావించింది. ఆధారాలను నిందితులు పక్కాప్రణాళికతో ధ్వంసం చేసినట్లు సిట్ గుర్తించింది. దీంతో మాజీ సిఎం జగన్‌కు ఉచ్చుబిగుస్తుంది. అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులుకు ఇందులో పాత్ర ఉన్నట్లు అనుబంధ ఛార్జీషీట్‌లో పేర్కొంది. ఫోన్ నంబర్ల ఫోరెన్సిక్‌విశ్లేషణలోనూ నిందితులమధ్య జరిగిన సంభాషణలు, సంక్షిప్త సందేశాలు, ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ సమావేశమైందనేదిసైతం బహిర్గతమైంది. ఎవరికి ఎంతెంత మద్యం ఆర్డర్లు ఇచ్చారనే వివరాలు తెలియజేసే ఓఎస్ దస్త్రాలు, అనుబంధ పత్రాలు మార్చేయడం, అందులోని వివరాలను ధ్వంసం చేయడంపై చర్చించేందుకు 2023 నవంబరు 2న వడ్డేశ్వరంలో కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సత్యప్రసాద్, అప్పటి ఇంటెలిజెన్స్ డిజి పిఎస్ఆర్ ఆంజనేయులు, బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి,నాటి సిఎం కార్యదర్శి ధనుంజయరెడ్డి, ఓఎస్‌డి కృష్ణమోహన్‌రెడ్డి కలుసుకున్నారని సిట్ తన నివేదికలో పేర్కొంది. గోవిందప్ప బాలాజీ ఫోన్ నంబరుతోనూ లొకేషన్ పరిశీలించగా 2023 సెప్టెంబరు 14 న జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి సమీపంలో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, అవినాష్, వెంకటేశ్‌నాయుడుతో గోవిందప్ప బాలాజీ ఉన్నారు. ఏ1గా ఉన్న రాజ్ కెసిరెడ్డి పిఎ మల్లేశ్ ఫోన్‌ను ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపగా ఎస్ఓఎం డిస్టిలరీస్, బ్రూవరీస్ అధ్యక్షుడు దివాకరన్‌తో జరిపిన సంభాషణలు బయటకు వచ్చాయి. వీటి ఆధారంగా మద్యం కుంభకోణంలో రాజ్ కెసిరెడ్డి ప్రభావవంతమైన వ్యక్తిగా తేలింది. బూనేటి చాణక్య, విజయసాయిరెడ్డి బెదిరింపుల కారణంగా ముడుపులు చెల్లించాల్సి వచ్చిందని ఓం సన్స్ లిమిటెడ్ డిస్టిలరీలో పనిచేసే జయరాం ఫోన్ సంభాషణతో బయటపడింది. ఓం సన్స్ ఉన్నత కార్యనిర్వాహకులతో జయరాం చేసిన వాట్సప్ చాట్‌లను పునరుద్ధరించగా నిందితుల ఒత్తిడి కారణంగా వారికి భారీ మొత్తంలో నగదు ఎలా అందజేశారో తేలింది. రాజ్ కెసిరెడ్డి, అతని సహచరుల నుంచి ముడుపుల స్వీకరణ, ఆర్థిక అవకతవకలు, ముడుపులు దాచడానికి ప్రయత్నించారు. అంతేకాకుండా అధికారిక మద్యం సరఫరా ఆర్డర్లను తారుమారు చేసేందుకు, నాశనం చేయడానికి వ్యూహాలపై చర్చించడానికి తాడేపల్లిలో 2024 జనవరిలో సమావేశాలు నిర్వహించారు.

ఈ సమావేశాలకు ధనుంజయరెడ్డి హాజరైనట్లు సెల్‌టవర్ డేటా, సాక్షుల వాంగ్మూలాల ద్వారానిర్ధరించారు. ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసేందుకు ప్రణాళికరూపకల్పన, అమలులో ఆయన ప్రమేయంఉంది. వైఎస్సార్సీ నేత చెవిరెడ్డి భాస్కరరెడ్డి మద్యం ముడుపుల వార్‌రూమ్‌లో ఉన్నారని >>2

## రికార్డు వ్యవధిలో రాజధాని పనులు

### నిర్మాణాల పురోగతిపై సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ. ఆగస్టు 12 ,ప్రభాతవార్తప్రతినిధి:** రికార్డు టైమ్‌లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై సిఎం సిఆర్‌డిఎ, ఎడిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఎడిసి అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాసనగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సిఎం >>2

## వచ్చే ఐదు రోజులు భారీ వర్షసూచన

### వాయుగుండం ఏర్పడే అవకాశం

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే ఐదు రోజుల్లో పలు ప్రాంతాల్లో భారీ వానలు పడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. ఆ తర్వాత అది వాయుగుండంగా బలపడి శనివారం నాటికి తీరం దాటొచ్చని ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్, ఇతర వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి. బుధవారం నుంచి శనివారం వరకు కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మంగళవారంఅల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పలు చోట్ల సాధారణ నుంచి భారీ వర్షాలు కురిసాయి. సోమవారం రాత్రి నాటికి కాకినాడ జిల్లా రౌతలపూడిలో అత్యధికంగా 42.2 మిల్లీమీటర్లు, అల్లూరి జిల్లా పెద బయలులో 41 మిల్లీమీటర్లు, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 40.2మిల్లీమీటర్లు, గుంటూరు జిల్లా బేతపూడిలో 38 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం దాములూరు శివారుకు కూడలి వద్ద వైరా, కట్టలేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కూడలి పల్లంపల్లి లో లెవెల్ కాజ్వే మీదుగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేశారు. ఖమ్మం జిల్లాలో కురిసిన వర్షాలకు వైరా ఏటికి భారీగా వరద నీరు >>2

13-08pg2exHMNWJQE 2_13-08pg2exHMNWJQE.qxd 8/13/2025 12:17 AM Page 1





మంగళవారం పార్లమెంటు వద్ద నిరసన ప్రదర్శన జరిపిన కాంగ్రెస్ ఎంపి సోనియా గాంధీ, డిఎంకె ఎంపి టిఆర్ బాలు, ఎన్ఎస్‌పి ఎంపి సుప్రియా సూలె ప్రభృతులు

# సాఫీగా 'స్త్రీ శక్తి'

>> సహకరించేలా 24 గంటలు ఆర్టీసీ సిబ్బంది బస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండాలి.

**బ్రేక్ డౌన్‌లు తలెత్తకుండా..**

రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు అదనంగా నడపాల్సి వస్తుండటంతో బస్సులు ఎక్కడా బ్రేక్ డౌన్ కాకుండా చర్యలు తీసుకున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డనరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్రమంతా ప్రయాణించవచ్చని వివరించారు. వీరికి జీరో ఫేర్ టిక్కెట్ కోసం ఈపోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్ ఆగస్ట్ 14కల్లా అప్డేట్ చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి సిబ్బందికి శిక్షణ కూడా పూర్తయ్యిందని వెల్లడించారు. స్త్రీశక్తి పథకాన్ని ముఖ్యమంత్రి ఈనెల 15న మధ్యాహ్నం విజయవాడలోని పండింట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రారంభిస్తారు. మరోవైపు సమీక్షలో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అందించే సాయంపైనా అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో కలిపి... కొత్త పథకం రూపొందించేందుకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సిఎం సూచించారు.



కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మంగళవారం న్యూఢిల్లీలో 'హర్ ఘర్ తిరంగా ర్యాలీ'లో పాల్గొన్న దృశ్యం

# బాక్సుల్లో తీర్పు భద్రం

>> నుండి ఇరువర్గాలవారిని పంపించారు. ఉదయం నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాల యందు 10601 ఓట్లు ఉండగా 80 శాతం పోలింగ్ నమోదైంది. కొన్ని చోట్ల అధికార పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారని వైఎస్సార్సీ నేతలు విమర్శించారు. కొన్ని బూతుల్లో వైఎస్సార్సీ వర్గీయులు రిగ్గింగ్ చేస్తున్నారన్న సమాచారంతోనే తాము బూతుల వద్దకు వెళ్లాం తప్ప ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదని టిడిపి నేతలు మీడియాకు వివరించారు. పులివెందులలో మొదటిసారి ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం చర్చనీయాంశంగామారింది. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలన్నింటిలోను ఇక్కడ ఏకగ్రీవాలు జరిగేవి. ఈసారి అందుకు భిన్నంగా ఎన్నికలు జరగడం చర్చనీయాంశం అయింది. కర్నూలు రేంజ్ డిఐజి ప్రవీణ్ పులివెందులలో మకాం పెట్టి ఎన్నికలను పర్యవేక్షించారు. కడప ఎస్పీ అశోక్‌కుమార్‌తో కలిసి పులివెందులలోని వైఎస్సార్సీ కార్యాలయానికి వెళ్లి అక్కడున్న ఆ పార్టీ కార్యకర్తలను వెళ్లిపోవాలని హుకుం జారీ చేయడంతో కార్యకర్తలు తిరగబడ్డారు. దీంతో కొంతసేపు గందరగోళం ఏర్పడింది. గత సాధారణ జిల్లా పరిషత్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాలు ఏకగ్రీవంగా కాగా ఈ ఉప ఎన్నికలు మాత్రం పోలింగ్ సజావుగా సాగింది. పోలింగ్ సరళిని పరిశీలిస్తే అధికార పార్టీకి రెండు చోట్ల విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# జగన్ కనుసన్నల్లోనే లిక్కర్ కొనుగోళ్లు!

>> తేలింది. వైఎస్సార్సీ తరఫున ఎన్నికల్లో డబ్బులను పంచేందుకు రాజ్ కెసిరెడ్డి నుంచి లంచాలు స్వీకరించారని సిట్ తన నివేదికలో తెలిపింది. మద్యం వ్యాపారం విషయంలో సత్యప్రసాద్‌తో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి సంబంధం కలిగి ఉన్నట్లు ఫోన్ల కాల్‌డేటా, సంక్షిప్త సందేశాలు రుజువు చేశాయి. మరో సందేశంలో ధనుంజయరెడ్డికి వాసుదేవరెడ్డి, వెంకట సత్యప్రసాద్‌కి మధ్య జరిగిన సంభాషణ ప్రధానంగా వెలుగుచూసింది. ఫోన్ నంబరు ఆధారంగా ధనుంజయరెడ్డి లొకేషన్లను పరిశీలించగా 2023 జులై 1న సైమన్ ప్రసన్న, పురుషోత్తం వరుణ్‌కుమార్, పైలా దిలీప్‌తో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 56లో సమావేశమైనట్లు తేలింది.

అదే రోజు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 72 లో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, పురుషోత్తం వరుణ్‌కుమార్, ముప్పిడి అవినాష్‌రెడ్డి, బూనేటి చాణక్యలను ఆయన కలిసినట్లు తేలింది. పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి 2023 ఆగస్టు 6న హైదరాబాద్‌లోని మెహదీపట్నం, ఆసిఫ్ నగర్ ప్రాంతంలో వెంకటేశ్ నాయుడుతో కలిసి ఉన్నట్లు స్పష్టమైంది. సరిగ్గా అదేరోజు హైదరాబాద్‌లోని రేతిబౌలిలో బూనేటి చాణక్యతో ఉన్నారు. మద్యం వ్యాపారం విషయంలో సత్యప్రసాద్‌తో రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి సంబంధం కలిగి ఉన్నట్లు ఫోన్ల కాల్‌డేటా, సంక్షిప్త సందేశాలు రుజువు చేశాయి. మరో సందేశంలో ధనుంజయరెడ్డికి వాసుదేవరెడ్డి, వెంకట సత్యప్రసాద్‌కి మధ్య జరిగిన సంభాషణ ప్రధానంగా వెలుగుచూసింది.

ఫోన్ నంబరు ఆధారంగా ధనుంజయరెడ్డి లొకేషన్లను పరిశీలించగా 2023 జులై 1న సైమన్‌ప్రసన్న, పురుషోత్తం వరుణ్‌కుమార్, పైలా దిలీప్‌తో హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 56లో సమావేశమైనట్లు తేలింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 72లో వైఎస్సార్సీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, పురుషోత్తం వరుణ్‌కుమార్, ముప్పిడి అవినాష్‌రెడ్డి, బూనేటి చాణక్యలను ఆయన కలిసినట్లు తేలింది. పెళ్లకూరు కృష్ణమోహన్‌రెడ్డి 2023 ఆగస్టు 6న హైదరాబాద్‌లోని మెహదీపట్నం, ఆసిఫ్‌నగర్ ప్రాంతంలో వెంకటేశ్ నాయుడుతో కలిసి ఉన్నట్లు స్పష్టమైంది. సరిగ్గా అదేరోజు హైదరాబాద్‌లోని రేతిబౌలిలో బూనేటి చాణక్యతో ఉన్నారు.

# ఆధ్యాత్మిక కారిడార్

>> శాఖలకు బదలీ చేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర బిజెపి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా మంగళవారం ఉదయం 'సారధ్యం'కార్యక్రమంలో పాల్గొనేందుకు మాధవ్ తిరుపతికి చేరుకున్నారు. ఉదయం ఆయన నగరంలోని బైరాగిపట్టెడలో ఉన్న బాబూ జగజ్జీవన్‌రామ్ ఉద్యానవనం వద్దకు వచ్చారు. ఆయనకు బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాజీ ఎంపి డాక్టర్ వరప్రసాద్, బిజెపి నాయకులు చంద్రారెడ్డి, గుండాల గోపీనాథరెడ్డి, కోలా ఆనంద్, మునిసుబ్రమణ్యం, సైకం జయచంద్రారెడ్డి, పృథ్వీరెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, గాలిపుష్పలత, సింగంశెట్టి సుబ్బరామయ్య, పిసి రాయల్, రాటకొండ విశ్వనాథ్, అక్కినపల్లి మునికృష్ణయ్య తదితరులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన లీలామహల్‌కూడలికి చేరుకున్నారు. అక్కడ కృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసిపుష్పాంజలి ఘటించారు. అక్కడ నుండి నగరవీధుల్లో భారీప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కచ్చపి ఆడిటోరియంలో జరిగిన సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాధవ్ మాట్లాడారు. తిరుపతిని పూర్తిస్థాయిలో కేంద్రం 100కోట్ల రూపాయలు స్మార్ట్‌సిటీ నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

# ప్రజాస్వామ్యం గెలిచిన రోజు

>> బెదిరింపులు, పోలీసులు చూడనట్టు చూడటం! ఇవన్నీ సాధారణమైపోయిన కాలమని గుర్తుచేశారు. పులివెందులలోనే 11 మంది, ఒంటిమిట్టలో పలువురు అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేయడం ప్రజాస్వామ్యం మళ్లీ శ్వాస తీసుకున్న సంకేతమని ఆయన అన్నారు. వైఎస్సార్సీ 'లక్కీ నంబర్' అని చెప్పుకునే 11 నామినేషన్లు పులివెందులలో రావడం, ప్రజలు ఇక భయంకి లోబడరనే స్పష్టత ఇస్తోంది అన్నారు. ఓటమి భయం ముందే పసిగట్టి వైఎస్సార్సీ అడ్డగోలు ఆరోపణలకు దిగిందని, ఎన్నికల కమిషనర్ టిడిపికి అనుకూలంగా వ్యవహరించారనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నీలం సాహ్ని గారు వైఎస్సార్సీ ప్రభుత్వంలోనే నియమితులైనవారు ఈ వాస్తవం మర్చిపోకూడదు అని గుర్తుచేశారు. ప్రజల ఓటు హక్కును కాపాడడంలో ఈసారి పోలీసులు తటస్థంగా, ధైర్యంగా వ్యవహరించారని ప్రశంసించారు. ఎక్కడా భయభ్రాంతులులేకుండా దాదాపు 85శాతం పోలింగ్‌జరగడం ప్రజల్లోని ఉత్సాహానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్యం గెలిచిన రోజు. వైఎస్సార్సీ ఏకగ్రీవ పాలనకు ముగింపు పలికిన రోజు. పులివెందుల, ఒంటిమిట్టలో టిడిపి అభ్యర్థుల ఘన విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఇదిఆరంభమని, పార్టీశ్రేణులు మరియు ప్రజాస్వామ్యవాదులందరికీ అభినందనలు తెలిపారు.

# వర్షసూచన

>> చేరింది. బాపట్లజిల్లా చీరాలలో భారీ వర్షం దంచికొట్టింది. చీరాల, వేటపాలెం ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన జోరున వర్షం కురిసింది. దీంతో చీరాల పట్టణంలోని ప్రధాన రహదారులలోకి భారీగా వర్షపునీరు చేరి చెరువులను తలపించాయి. ఉత్తర కోస్తాంధ్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో రేపు పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. ఎల్లుండి వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. దీని ప్రభావంతో బుధ, గురు వారాల్లో కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందని తెలిపారు. సహాయక చర్యల కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీనెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలని కోరారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు

# ప్రైవేటు స్కూళ్లలోఉచిత విద్య

>> సీట్ల భర్తీకోసం గతంలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, 1వ తరగతిలో కేటాయించిన 25శాతం సీట్లలో మిగిలిన ఖాళీల భర్తీకి అదనపు నోటిఫికేషన్ విడుదలైంది. విద్యాహక్కు చట్టం- 2009 ప్రకారం.. 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలి. ఈ చట్టంలోని సెక్షన్ 12(1)(సీ) ప్రకారం.. ప్రైవేట్ స్కూళ్లు తమ 1వ తరగతి సీట్లలో 25 శాతం సీట్లను వెనుకబడిన వర్గాల (ఎస్సీ,ఎస్టీ.బీసీ), ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్), అనాథలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగ పిల్లల కోసం రిజర్వ్ చేయాలి. ఈ సీట్ల కేటాయింపు లాటరీ విధానం ద్వారా జరుగుతుంది. ఇది పారదర్శకతను నిర్ధారిస్తుంది. ఈ పథకం ఆంధ్రప్రదేశ్‌లో 2022-23 నుంచి అమలులో ఉంది. మరోవైపు ఎపి ట్రిపుల్ ఐటి నోటిఫికేషన్ 2025 కూడా విడుదలై.. దరఖాస్తు ప్రక్రియ కొనసాగు తోంది. రాష్ట్ర సిలబస్ స్కూళ్లకు జూన్ 1, 2025 నాటికి ఐదు సంవత్సరాలు పూర్తి కావాలి. సీబీఎస్ఇ, ఐసీఎస్ఇ, ఐబీ స్కూళ్లకు ఏప్రిల్ 1, 2025 నాటికి 5 సంవత్సరాలు ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.5లక్షలకు మించకూడదు.

**దరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాశ్వత నివాసిగా ఉండాలి.**

ఆన్‌లైన్‌లో ధరఖాస్తుకు ముఖ్యమైన తేదీలు, దరఖాస్తుల స్వీకరణ వివరాలు ఇలా ఉన్నాయి, ఈ రోజు నుంచి ఈ నెల 20వరకు అర్హత నిర్ధారణ, 25న ఫలితాలు వెల్లడిస్తారు, 31న అడ్మిషన్ ఖరారు చేస్తారు,

# రికార్డు వ్యవధిలో రాజధాని పనులు

>> స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్‌లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సిఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సిఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు.

**రైతులకు ఇబ్బంది లేని రీతిలో ప్లాట్ల బదిలీ**

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

# పోలవరం పనులు

>> మూడు ట్రెంచ్ కట్టర్లు, మూడు గ్రాబర్లతో గ్యాప్2 డయా ఫ్రంవాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేసేలా, అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. వరదల సమయంలో సైతం డివాటరింగ్ చేస్తూ శరవేగంగా పనులు జరుగుతున్నాయని, ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యాం నిర్మాణ పనులు సైతం 90శాతంకు పైగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాన్ని చక్క దిద్దామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తవుతుందన్నారు.

# రెండు స్థానాలు టిడిపివే: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**కడప కార్పొరేషన్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఉమ్మడి కడప జిల్లాలో నిర్వహించిన రెండు జడ్పీటిసి స్థానాలను టిడిపి కైవసం చేసుకుంటుందని రాష్ట్ర రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికల ఇన్చార్జిగా తనను నియమించారని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తాము ప్రజలను కోరామని తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం తెలంగాణకువెళితే, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. రెండు జెడ్పీటిసి స్థానాలు గెలిచి సిఎంకు కానుకగా ఇస్తామని పేర్కొన్నారు. కొన్ని మీడియా ఛానళ్లలో మంత్రి రౌడీయిజం చేస్తున్నాడని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. టిడిపి కార్యకర్తకు ఆపద వస్తే పార్టీ తరపున తాము ఆదుకుంటామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఉంది కాబట్టే వైఎస్సార్సీ అభ్యర్థులు నామినేషన్ వేశారని గుర్తుపెట్టుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో మూడు కోట్లకు పైగా ఓటు హక్కు ఉన్న స్థానాలను ప్రత్యర్థులను భయపెట్టి ఏకగ్రీవం చేశారని, ప్రస్తుతం 35 వేల ఓట్లు ఉన్న స్థానానికి మాత్రమే ఇక్కడ ఎన్నికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఎవరి హయాంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారో దీనిని బట్టి స్పష్టమవుతుందని తెలిపారు. అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయించలేదని చెప్పారు. ప్రేమ, అనురాగాలతో ఓటు అడిగాము తప్ప, ఎక్కడ రాజీ, లాలూచీ తాము పడలేదని పేర్కొన్నారు. టిడిపి ఏజెంట్లపై వైఎస్సార్సీ మూకలు రౌడీయిజం, దుర్భాషలాడడం చేశారని తెలిపారు. పెన్షనర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళితే వైఎస్సార్సీ మూకలు బెదిరించాలని చెప్పారు. ఎమ్మెల్యే ఆర్కే పార్టీ అమర్నాథ్ రెడ్డి మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఇక్కడ ఏం పని అనడం హాస్యాస్పదమన్నారు.

# బాలికతో అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు

## విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘటన

**విశాఖ క్రైమ్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** పదిహేడేళ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించివ్యక్తిపై విశాఖ స్టీల్ ప్లాంట్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..స్టీల్ ప్లాంట్ ప్రాంతానికి చెందిన బాలిక మంగళవారం సాయంత్రం షటిల్ ఆడుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో పార్కింగ్ దగ్గర స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కిరణ్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. అసభ్య పదజాలాలతో బాలికతో అనుచితంగా ప్రవర్తించడంతో బాధితురాలు తల్లి దండ్రులకుతెలియజేసింది. బాలిక తల్లిదండ్రులు స్టీల్ ప్లాంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఈ నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి కిరణ్‌పై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# దోడా జిల్లాలో 1508 మీటర్ల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ



**దోడా,ఆగస్టు 12:** జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో సోమవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సుమారు 1508 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఆ భారీ త్రివర్ణ పతాకంతో .. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తిరంగా ర్యాలీలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దోడా జిల్లా డిప్యూటీ కమిషనర్ హర్విందర్ సింగ్ నేతృత్వంలో మెగా తిరంగా ర్యాలీ జరిగింది. జాతీయ జెండాను ప్రదర్శించిన విద్యార్థులు తమ దేశభక్తిని చాటుకున్నారు. వెల్కమ్ దోడా ఎంట్రీ గేటు నుంచి కమ్యూనిటీ హాల్ వరకు ఈ తిరంగా ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు తమ స్ఫూర్తిని, ఐకమత్యాన్ని చాటారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు కూడా ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. దేశభక్తికి చెందిన గీతాలు పాడారు, నినాదాలు చేశారు. జిల్లాలోని ఇతర పట్టణాల్లో కూడా ర్యాలీ చేపట్టారు

# విడుదల

>> మన్నారు. అలాగే వసతుల మెరుగుపై దృష్టి సారించామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అహ్లాదకరంగా ఉంటూ చదువుపై దృష్టి నిలిపేలాచర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా హాస్టల్ భవనాలు నిర్మాణాలు చేపడుతున్నామని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం అందిస్తున్నాము. ఈ ఏడాది నుండి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు కార్పెట్, టవల్స్, బెడ్ షీట్స్ కూడా అందిస్తున్నామన్నారు.

# వారం - వర్జ్యం

13-08-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
చవితి ఉ.6.36, పంచమి తె.4.24
ఉత్తరభాద్ర ఉ.10.32
వర్జ్యం : రా.9.48-11.19
దు.ఉ.11.48-12.39
శుభసమయం: ఉ.6.45-7.30, సా.6.30-7.10
రాహుకాలం - మ.12.00-1.30

# వారాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి.

**వృషభం :** వివాహ, ఉద్యోగ యత్నాలు సాగిస్తారు. సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మిథునం:** కుటుంబ సభ్యులందరి ప్రోత్సాహం లభిస్తుంది, ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం :** శుభకార్యాలలో బంధు, మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తు లాభం.

**సింహం:** నూతన గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**కన్య :** ఆర్థికపరమైన లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్థలాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** సంఘంలో గౌరవప్రతిష్ఠలు పెరుగుతాయి. అపురూపమైన వస్తువులు సేకరిస్తారు.

**వృశ్చికం:** ఇంటియందు శుభకార్యాల ప్రసాత్వన వుంటుంది. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఓర్పు, నేర్పులతో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు.

**మకరం:** భూములు, స్థలాలు కొనుగోలు చేస్తారు. బంధువ నుండి కీలక సమాచారం అందుకుంటారు.


**కుంభం:** రావలసిన పాతబాకీలు వసూలవుతాయి. నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం.

**మీనం :** సన్నిహితులనుండి శుభవార్తలు అందుకుంటారు. నూతన కాంట్రాక్టులు లాభిస్తాయి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సీమలో తొలి రైల్వే లోకోపైలట్‌గా అమల కుమారి

## 29మందికి లోకోపైలట్ పదోన్నతులు



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 12,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఇటీవల జరిగిన లోకో పైలట్‌ల పదోన్నతులలో అమల కుమారి అనే మహిళ సైతం రైల్వే లోకోపైలట్‌గా ఎంపికయ్యారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, సీనియర్ డిఇఇ (టిఆర్ఎస్ఓ) సి వీరయ్య, డిపిఓ కోఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్‌లు అమల కుమారికి లోకోపైలట్ నియామక పత్రాలు అందచేశారు. ఆర్ఆర్‌బి 2019బ్యాచ్‌కి చెందిన అమల కుమారి శిక్షణ అనంతరం 2020 ఏప్రిల్ 20న సహాయ లోకో పైలట్‌గా తనకెరీర్‌ను ప్రారంభించారు. అహర్నిశ శ్రమ, కృషి, వృత్తి పట్ల నిబద్ధతను ప్రదర్శించి తాజాగా జరిగిన లోకోపైలట్ పదోన్నతుల ప్రక్రియలో 29మంది అభ్యర్థులు ఎంపిక కాగా వీరిలో గుంతకల్లు డివిజన్‌లో తొలి మహిళా లోకోపైలట్(గూడ్స్)గా అమల కుమారి పదోన్నతి పొందారు.

**ప్రమాదాన్ని నివారించిన లోకో పైలట్‌కు అవార్డు :** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని గుత్తిలో లోకో పైలట్‌గా పనిచేస్తున్న నరేంద్రకుమార్ మీనా సమయస్ఫూర్తి చాకచక్యంతో వ్యవహరించి రైలు ప్రమాదాన్ని నివారించేందుకు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైల్వే ఉద్యోగి వృత్తి పట్ల బాధ్యతగా భావించి విధులు నిర్వర్తించాలని కోరారు.

# రాష్ట్రానికి కొత్తగా సెమీ కండక్టర్ ప్రాజెక్టు

>> సిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పని చేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు దోహదపడతాయని కేంద్రం పేర్కొంది. డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టెలికాం, ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నాలుగింటిని కొత్తగా ఆమోదించామని వివరించింది. నూతన సెమీ కండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం వెల్లడించింది. నిత్య జీవితంలో వాడే సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎల్ఇడి టీవీలు, వైద్య పరికరాలు, స్మార్ట్ వాహనాలు ఇవన్నీ సులభంగా పనిచేయడానికి సెమీ కండక్టర్ టెక్నాలజీయే కీలకం. జర్మేనియం, సిలికాన్, గేలియం ఆర్సెనైడ్ వంటి పదార్థాలను సెమీ కండక్టర్‌లుగా ఉపయోగిస్తుంటారు. వీటితో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ (ఐసీ) లేదా మైక్రోచిప్స్‌ను తయారు చేస్తారు. ఇవి ఎలక్ట్రానిక్ వస్తువులకు మెదడులా పని చేస్తాయి. సాంకేతికత పురోగతిలో సెమీ కండక్టర్ల ప్రాధాన్యం పెరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), నానో టెక్నాలజీ, 5జీ కమ్యూనికేషన్, అంతరిక్ష, రక్షణ పరిశోధనలు, గ్రీన్ హైడ్రోజన్ ఇంధన తయారీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి రంగాల్లో వీటి పాత్ర కీలకంగా మారుతోంది.

**ప్రధానికి సిఎం కృతజ్ఞతలు**

రాష్ట్రానికి సెమీకండక్టర్ పరిశ్రమ కేటాయించిన ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. చిప్ ప్యాకేజింగ్‌తో బ్యాకెండ్ సెమీకండక్టర్ తయారీ సామర్థ్యం పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎపిలో పూర్తి ఎలక్ట్రానిక్స్ పర్యావరణ వ్యవస్థను పెంపొందిస్తుందన్నారు.

**మంత్రి నారా లోకేశ్ హర్షం**

ఆంధ్రప్రదేశ్‌కు సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌నేతృత్వంలో సెమీకండక్టర్‌తయారీ ఎపికి వస్తోందని చెప్పారు. ఈ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# 31 నామినేటెడ్ పోస్టుల భర్తీ

>> మరియు అభివృద్ధి కార్పొరేషన్ - మరుపిల్ల తిరుమలేశ్వరరావు - విజయవాడ వెస్ట్ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల ఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ .అభివృద్ధి సంఘం - నాగేశ్వర నాయుడు కందూరి - రాయచోటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్బాష / దుదేకుల కార్పొరేషన్ - నాగుల్ మీరా కాసునూరి - విజయవాడ వెస్ట్ - టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురకుల, పొందర సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - నరసింహులు దామోదర - నరసన్నపేట - టిడిపి ఆంధ్రప్రదేశ్ వికలాంగులు మరియు వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్ - నారాయణ స్వామి - రాప్తాడు - టిడిపి ఆంధ్రప్రదేశ్ కనీస వేతన సలహా బోర్డు - పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి - కోవూరు - టిడిపి, మాంసం అభివృద్ధి కార్పొరేషన్ - ప్రకాశ్ నాయుడు - సింగనమల . తెలుగు మరియు సంస్కృత అకాడమీ - ఆర్. డి. విల్సన్ - నెల్లూరు సిటీ - బిజెపి, ఆంధ్రప్రదేశ్ సగర / ఉప్పర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - ఆర్. వెంకటరమణప్ప - పెనుకొండ - టిడిపి ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - రామనారాయణ రావు ఎరుబోతు- విజయవాడ సెంట్రల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాళింగ కోమటి/ కాళింగ వైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - రమేష్ మొదలవలస- ఆమదాలవలస, సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ - రవి మందలపు- రాజమండ్రి సిటీ - టిడిపి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్ - రెడ్డి అనంత కుమారి - కొత్తపేట, ఆంధ్రప్రదేశ్ బెస్తా సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - శ్రీధర్ బొమ్మన - సుల్లూరుపేట ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ - షేక్ రియాజ్ -జెఎస్పి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - స్వప్న - అనంతపూర్ అర్బన్ - టిడిపి, ఆంధ్రప్రదేశ్ కృష్ణ బాలిజ / పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ - త్రిమూర్తులు గంట - భీమవరం - టిడిపి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగం సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - వి. చంద్రశేఖర్ - పీలేరు - టిడిపి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - వెంకట రత్నాజీ పొత్నూరు - శృంగవరపుకోటలను నామినేట్ చేసారు.

13-08Pg3 ongole_13-08Pg3 ongole.qxd 8/13/2025 1:01 AM Page 1



# 'ఫాస్టాగ్' ఉంటేనే

## అలిపిరి టోల్‌గేట్‌లో వాహనాలకు అనుమతి!



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశం నలుమూలల నుండి తమ సొంత వాహనాల్లో, ట్యాక్సీల్లో తిరుమలకు విచ్చేస్తున్న యాత్రికులు "ఫాస్టాగ్"తప్పనిసరిగా ఉంటేనే అలిపిరి టోల్‌గేట్‌లో వాహనాలను అనుమతించనున్నారు. ఈ నూతన నిబంధనలు ఆగస్ట్ 15వతేదీ శుక్రవారం ఉదయం నుండి అమలులోకి వస్తున్నాయి. ఫాస్టాగ్ లేని వాహనాలకు అలిపిరి టోల్‌గేట్‌వద్దే ఐసిఐసిఐ బ్యాంక్ సహకారంతో ప్రత్యేక ఫాస్టాగ్ జారీకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎవరైనా యాత్రికులు తమ వాహనాలకు ఫాస్టాగ్ సదుపాయం లేకుంటే ఈ కేంద్రంలో తక్కువ సమయంలోనే ఆ సదుపాయం పొంది ,ఆ తరువాత వాహనాల్లో తిరుమలకు చేరుకునేలా చూస్తారు. వాహనాల రద్దీని నియంత్రించడం, భక్తులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు కల్పించడంకోసం పారదర్శకమైన సేవలు అందించడమే టిటిడి నిర్ణయం తీసుకున్నట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. ప్రతిరోజూ తిరుమలకు దేశం నలుమూలల నుండి సరాసరి 10వేలవరకు యాత్రికుల వాహనాలు...6వేలకుపైగా ట్యాక్సీలు, స్థానికుల వాహనాలు, కొండపై వ్యాపారుల వాహనాలు ఇలా 20వేలవరకు తిరుమలకు చేరుతున్నాయి. వాహనాలకన్నిటికీ దాదాపు ఫాస్టాగ్‌సౌకర్యం కలిగిఉంటారు. తక్కువ సంఖ్యలో వాహనాలకు ఫాస్టాగ్ లేకుండా డిజిటల్ విధానంలో టోల్‌గేట్‌లో ఫీజు చెల్లింపులు జరుగుతున్నాయి. ఇకపై ఆ విధానం కూడా స్వస్తిపలికి తప్పనిసరిగా ప్రతి వాహనం ఫాస్టాగ్ ఉంటేనే తిరుమలకు అనుమతించాలని టిటిడి తాజా ఉత్తర్వులు వెలువడించింది.

> 15నుండి కొత్త నిబంధనలు విధిగా అమలు
> భద్రత, రద్దీ నియంత్రణకోసమే టిటిడి నిర్ణయం

దేవదేవుని దర్శనం కోసం తిరుమలకు సొంత వాహనాలేగాక ట్యాక్సీలు కూడా యాత్రికులు వస్తున్నారు. ఇదేగాక 450వరకు ఆర్టీసి బస్సులు అలిపిరి టోల్‌గేట్ దాటుకుని వస్తుంటాయి. అక్కడ సప్తగిరి తనిఖీ కేంద్రం లో 12,13 లేన్ల వర కు వాహ నాలను అను మ తిని స్తు న్నా రు. వాహ నా లను తనిఖీ చేసుకోవడమేగాక వాటికి టోల్‌ఫీజు కూడా చెల్లించడం తప్పనిసరి. దీనివల్ల వాహనాలు కిలోమీటర్లు బారులుతీరుతున్నాయి. టోల్‌గేట్‌లో వాహనాలకు ఫాస్టాగ్ అమలుచేస్తే మరింత త్వరగా వాహనాలు తిరుమలకు కదిలే వీలుంటుందని టిటిడి భద్రత వర్గాలు సూచించాయి. ఎక్కడ నుండైనా తిరుమలకు వచ్చే వాహనాలకు ఫాస్టాగ్ సౌకర్యం తప్పనిసరి చేస్తూ టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధనలు ఆగస్ట్ 15నుండి అమల్లోకి వస్తున్నాయి. ఫాస్టాగ్ లేని వాహనాలను తిరుమల ఘాట్‌లో ఎట్టిపరిస్థితు ల్లోనూ అనుమతించడం జరగదని ఛైర్మన్ నాయుడు తెలిపారు. టిటిడి తీసుకున్న మార్పులను భక్తులు కూడా పాటించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమలకు వాహనాల్లో వచ్చే భక్తులు తమ వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీ అన్నప్రసాదం, గోసంరక్షణ ట్రస్ట్‌లకు భూరి విరాళం

### - రూ.1.10కోట్ల రూపాయలు అందజేసిన దాత



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమ వంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు ,గోసంరక్షణ ట్రస్ట్‌కు ఓ దాత 1.10కోట్ల రూపాయలు విరాళాలిచ్చాడు. హైదరాబాద్‌కు చెందిన కాప్టన్‌సర్వీసెస్ సంస్థ అధినేత కొడాలి శ్రీకాంత్ భారీ విరాళాలకు సంబంధించి చెక్కులను అందజేశాడు. మంగళవారం ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు కోటిరూపాయలు, గోసంరక్షణకు 10లక్షలు విరాళాలను అందించాడు.

## టిటిడికి రూ.11లక్షల బ్యాటరీ బగ్గీ వాహనాలు విరాళం



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులను రాంభగీచా అతిథిగృహాల వద్దనుండి ఆలయం వరకు, తిరిగి అదే స్థానానికి చేర్చేందుకు వీలుగా ఓ దాత రెండు బ్యాటరీతో నడిచే బగ్గీ వాహనాలు విరాళమిచ్చారు. 11లక్షలు రూపాయలు విలువైన రెండు,ఆరు సీటర్ల బ్యాటరీ వాహనాలను బెంగుళూరుకు చెందిన చంద్రశేఖర్ భక్తుడు అందించాడు. ఈ వాహనాలకు మంగళవారం ఉదయం ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు వాహనాల రికార్డులు, తాళాలు అందజేశారు. టిటిడి అధికారులు దాతను అభినందించారు.

## విజయవాడలో 24న జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు!

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్యరంగం ప్రైవేటీకరణ ప్రభావాలుపరిష్కారాల్లు అనే అంశంపై ఈ నెల 24న విజయవాడ ఎంజీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు నిర్వహించనున్నట్లు ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి రమణయ్య, టి కామేశ్వరరావు పేర్కొన్నారు. సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం బాలోత్సవ భవన్‌లో పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజారోగ్యం ప్రైవేటీకరణ అంశంపై లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాఫికల్ మెడిసిన్, ఐసిఐహెచ్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫెసరు జివిఎస్ మూర్తి, కేన్సర్ల తీవ్రతనివారణ అంశంపై హైదరాబాద్‌లోని ఎంఎన్‌జె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ప్రొఫెసరు రఘునాథరావు, హైదరాబాద్ సెయింట్ థెరిసా హాస్పిటల్, ఎఎస్‌విఐఎన్‌ఎస్ హాస్పిటల్ నుంచి డి లీల హాజరవుతారని తెలిపారు. వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణల వల్ల ఈ రంగం తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యాన 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటు వారి చేతిలో పెట్టడం, ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) నమూనాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆందోళనను రేకెత్తిస్తోందన్నారు. గవర్నమెంటు మెడికల్ కళాశాలల్లో సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో 107, 108 జిఓలను తెచ్చి సగం సీట్లను అమ్ముకుంటున్నారని, ఈ పద్ధతిలో రిజర్వేషన్లు సగం తగ్గిపోతాయని రమణయ్య, కామేశ్వరరావు తెలిపారు. ఫలితంగా అణగారిన వర్గాలు, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వర్గాల విద్యార్థులు డాక్టర్లు అయ్యే అవకాశం బాగా తగ్గిపోతుందన్నారు. ఏడాదికి రూ.15 వేలు చెల్లించాల్సిన ఫీజు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో రూ.20 లక్షలు చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రజారోగ్యవేదిక డిమాండ్ చేస్తోందన్నారు.

ఇప్పటికే ఫిబ్రవరి 23న బలమైన ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించామని, పలు నగరాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సెమినార్లు నిర్వహించామన్నారు. 24న విజయవాడలో జరిగే జాతీయ సదస్సుకు నగరంలోని డాక్టర్లు, మేధావులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, వివిధ రంగాల్లోని నిష్ణాతులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని ప్రజారోగ్య వేదిక నేతలు విజ్ఞప్తి చేశారు.

# రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం

### - వైభవంగా ఉత్తరారాధన వేడుకలు - స్వామివారికి వసంతోత్సవం



పూజలందుకున్న రాఘవేంద్రస్వామి, రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న భక్తుల దృశ్యాలు

**మంత్రాలయం, ఆగస్టు12, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మహా రథోత్సవం మంగళవారం కన్నుల పండువగా జరిగింది. జయ హో... రాఘవేంద్ర నమో నమా మీ అంటూ భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. శ్రీ రాఘవేంద్రస్వామి 354వ సప్త రాత్రోత్సవాల్లో భాగంగా ఉత్తరారాధన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగం గా స్వామివారి బృందా వనానికి ఉదయం నుంచే పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, మహా మంగళహారతి తదితర పూజ లు చేశారు. అనంతరం వసంతో త్సవం నిర్వ హించారు. రంగులు చల్లుకుంటూ తమ భక్తిని చాటుకున్నారు. పీఠాధిపతి భక్తులకు భవిష్యవాణి వినిపించారు. లక్షల సంఖ్యలో భక్తుల మధ్య జయహో రాఘ వేంద్ర అంటూ మహా రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్స వంలో పీంఠధిపతి హెలికాప్టర్దఓ పుష్పాలను రథంపై అభిషేకిం చారు. ఉత్సవాల సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. తరలివచ్చిన భక్తులకు శ్రీ మఠం ఆధ్వర్యంలో అన్న దానం, పార్కింగ్ సౌకర్యం, తాగునీరు, వైద్య సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పండిత కేసరి రాజా ఎస్. గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు శ్రీనివాసరావు, సురేష్ కోణాపూర్, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనే జర్ ఐపీ నరసింహామూర్తి, పీఆర్వో వ్యాస రాజ ఆచారి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో ఉర్దూ భాష పాత్రపై పోటీలు

### - 10వ తరగతి ఉర్దూ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

### - న్యాయ,మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**సచివాలయం,ఆగష్టు 12,ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య పోరాటంలోఉర్దూ భాష పాత్ర అనే అంశం పై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలల్లో వ్యాసరచన,వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.ఆగస్టు 15వ తేది 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నట్లు మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు.ఏపి ఉర్దూ అకాడమి నేతృత్వంలో రా ష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ,విద్యాశాఖల సంయుక్త నిర్వహణలో భారత స్వాతంత్ర పోరాటంలో ఉర్దూ భాష పాత్ర అంశంపై పోటీలను 13,14వ తేదీల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లాల మైనార్టీ సంక్షేమశాఖ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి పర్యవేక్షణకు ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్ర రెండవ అధికారిక భాష ఉర్దూను ప్రోత్సహించడానికి,అభివృద్ధి చేయడానికి మైనార్టీ సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వ్యాసరచన,వక్తృత్వ పోటీల నిర్వహణతో భాష అభివృద్ధి చెందడమే కాకుండా,ఉర్దూ మాధ్యమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల్లో దేశభక్తి భావాలు కూడా పెంపొందుతాయని మంత్రి ఫరూర్ పేర్కొన్నారు.కుల,మత ప్రాంతీయ భాషా బేధాలకు అతీతంగా నేడు మనం అనుభవిస్తున్నస్వేచ్ఛను స్వాతంత్రోద్యమంలో భారతీయుల ఐక్యతతో కూడిన పోరాటాలే మనందరికీ స్వాతంత్ర్య ఫలాలను అందించాయన్నారు.ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష పాత్రపై వ్యాసరచన,వక్తృత్వపోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు మొదటి,రెండవ,మూడవ బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# తిరుపతి స్మార్ట్‌సిటీ అభివృద్ధి బిజెపిదే!

### రూ.100కోట్లు నిధులు విడుదల చేసిన కేంద్రం

### - తిరుపతిలో బిజెపిరాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



తిరుపతిలో ఛాయ్‌పే చర్చలో బిజెపి చీఫ్ మాధవ్

**తిరుపతి రవాణా,ఆగస్ట్ 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో తిరుపతిని స్మార్ట్‌సిటీగా వంద కోట్ల రూపాయలు నిదులు విడుదల చేసి అభివృద్ధి చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని నగరాలు, పట్టణా లను పూర్తిస్థాయిలో అభివృద్ధికి మోదీ కంకణబద్ధుల య్యారని అన్నారు. బిజెపి రాష్ట్రఅధ్యక్షుడుగా నియామకమైన తరు వాత మంగళవారం ఉదయం తిరుపతికి వచ్చారు. సారధ్యంయాత్రలో భాగంగా తొలుత ఛాయ్‌పే కార్యక్రమానికి తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్‌తో కలసి ఆయన ద్విచక్రవాహనంపై సాధారణ వ్యక్తిలా హాజరయ్యారు. వాకర్స్ అసోసియేషన్ నాయకులతో కలసి ఆయన ఛాయ్ తాగుతూ తిరుపతిలో సమస్యలు తెలుసుకున్నారు. తిరుపతిని కేంద్రం,బిజెపి చేసిన అభివృద్ధి గురించి చర్చించారు. రాష్ట్రంలో పార్టీ పగ్గాలు చేపట్టిన తరువాత సారధ్యం యాత్రపేరుతో ప్రధాని మోదీ స్ఫూర్తితో చేపట్టానన్నారు. ఛాయ్‌పేలో స్థానికుల నుండి సమస్యలు తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. రాష్ట్రరాజధాని అమరావతిని స్మార్ట్‌సిటీ పథకం అమలుకు కేంద్రప్రభుత్వం అనుమతిమంజూరు చేసిందన్నారు. తిరుపతిలో సాంస్కృతిక వైబవం గురించి తెలుసుకున్నారు. వాకర్స్‌కు సౌకర్యాలు కల్పించాలని బిజెపి నాయకులు, సీనియర్ సిటిజన్స్ వినతి పత్రాలు అందించారు. చాయ్‌పే చర్చలో బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, మాజీ ఎంపి డాక్టర్ వరప్రసాద్, బిజెపి నాయకులు చంద్రారెడ్డి, గుండాల గోపీనాధరెడ్డి, కోలా ఆనంద్,మునిసుబ్రమణ్యం, సైకం జయచంద్రారెడ్డి, పృధ్వీరెడ్డి, వరప్రసాద్, పొనగంటి భాస్కర్, గాలిపుష్పలత, సింగంశెట్టి సుబ్బరామయ్య, పిసి రాయల్,రాటకొండ విశ్వనాథ్, పాల్గొన్నారు.


## ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై మోడీ చేసిన కుట్ర



మీడియాతో మాట్లాడుతున్న డాఆర్ఎస్ రత్నాకర్

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ దళితుల ఐక్యతపై మోడీ, బిజెపి జాతీయస్థాయిలో చేసిన అతిపెద్ద కుట్ర కు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలంటూ మాల మహానాడు అండ్ రాక్స్ జాతీయ అధ్యక్షుడు డా ఆర్ఎస్ రత్నాకర్ మాలల జాతికి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు నాటి కాంగ్రెస్ పార్టీ పంజాబ్, హర్యానాలో బీజం వేస్తే నేడు మోడీ దేశం మొత్తం అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలో కేవలం నలుగురుకి మాత్రమే వర్గీకరణ ఫలాలు దేశవ్యాప్తంగా వున్న 1108 కులాలకు మోడీ, అదేవిధంగా నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులలకు చంద్రబాబు, రేవంత్‌రెడి ఎలా పంచుతారని ప్రశ్నించారు. ఇది దళితుల ఐక్యతపై కుట్ర అన్నారు. చంద్రబాబు మాల సామాజికవర్గంపై పగ తీర్చుకుంటుంటే దానిపై జగనన్న ముద్దులతో సరిపెట్టేశాడు తప్ప నేటికి స్పందన కరువైందని ఇలా అన్ని రాజకీయ పార్టీలు టార్గెట్ చేసి మాలలను అణచివేస్తుంటే చెంచాగిరికి అలవాటు పడ్డ మాల ప్రజా ప్రతినిథులు నోరు మెదపకపోవడం మాల జాతి ప్రజలు గమనిస్తూనే వున్నారని హెచ్చరించారు.

## బసవ ఎక్స్‌ప్రెస్‌లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న ఆర్‌డిఎస్ఓ




బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ సిస్టమ్ చిత్రం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 12,ప్రభాతవార్త** వారం రోజుల నుంచి రైల్వే యంత్రాంగానికి విశ్రాంతి లేకుండా చేసిన బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేక్‌ప్రెషర్ డ్రాప్ సమస్యను రైలు యాంత్రిక, సాంకేతిక లోపాలను గుర్తించేందుకు లక్నోలోని రీసెర్చ్ డిజైన్డ్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(ఆర్‌డిఎస్ఓ) రంగంలోకి దిగింది. రాయలసీమ జిల్లాల మీదుగా మైసూర్–బాగల్‌కోట్–మైసూరు మధ్య తిరిగే 17307/08 బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక, సాంకేతిక సమస్యల కారణంగా గత వారం రోజులుగా ఈ నెల 5వ తేదీ నుండి రైల్వే యంత్రాంగానికి ముఖ్యంగా యాంత్రిక విభాగానికి అంతుబట్టని సమస్యగా మారింది. బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్‌లో లోపంలో బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్ రేక్‌ను రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో హుబ్లీ డివిజన్ కోచింగ్ డిపోకు తరలించారు. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లింక్ హాఫ్ మెన్ బుష్(ఎల్ఎహ్‌బి) బోగీలు కలిగిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌లో 50కి.మీల వేగానికి చేరుకోగానే బ్రేక్ షెఫర్డ్ డ్రాప్ కావడం రైలు మొరాయించడం/ఆగిపోవడం సమస్యలతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది పడ్డ ఇబ్బందులు వర్ణనాతీతం. రైల్వే అధికార యంత్రాంగం ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో బోర్డు ఆదేశాల మేరకు లక్నోలోని ఆర్‌డిఎస్ఓ కోచింగ్ డైరెక్టర్, డైరెక్టరేట్ బృందం బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ విధానంలో ఏర్పడిన లోపాన్ని గుర్తించే పనిలో పడ్డారు. ఇందులో భాగంగా సోమవారం నైరుతి రైల్వే హుబ్లీ కోచింగ్ డిపోలో బసవ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 21ఎల్‌హెచ్‌బి బోగీల ఫార్మేషన్ బ్రేకింగ్ విధానంలో బ్రేకింగ్ కంట్రోల్ ప్యానెల్, పైప్‌లైన్లు,బ్రేక్‌ప్రెషర్,ఎఫ్‌పి,బ్రేకింగ్ డిస్క్‌లను,అలారం చైన్ పుల్లింగ్(ఏసిపి),ఫేయిలూర్ ఇండక్షన్ బ్రేక్ అప్లికేషన్(ఫిబా),ఫైర్ డిడక్షన్ యూనిట్(ఎఫ్‌డియు),బ్రేక్ అగ్జిలేటర్ యూనిట్(బిఏసి), ఏఎల్‌పి/టీఎంఆర్ ఎమర్జెన్సీ,ఎయిర్ సప్లై యూనిట్(ఏఎస్‌పి) వంటి కీలక విషయాల పనితీరును ఇప్పటికే గుంతకల్లు రైల్వే డివిజన్ సిబ్బంది శ్రమించిన ఫలితం లేకపోయింది. ప్రస్తుతం హుబ్లీ కోచింగ్ డిపోలో బసవ ఎక్స్‌ప్రెస్ రైలు రేక్‌ను ఆర్‌డిఎస్ఓ కోచింగ్ డైరెక్టర్,డైరెక్టరేట్ బృందం,హుబ్లీ సిఅండ్‌డబ్ల్యూ అధికారులు, నిపుణులైన స్కిల్డ్ ఆర్టిజాన్‌లు టెక్నీషియన్స్ సిబ్బంది రైలులో ఏర్పడిన లోపాన్ని గుర్తించేందుకు బోగీల వారిగా శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు.

## అమరావతిలో నేడు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి శంకుస్థాపన

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో బసవతారకం ఆసుపత్రికి 21 ఎకరాల కేటాయింపు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకానున్న బాలకృష్ణ, కుటుంబ సభ్యులు తొలి దశలో 300 పడకల సామర్థంలో ఆసుపత్రి నిర్మాణం అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. తుళ్లూరు అనంతవరం గ్రామాల మధ్య ఈ ఆసుపత్రిని నిర్మించబోతున్నారు. బసవతారకం ఆసుపత్రి కోసం 21 ఎకరాల భూమిని సీఆర్డీయే కేటాయించింది. రేపు ఉదయం 9.30 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎమ్మెల్యే, బసవతారకం ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, కుటుంబ సభ్యులు హాజరుకానున్నారు. అమరావతి బసవతారకం ఆసుపత్రిని తొలి దశలో 300 పడకల సామర్థంతో నిర్మించనున్నట్లు సమాచారం. ఆ తర్వాత దీన్ని వెయ్యి పడకలకు విస్తరించనున్నారు. వాస్తవానికి 201419 మధ్య కాలంలోనే అమరావతిలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు పడ్డాయి. అప్పట్లోనే ప్రభుత్వం ఆసుపత్రికి భూమిని కేటాయించింది. అయితే 2019లో వైసీపీ విజయం సాధించడంతో ఆసుపత్రి నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. ఇప్పుడు మరోసారి ప్రభుత్వం స్థలం కేటాయించడంతో... ఆసుపత్రి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని భావిస్తున్నారు.

# దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేం

### - హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్



:మాజీ సైనికుల సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన సదస్సులో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రక్షణలో సైనికుల సేవలు మరువలేమని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ అన్నారు. మాజీ సైనికోద్యోగులకు డ్రోన్ల వినియోగంతో మరోసారి దేశానికి, సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ తెలిపారు. మంగళవారం హోటల్ మినర్వాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్ మాట్లాడుతూ దేశానికి సేవలు అందించిన మాజీ సైనికోద్యోగులు డ్రోన్ల వినియోగంతో మరోసారి సమాజానికి సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు. దీని ద్వారా వాళ్లు ఉపాధి పొందుతూ కొద్దిమందికి స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించవచ్చాన్నారు. రాష్ట్రప్రభుత్వంలో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉందని, మాజీ సైనికోద్యోగులకు ఎంతో సేవలు అందిస్తుందన్నారు. అంతేకాకుండా వారికి ఇంకా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనాఉందన్నారు. దేశ రక్షణకు పాటుపడిన వారికి ఎన్ని అవకాశాలు కల్పించినా తక్కువేనన్నారు. డ్రోన్ల వినియోగంలో కోరమాండల్ కల్పిస్తున్న అవకాశాలను వారు ఉపయోగించుకోవాలని, ఇది ఆరంభం మాత్రమేనన్నారు.

కోరమాండల్ కంపెనీ, మాజీ సైనికోద్యోగులు ఇద్దరూ దీన్ని ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాధారిత రాష్ట్రమని రైతులు ఎరువులు, పురుగు మందుల వినియోగానికి డ్రోన్ల ద్వారా స్ప్రే చేయడంతో తక్కువ సమయంలో పని పూర్తి చేయవచ్చున్నారు.

## రాష్ట్రంలో మద్యం దుకాణాలకు అనుసంధానంగా పర్మిట్ రూమ్‌లు

**విజయవాడ,ఆగస్టు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మద్యపాన ప్రియులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ ఎక్సైజ్ రూల్స్ 2024ను సవరణ చేస్తూ.. ఏపీలో పర్మిట్ రూమ్‌లు అనుమతించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ మీనా జీవో ఎంఎస్ నెంబర్ 273కి అనుమతించింది. పర్మిట్ రూమ్‌కు సంబంధించి నియమ నిబంధనలను ఉత్తర్వుల్లో వెల్లడించింది.మద్యం దుకాణాలకు అనుసంధానంగా గదులు లేకపోవడంతో మద్యం ప్రియులు రోడ్లపై చేరి అల్లరు చేస్తున్నారు.అనేక సమస్యలు సృష్టిస్తున్నారు.ఈ క్రమంలో ప్రభుత్వం పర్మిట్ రూమ్‌లకు అనుమతినిచ్చింది.

## ఆశా వర్కర్లకు 6 నెలలు ప్రసూతి సెలవులు

విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్తప్రతినిధి: ఆశా వర్కర్లకు సంబంధించి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆశా వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.27 టు 29/ఎటిఒ/2025-26 తేది: 05.08.2025
ప్రకాశం జిల్లా ర & భ శాఖ మార్కాపురం డివిజన్‌లో 3 పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా వ్యయం: రూ.29.30 లక్షలు. టెండరు డాక్యుమెంట్ www.tender.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండరు సమర్పించు చివరి తేది: 28.08.2025. ఫోన్: 9440818993.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, రహదారులు & భవనముల శాఖ, మార్కాపురం.
DIPR.NO. 17247/CL/ADVT/1/1/2022-23 తేదీ: 12.08.2025

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
"e"-Procurement Tender Notice
The VMRDA Visakhapatnam invites RFP Bids on "e" Procurement Platform for following works

| Name of the Project | Tender Notice Nos | Last Date |
|---|---|---|
| Development of the Land Parcel Located in Madhurawada Heights, Visakhapatnam on Area-Share Model through PPP Mode. | 34/2025-26/ CE/SE-I/EE-I/ VMRDA Dt: 08-08-2025 | 09-09-2025 03.00 PM |

For further details please logon to www.apeprocurement.gov.in METROPOLITAN COMMISSIONER, VMRDA

వార్త

చేయకుండానే చేశాననేవాడు అధముడు, కొద్దిగా చేసి కొండంత చేశానని చెప్పేవాడు గర్వపోతు. ఎంతో చేసి కొంచెమే చేశానని చెప్పేవాడు సజ్జనుడు.

-ఆది శంకరాచార్యులు

# బురద వరద!

వానొచ్చే.. వరదొచ్చే.. కాదు కాదు ఈసారి బురదను కూడా వెంటబెట్టుకొని వచ్చింది. ఏదో ఉత్తరాఖండ్‌లో పెద్దఎత్తున వరద బురదను కూడా తీసుకొచ్చింది. ఎన్నో ప్రాంతాలను ముంచెత్తింది. ఎన్నో జీవితాలను అతలాకుతలం చేసిందని పత్రికల నిండా వార్తలే. ఎన్నో ప్రత్యక్ష కథనాలూ చూశాం. కాగా ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా కుండపోత వర్షాలకు బురద కొట్టుకొని వచ్చిందని కొన్ని ప్రాంతాల వార్తా కథనాలు. ఉత్తరాఖండ్‌లో బురద పొంగి పొర్లటానికి అక్కడ క్లౌడ్‌బరస్ట్ వల్లనే అలా జరిగిందని వాతావరణ శాస్త్రజ్ఞులు ముందే చెప్పారు. అలాగే జరిగింది. కాగా హైదరాబాద్‌లో కూడా ఆది,సోమవారాల్లో కురిసిన భారీ వర్ష తదనంతర పరిస్థితులను చూసి ఇక్కడా క్లౌడ్ బరస్ట్ జరిగిందని నగరవాసులు చర్చించుకుంటున్నారు. చిన్నపాటి వర్షానికే జంటనగరాల్లో మురికి కాల్వలు పొంగుతాయి. చెరువులన్నీ నిండుతాయి.లోతట్టు ప్రాంతాలూ మునుగుతాయి. భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ గురించి పలుసార్లు అనుకుంటాంగానీ హైదరాబాద్ అనగానే చెరువులే కదా? అందుచేత నీరు నిండిపొర్లుతున్నప్పుడు కొద్దిసేపు నీరు రోడ్ల మీద నిల్వ ఉండడం వాన ప్రక్రియే. జంట నగరాల్లో వరదనీరు సాఫీగా వెళ్లే మార్గాలు లేకనే రోడ్ల మీద 3,4 అడుగుల మేరకు నీరుతో నిండిపోతోంది. గొలుసుకట్టు చెరువులునూ నీటి ప్రవాహానికి ఆటంకం వలన కూడా రోడ్ల మీద నీళ్లు ఎక్కువసేపు నిలిచిపోతున్నాయి. దీని కారణంగానే నాలాల్లోకి త్వరత్వరగా నీరు తీసుకోలేకపోవడమే భారీ వర్షాలనంతరం జనజీవనానికి అడ్డంకులు ఏర్పరుస్తోంది. వందేళ్లలో మూసీ ఆక్రమణలు ఇంతింత కాదు. అవి కూడా వరద కాల్వల్లో ఏటా పూడిక తీయలేకపోవడమూ భాగ్యనగరానికి ముప్పే! వరద నీరు ఇంకే ఇంకుడు గుంతలే ప్రతి ఇంటికి శ్రీరామరక్ష. అయినా ఈసారి వచ్చిన వర్షాలు ఆగమాగం చేస్తున్నాయి. వారం పదిహేను రోజులుగా దేశమంతటా ఇదే పరిస్థితి. వరుణుడు విరుచుకుపడ్డాడనే అనుకుంటున్నాం. కానీ ఇప్పటి వానలు కర్షకుడికి హర్షం తెప్పించేవే. నిన్న మొన్నటి వర్షాలకు నగరం చిగురుటాకులా వణికిపోయింది. జనజీవనం స్తంభించింది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. అపార్టుమెంట్ల సెల్లార్లన్నీ చెరువుల్ని తలపిస్తున్నాయి. నాలాలు నోర్లు తెరుచుకున్నాయి. డ్రెయినేజీల మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. కార్లు, స్కూటర్ల వంటి వాహనాలు వరద నీటిలో మునిగాయి. కొట్టుకుపోయి అల్లంత దూరానికి వెళ్లిపోయాయి. ఇవన్నీ వానొచ్చినప్పుడల్లా ప్రత్యక్షమయ్యే దృశ్యాలు.గోదావరి పొంగినప్పుడు మాత్రమే వరద, బురద దృశ్యాలు తలపిస్తాయి.అప్పుడు కూడా వరద ముందొచ్చి బురద తర్వాత చేరుతుంది. నీరు ఇంకిపోయినప్పుడు మాత్రమే బురదపైకి పేరుకుపోయి కాళ్లకు అడ్డం పడుతుంది. కానీ మొన్న ఉత్తరాఖండ్‌లో ధరాలీ గ్రామం ఉత్తరకాశీలో కురిసిన కుండపోత వానలు,కొండచరియలు విరిగిపడన ఘటనల్లో చిక్కుకున్న వారిని స్నైపర్ శునకాలు, డ్రోన్లు వెంటవెంటనే రంగంలోకి దిగి దాదాపు 650 మందిని చావుకు దూరంగా తీసుకొచ్చాయి. ఆగ్రామం సగానికి సగంబురదలో కూరుకుపోయింది.అడుగు తీసి అడుగువేయగల సత్తా లేని పరిస్థితి ఏర్పడింది. మానవాళి ఇలాంటి ప్రత్యేక పరిస్థితులు చవిచూసిన సందర్భాలన్నీ చేదు అనుభవాలే. ఇవి తర్వాతి తరానికి మార్గదర్శకాలు కావాలి. ఇలాంటి సూచనలు పాటిస్తే ప్రకృతి విలయాల్లో ప్రమాదాలొచ్చినప్పుడు చాకచక్యంగా బయటపడొచ్చు. ధరాలీ గ్రామంలో పలు ప్రాంతాల్లో భారీగా 7,8 అడుగుల మేర బురద, రాళ్లు పేరుకుపోయాయి. వరదొచ్చి వారం రోజులైనా తేరుకోలేదు. ఇవన్నీ ఇలా ఉంటే మరో 3,4రోజులు భారీ వర్షాలను తట్టుకోవాల్సి ఉంటుందని స్థానిక వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా పశ్చిమ మధ్య బంగాళాఖాతం, సమీప ప్రాంతంలో ఈనెల 13న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉండనే ఉన్నాయి. ప్రస్తుతం తూర్పు ఆగ్నేయదిశలో ఈశాన్య బంగాళాఖాతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోంది.మరోవైపు దక్షిణ ఆంధ్రకోస్తా తీరం వద్ద సగటు సముద్ర మట్టం నుంచి 3 కి.మీలోపు మధ్య భాగాన ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈనేపథ్యంలో వాతావరణంలో ఏర్పడిన మార్పులు, మరికొద్ది రోజులు జనజీవనాన్ని భయభ్రాంతులు చేస్తాయి.మరో ఐదురోజులు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశంఉందని వాతావరణ కేంద్రాలు హెచ్చరిస్తున్నాయి. ఉరుములు, మెరుపులు, పిడుగులు,ఈదురు గాలులు ఇవన్నీసామాన్య ప్రజానీకా నికి అవరోధాలుకల్పించేవే. గతంకన్నా ఇప్పుడు తేడాగా భారీ వర్షసూచనలకు కొనసాగింపుగా అత్యవసరం అయితేనే బయటకు రావాలని మధ్యాహ్నం మూడుగంటల్లోగా ఇళ్లకుచేరుకోవాలని హెచ్చరికలు చేస్తున్నారు. ఇదంతా వర్ష తీవ్రతను తెలుపుతున్నాయి. వానలు, వరదలు, సునామీలు, తుఫానులు, వాయుగుండాలు, భూప్రకంపనలు, వంటి అన్నిరకాల ప్రకృతి బీభత్సాలను చవిచూసిన జనానికి కొత్తగా వరద వెంట తెచ్చిన బురదల గురించి తెలుసుకోవాల్సి వచ్చింది. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో చాలా ప్రాంతాల్లో వర్షాభావం ఉన్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వార్తలందాయి. సాధారణంగా ఈ యేడాది నైరుతి రుతుపవనాలు మాటతప్పి ముందస్తుగానే వచ్చేశాయి. అయినా ఎండలు మండే సమయంలో వర్షాలు, వర్షాలు కురిసే సమయంలో రైతుకుపనిలేకుండా పోయింది. ముఖ్యంగా రాయలసీమలోనూ, ఉత్తరాంధ్ర వర్షాభావం ఉంది. రుతుపవనాల సీజన్‌లో విశాఖపట్నం జిల్లాలో 38.9 శాతమే వర్షం కురిసింది. ఆ ప్రాంత రైతుకు మాత్రమూ సరిపోదు.

కొంత మందిని అదృష్టం వరిస్తుంది. చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడే వారు కాదు.




ఫ్రాంక్లిన్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

# ప్రజావాక్కు



## మాతృభాషలో విద్యకు ప్రాధాన్యం

భారత విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో,వారి ఆలోచనాశక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం. విద్య పరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థులమేధోవికాసానికి దోహదపడేలాఉండాలి. ప్రపంచంలోని ఉత్తమ విద్యావిధానాలు వ్యక్తిత్వ వికాసం, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తున్నాయి.భారతవిద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. పాఠ్యాంశాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు, ఆవిష్కరణాత్మక పనులు, సమస్యల పరిష్కారంపై ఆధారపడి ఉన్న కార్యకలాపాలు ఉండాలి. పుస్తకాలతో పాటు ప్రాక్టికల్ అనుభవం ఇవ్వడం ద్వారా నేర్చుకున్న విషయాలను జీవితంలో అన్వయించగలిగే సామర్థ్యం పెరుగుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రమాదం అంచుల్లో దేశ సంస్కృతి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కంపు అన్నిదేశాలకు వెదజల్లుతూ ఉన్నది.అదానీని కాపాడ్డానికి మోడీజీమనల్ని మాయ చేస్తున్నారని ఒక దుష్ప్రచారం జరుగుతూ ఉన్నది. ప్రపంచంలో తెలివైన ప్రజలు అమెరికాలో స్వేచ్ఛ విహంగంలో కొత్త ప్రపంచంలో జీవిస్తూ ఉన్నారు. అన్ని దేశాల ప్రజలను శాసిస్తూఉన్నారు.అందులో అనుమానం ఏమీలేదు. సమానత్వం స్వేచ్ఛ ఒక ఒరలో ఇమిడేవి కావు. సమానత్వం సాధించడానికి స్వేచ్ఛను అడ్డుకోవాలి.అది కొంత వరకు అవసరమే కానీ మితిమీరిన స్వేచ్ఛ ప్రమాదం. ఆప్రమాదం అంచుల్లోసంస్కృతి సంప్రదాయాలున్నాయి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## కుంటలను తవ్వించాలి

వర్షాలు పడుతున్నాయి. ఈసంవత్సరం 25శాతం తక్కువ వర్షపాతం ఇప్పటి దాకా నమోదు అయిన నేపథ్యంలో ఇప్పుడు మగ పుగాలో అల్పపీడనం వల్ల వర్షపాతం పెరుగుతుంది అని వార్తలు వస్తున్న నేపథ్యంలో నీటిని ఒడిసి పట్టే చర్యలు చేపట్టాలి. 11వ శతాబ్దంలోనే 75వేల చెరువులు తవ్విన కాకతీయుల వారసత్వాన్ని ఇప్పటికైనా కొనసాగించాలి.

- భారత అవినాష్, జనగామ

## దుర్మార్గపు ఆలోచనలు మానాలి

పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మనీర్ అమెరికా నుంచి భారత్ పై అణుబాంబులేసి నాశనంచేస్తామని ప్రగల్భాలు పలకడం ట్రంప్‌ను సంతోష పరచడానికా లేక భారత్‌ను భయ పెట్టడానికా? భారత్‌ను మెరిసే మెర్సిడెస్ గా పొగుడుతూ ఫెరారిలా అమిత వేగంగా పరిగెత్తేకారులా భావిస్తూ పాక్‌ను రాళ్లు రప్పలతో నిండిన చెత్తను మోసే భారీ ట్రక్కుగా పేర్కొంటూ దీనితో ఆ కారుని గుద్దితే తుక్కు తుక్కు అవుతుందని ఓ ఛండాలపు ఉదాహరణతో పోల్చడం ఆయన తన మనోగతాన్ని వెళ్లగక్కాడు. పాక్ ట్రక్కు ఎప్పటికి ఫెరారీ కారు వేగాన్ని అందుకోలేదు. పెహల్గామ్ క్రూర దాడిలా రాంగ్ రూట్‌లో వచ్చి ఫెరారీని ఢీకొట్టాలి. అదే జరిగితే ఆపరేషన్ సిందూర్‌కు పదింతలపైన అనుభవించక తప్పదు. ఈ ప్రేలాపలన్నీ ట్రంప్ అండదండలతో వాగినవని అందరికి తెలుసు. మేం మునిగితే సగం ప్రపంచాన్ని మాతో తీసుకెళ్తాం అన్న దుర్మార్గపు ఆలోచనను అన్ని దేశాలు తీవ్రంగా ఖండించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఆంగ్ల భాషతో ఉపయోగం

ప్రభుత్వ కార్యాలయాల్లో బ్యాంకుల్లో ఏ చిన్న అప్లికేషన్ పూర్తి చేయాలన్నాకాస్తోకూస్తో ఆంగ్లభాషతో పరిచయం ఉండి తీరాలి. లేకుంటే అప్లికేషన్‌లో ఉన్న వివరాలు అర్థంకాక తికమక పడటం పక్కన ఉన్నవారి సహాయం అర్థించడం జరుగుతుంది. అయితే ఒక్కబ్యాంకులు,ఆఫీసుల్లోనేకాదు ప్రతిచోటా ఆంగ్లభాష ఉపయోగంలో ఉంది. ఈ భాష ప్రపంచమంతా వ్యాపించి ఉంది.అన్ని దేశాల ప్రజలు ఆంగ్లభాషను మాట్లాడతారు. ఆంగ్లభాషను కొందరు చులకన చేస్తున్నారు. పరాయి భాష, విదేశీ భాష అని తీసి పారేస్తున్నారు. ఇది చాలా తప్పు. ఆంగ్ల భాషా పరిజ్ఞానం ఎంత ఎక్కువగా ఉంటే అంత మంచిది. ప్రాంతీయ భాషలు ఆయా రాష్ట్రాలకే పరిమితమై ఉంటాయి.

- మిథునం, హైదరాబాద్

## గురుకులాలకు ప్రభుత్వ సెలవులు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్రంలోనిఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాలకు ప్రభుత్వ సెలవులను తప్పనిసరిగా వర్తింపజేయాలి. టీచర్స్, లెక్చరర్స్ నైట్ స్టడీ ,హాలిడే డ్యూటీలు చేయడం వలన నిత్యం గురుకులాలలో సొంత పనులు చేయలేకపోతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన క్యాజువల్ సెలవులు, ఆప్షనల్ సెలవులు, ఆన్యువల్ సెలవులు తప్పకుండా వినియోగించుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'బ్రిక్స్'తో బహుళ ధృవ ప్రపంచం సాధ్యమా?

ముడి చమురును ఇతర దేశాలకు సరఫరా చేయడంలో రష్యా ప్రధాన పాత్ర వహిస్తున్నది. సోవియట్ యూనియన్ మనుగడలో ఉన్నప్పుడు,అమెరికా వైపు కొన్నిదేశాలు, సోవియట్ వైపు మరికొన్ని దేశాలు మద్దతుగా నిలబడేవి. అప్పట్లో ద్విధృవ ప్రపంచం అస్తిత్వంలో ఉండేది. ఇరు అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం(కోల్డ్‌వార్) కొనసాగేది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత అమెరికా సారథ్యంలో ఏకధృవ ప్రపంచం (యూనీ పోలార్ వరల్డ్) ఏర్పడింది. రష్యా ఎప్పుడూ భారత్‌కు అండగా ఉంటూ నిజమైన స్నేహానికి దర్పణంగా నిలిచింది. చైనా, భారత్‌లు చాలాకాలం మిత్రదేశాలుగా చెలామణి కాబడ్డాయి. అయితే 1962లో జరిగిన భారత్, చైనా యుద్ధం కారణంగా ఇరు దేశాలు కత్తులు దూసుకుంటున్నాయి. ఇప్పటికైనా చైనా వైఖరి మారి, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై అనవసర వివాదానికి స్వస్తిచెబితే ఇండో, చైనాలు ప్రపంచంలో బలమైన దేశాలుగా ఏర్పడి అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పలకవచ్చు. అయితే ఇది సాధ్యమా? చైనా ఇందుకు సహకరిస్తుందా? రష్యా చొరవ తీసుకుని భారత్, చైనాల మధ్య సయోధ్య కుదుర్చుతుందా? వేచి చూడాలి.



సుంకవల్లి సత్తిరాజు

అమెరికా ఫస్ట్,మేక్ అమెరికా గ్రేట్ అండ్ గ్లోరియస్ అగైన్ అంటూ అధ్యక్ష ఎన్నికల సందర్భంగా ప్రచారం చేసిన ట్రంప్ అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టిన తర్వాత, అందుకోసం విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇందుకోసం ట్రంప్ ఎంచుకున్న మార్గం అనైతికంగా, అనుచితంగా ఉంది. ఇతర దేశాలను వాణిజ్య సుంకాల పేరుతో భయపెట్టి, లాభపడాలనుకోవడం హర్షించదగ్గ పరిణామం కాదు. ఇటీవలి కాలంలో ట్రంప్‌లో కాఠిన్యం పెరిగిపోతున్నది. తన విజయానికి బాటలు వేసిన ఎలాన్ మస్క్‌ను సాగనంపడం, భారత్ వంటి మిత్ర దేశాలను దూరం చేసుకోవడం, పాక్‌కు మద్దతుగా మాట్లాడడం ట్రంప్ దిగజారుడుతనాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది. ఇప్పటికే పలు దేశాలు అమెరికా ధోరణి నచ్చక ఎదురు తిరుగుతున్నాయి. ప్రపంచ వాణిజ్య నిబంధనలకు వ్యతిరేకంగా భారత్ పై అమెరికా వాణిజ్య పరమైన యుద్ధానికి దిగడం తగని పని. ఈ కారణంగానే బ్రిక్స్‌దేశాలు అమెరికా అహంభావంపై సమరనాదం మోగించడానికి సిద్ధమోతున్న సూచనలు గోచరిస్తున్నాయి. అమెరికా ఆధిపత్యానికి బ్రిక్స్‌దేశాలు చెల్లు చీటీ ఇవ్వనున్నాయా? అనే మాటకు అవుననే సమాధానం వస్తుంది. ట్రంప్ మొండితనం, భారత్ పట్ల అర్థం లేని అసూయ చివరికి ప్రపంచంలో అమెరికా స్థానాన్ని అధఃపాతాళానికి దిగజార్చే విధంగా ఉంది. బ్రిక్స్ దేశాలు అమెరికా వాణిజ్య సుంకాలపై, ట్రంప్ దుందుడుకు ధోరణి పై ద్వంద్వ ప్రమాణాలపై ఐక్యంగా పోరాడే అవకాశాలున్నాయి. త్వరలో భారత ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లనున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ సందర్శనకు రానున్నారు. ఇప్పటికే బ్రెజిల్‌తో భారత్ ద్వైపాక్షిక,వాణిజ్య సంబంధాలు నెలకొల్పుకున్నది. అమెరికా డాలర్ ప్రపంచాన్ని శాసిస్తున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు డాలర్‌కు ప్రత్యామ్నాయంగా నూతన కరెన్సీ రూపొందించుకోవాలని గతంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ సూచించారు. అయితే బ్రిక్స్ దేశాల పట్ల ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతూ ప్రతీకార సుంకాలు విధిస్తానని గతంలోనే ప్రకటించారు. ఇప్పుడు భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి ప్రతీకార సుంకాలను విధించడం అర్థరహితం. ట్రంప్ చర్యల వలన భారత్ కొంతవరకు వాణిజ్య పరంగా, ఆర్థిక పరంగా దెబ్బతినే అవకాశాలు లేకపోలేదు. అమెరికా టారిఫ్‌ల వలన భారత్‌లో ఫార్మా, ఆక్వా, ఎలక్ట్రానిక్ రంగంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముంది. భారతదేశం అమెరికాకు సుమారు 90బిలియన్ డాలర్ల వస్తువులను ఎగుమతి చేస్తున్నది. అల్యూమినియం, ఆభరణాలు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులు, బాసుమతి బియ్యం, దుస్తులు మొదలైనవి వీటిలో ఉన్నాయి. అమెరికాకు భారత్ సుమారు 8 లక్షల కోట్ల వస్తూత్పత్తులు,సేవలను అందిస్తున్నది. యూరోపియన్ దేశాలతో పాటు యు.కె, పాకిస్థాన్ వంటి దేశాలకు అమెరికా తక్కువ సుంకాలతో వస్తువులను అందిస్తున్నది.



అమెరికా దేశానికి పెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌పై ట్రంప్ నిర్దాక్షిణ్యంగా సుంకాలు విధించడం అసమంజసం. అయితే ట్రంప్ దుందుడుకుచర్యలతో అమెరికా కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయి. అమెరికా ఆర్థికవ్యవస్థలో భారత్ కీలక పాత్ర వహిస్తున్నది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి ముందు అతి తక్కువ శాతం ముడి చమురును రష్యానుండి భారత్ దిగుమతి చేసేది. అయితే రష్యా,ఉక్రెయిన్ యుద్ధం వలన ప్రపంచంలో చమురు కొరత ఏర్పడింది. ఆర్థిక మాంద్యం తాండవించింది. ఈ పరిణామాలను గమనించిన భారత్,రష్యా నుండి భారీగా ముడిచమురు దిగుమతి చేసుకుని,శుద్ధిచేసి పశ్చిమ దేశాలకు విక్రయిస్తున్నది. చైనా,టర్కీ దేశాలు కూడా రష్యా నుండి చమురు దిగుమతులు చేసుకుంటున్నాయి. ఏ దేశంపైన విధించని టారిఫ్‌లనుఅమెరికా భారత్‌పై విధించడం క్షంతవ్యం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ తన ఆర్థిక, వాణిజ్య వ్యూహాలకు పదును పెట్టాలి. చైనా, రష్యాలతో వ్యూహాత్మక రక్షణ, వాణిజ్య,ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచుకోవాలి. భారత్,రష్యా,చైనాలు ఏకమైతే బహుళ ధృవ ప్రపంచాన్ని ఆవిష్కరించవచ్చు. గాల్వాన్ సంఘటన జరిగిన సుదీర్ఘ విరామం తర్వాత మోడీ చైనాలో పర్యటించడం షాంఘై కో ఆపరేషన్‌సదస్సు సందర్భంగా జిన్‌పింగ్, మోడీ, పుతిన్‌ల మధ్య వాణిజ్య పరమైన సంభాషణలు జరగబోవడం హర్షదాయకం. రష్యా ఇండియా, చైనాలు కలిసికట్టుగా ఉంటే అమెరికా సారథ్యంలోని ఏక ధృవ ప్రపంచం అంతమై మల్టీ పోలార్ ఆర్డర్‌కు దారితీయవచ్చు. బ్రిక్స్ కూటమి బలపడవచ్చు. వైజ్ఞానిక, వాణిజ్య, సాంస్కృతిక, రాజకీయ సంబంధాలను మెరుగుపరచుకుని, తమ తమ ఆర్థిక వ్యవస్థలను పటిష్టం చేసుకోవడానికి, శాంతి సుస్థిరతలకు నెలకొల్పుకోవడానికి, బహుళ ధృవప్రపంచ నిర్మాణానికి బ్రిక్స్‌దేశాలు పనిచేయాలి.బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో ఏర్పడిన బ్రిక్ సౌత్ ఆఫ్రికా రాకతో బ్రిక్స్‌గా మారింది. ఈజిప్టు, ఇతియోపియా, ఇరాన్, ఇండోనేషియా, సౌదీ అరేబియా, యు.ఎ.ఇ లతో కలిసి ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో 11 దేశాలున్నాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పటికీ, ఇప్పటికీ రష్యా అగ్రదేశంగా కొనసాగుతున్నది. ఆయుధ పరంగాను, సాంకేతిక పరంగాను, ఇతర రంగాలలోను రష్యా శక్తిసంపన్నమైన దేశం. ముడి చమురును ఇతర దేశాలకు సరఫరా చేయడంలో రష్యా ప్రధాన పాత్ర వహిస్తున్నది. సోవియట్ యూనియన్ మనుగడలో ఉన్నప్పుడు,అమెరికా వైపు కొన్నిదేశాలు, సోవియట్ వైపు మరికొన్ని దేశాలు మద్దతుగా నిలబడేవి. అప్పట్లో ద్విధృవ ప్రపంచం అస్తిత్వంలో ఉండేది. ఇరు అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం(కోల్డ్‌వార్) కొనసాగేది. సోవియట్ యూనియన్ పతనం తర్వాత అమెరికా సారథ్యంలో ఏకధృవ ప్రపంచం (యూనీ పోలార్ వరల్డ్) ఏర్పడింది. రష్యా ఎప్పుడూ భారత్‌కు అండగా ఉంటూ నిజమైన స్నేహానికి దర్పణంగా నిలిచింది. చైనా, భారత్‌లు చాలాకాలం మిత్రదేశాలుగా చెలామణి కాబడ్డాయి. అయితే 1962లో జరిగిన భారత్, చైనా యుద్ధం కారణంగా ఇరు దేశాలు కత్తులు దూసుకుంటున్నాయి. ఇప్పటికైనా చైనా వైఖరి మారి, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలపై అనవసర వివాదానికి స్వస్తిచెబితే ఇండో, చైనాలు ప్రపంచంలో బలమైన దేశాలుగా ఏర్పడి అమెరికా ఆధిపత్యానికి చరమగీతం పలకవచ్చు. అయితే ఇది సాధ్యమా? చైనా ఇందుకు సహకరిస్తుందా? రష్యా చొరవ తీసుకుని భారత్, చైనాల మధ్య సయోధ్య కుదుర్చుతుందా? వేచి చూడాలి. ●

# వేతన జీవుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం!

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్‌లో వేతన జీవుల పరిస్థితి ఏ ప్రభుత్వంలోనూ పెద్దగా మారలేదు. గత ప్రభుత్వ కాలంలోనూ, తాజాగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోనూ ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు యథాతథంగానే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా వేతన సవరణ, కరువు భత్యం విషయాల్లో ప్రభుత్వ వైఖరి నిరాశ కలిగిస్తోంది. గత ప్రభుత్వం అమలు చేసిన వేతన సవరణ పద్ధతి ఉద్యోగులకు ఎలాంటి ఆర్థిక లాభం ఇవ్వలేకపోయింది. వాస్తవానికి, ధరల పెరుగుదలతో పోలిస్తే వేతనాలు పెరగాల్సిన చోట, పెరుగుదల గణనీయంగా తక్కువగా ఉండటంతో ఉద్యోగుల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ఈ పరిస్థితి వేతన జీవుల దైనందిన జీవితంలో మరింత ఆర్థిక ఒత్తిడిని తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం, ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కరువు భత్యం పెంచి, ఉద్యోగులకు అందిస్తోంది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చట్టబద్ధంగా ఇవ్వాల్సిన కరువు భత్యాన్ని తరచూ వాయిదా వేస్తూ వస్తోంది. ఫలితంగా ఉద్యోగుల వేతనాలు ధరల పెరుగుదలకు అనుగుణంగా పెరగడం లేదు. వేతనాలు స్థిరంగా ఉండగా, కూరగాయల నుండి ఇంధన ధరల వరకు అన్నీ పెరుగుతుండటంతో, ఆర్థిక కష్టాలు తీవ్రతరమవుతున్నాయి. సంక్షేమ పథకాల పేరిట నిధుల మళ్లింపు, ప్రభుత్వాలు ఉద్యోగులకు ఇవ్వాల్సిన వేతన బకాయిలు,కరువు భత్యం వంటి చెల్లింపులను వాయిదా వేస్తూ, ఆ సొమ్మును సంక్షేమ పథకాల పేరిట వేరే



అవసరాల కు వినియోగిస్తున్నాయి. ఆదాయపు పన్నులు, వివిధ వనరుల నుండి వచ్చే రాష్ట్ర ఆదాయం,అలాగే రిజర్వ్ బ్యాంకునుండి అప్పులు తీసుకుని, ఉచిత పథకాల రూపంలో ప్రజలకు సబ్సిడీలు అందించడం రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నా,వేతనజీవుల హక్కుల విషయంలో మాత్రం నిర్లక్ష్యం కొనసాగుతోంది. ఉద్యోగుల ఆవేదన, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పుడు ద్వంద్వ సమస్యలను ఎదుర్కొంటున్నారు. చెల్లించని కరువు భత్యం, తగిన లాభంఇవ్వని వేతన సవరణ ఇవి రెండూ కలిసి వారి వాస్తవ వేతనాన్ని తగ్గిస్తున్నాయి. పెరుగుతున్నద్రవ్యోల్బణం, గృహరుణాలు, విద్యఖర్చులు, వైద్య వ్యయాలన్నీ కలిపి వేతన జీవుల జీవన ప్రమాణాన్ని దెబ్బతీస్తున్నాయి. పరిష్కారంకోసం అవసరమైన చర్యలు చెల్లించని బకాయిలను వెంటనే విడుదల చేయాలి. భవిష్యత్తులో ఈ చెల్లింపులను కేంద్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా సమయానికి ఇవ్వాలి. వేతన సవరణలను వాస్తవ ద్రవ్యోల్బణానికి అనుగుణంగా, ఉద్యోగుల కొనుగోలు శక్తినికాపాడేలా రూపకల్పన చేయాలి. ఉద్యోగుల హక్కులను సంక్షేమ పథకాల నిధుల మళ్లింపుకు బలిచేయరాదు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఆర్థిక పరిపాలన సుస్థిరంగా ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర పరిపాలనకు వెన్నెముక. వారిని ఆర్థికంగా బలహీనులను చేస్తూ, సంక్షేమం పేరుతో రాజకీయ ప్రాధాన్యత కలిగిన పథకాలకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వడం సమాజానికి దీర్ఘకాలంలో నష్టం కలిగిస్తుంది. ఉద్యోగుల హక్కులను గౌరవించి, చెల్లించాల్సిన వేతనాలు,కరువుభత్యం సమయానికి చెల్లించడం ప్రభుత్వం ప్రాథమిక బాధ్యత కావాలి. ●

# మానవాభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామా?

పూసాల సత్యనారాయణ

ఇండియాకు పోతున్నారా ! జాగ్రత్త సుమీ ! అక్కడ హత్యలు ,మానభంగాలు, దోపిడీలు ,రేప్‌లు రెచ్చిపోతున్నాయి అని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ హెచ్చరిక. నాలుగు వేదాలు పుట్టిన భూమిలో రాముడు జన్మించిన పవిత్ర స్థలంలో బుద్ధుడి మూలాలు ఉన్న భారత్ లో ఘోరాలు నేరాలా ! దేశ ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో ఇంతకు దిగజారిందా? సుంకాల వజ్రాయుధం ఉన్నదని అందరిమీద ఎగబడతారా! అది ఎప్పుడో ఒకప్పుడు గోడకు కొట్టిన బంతిలా వచ్చి కంపు చేసి మట్టి కరిపిస్తుంది. మా అంతరంగిక వ్యవహారంలో తలదూర్చేరు తస్మాత్ జాగ్రత్త! అని మన దేశ రథసారథి ప్రధాని మోడీ అమెరికాకు తన వాయిస్ ను దిక్కులు పిక్కటిల్లేలా వినిపించాల్సి ఉందే.ఇంతకు మన దేశం ఎటు వైపుపోతుంది ? ఏమి జరుగుతుంది? ఒక్కసారి దేశ పరిపాలన మైక్రోస్కోప్‌తో చూస్తే ఉన్నది ఉన్నట్లుగా దృశ్య మాలిక వీక్షించవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఐదు వసంతాలు గడిచినా దేశం అభివృద్ధి చెందుతూనే ఉందా ! ప్రధానమంత్రి మోడీ ప్రధానమంత్రి పదవి చేబట్టి పది సంవత్సరాలు దాటనున్నాయి. హిందూ భావజాలం నుండి వచ్చిన ప్రధాని మోడీ పరిపాలన మతంతో ముడిపడి ఉన్నందున అనేక విమర్శలను ఎదుర్కొంటున్నారు. లోకం చుట్టిన వీరుడుగా సమర్థమంతమైన నాయకుడిగా మహోన్నతమైన బిరుదులతో సన్మానాలు సత్కారాలు అందుకుంటున్నారు.అసలు ప్రధాన మంత్రి అంటే ఇలా ఉండాలి అనేలా ఉన్నారు. అసలు విషయానికి వస్తే స్వంత దేశంలో అనేకమైన బర్నింగ్ సమస్యలు పరిష్కారం చేయకుండా దేశాలు తిరిగి ఉపన్యాసలిస్తే దేశం అన్ని కోణాలలో అభివృద్ధి చెందినట్టేనా! 'ఇంట గెలిచి రచ్చ గెలవాలి' ముందు తనదేశాన్ని చక్కబెట్టుకోవాలి. మానవాభివృద్ధి సూచికలో 193 దేశాలలో భారతదేశం 130 స్థానంలో ఉంది. జిడిపి 2024-2025 ఆర్థిక సంవత్సరానికి 6.5 గత సంవత్సరాల కంటే అధికంగా ఉన్న అభివృద్ధి చెందిన దేశాలకంటే వెనుకబడి ఉందని చెప్పవచ్చు. మన దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉంది. తలసరి ఆదాయం, పారిశ్రామికీకరణ. అభివృద్ధి అంకెలు అందుకోలేదు. పేదరికం చుట్టుముట్టి ఆకలి కేకలతో అసువులు బాస్తున్నారు.గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు లేక నానా అవస్థలు పడుతున్నారు. కాలుష్యం కోరలు విప్పి బుసలు కొడుతూ కాటేస్తూ ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో శ్వాస తీసుకునే పరిస్థితి లేదు. పరిశోధన కేంద్రాలకు ప్రాముఖ్యత లేదు. కొత్త కొత్త ఆవిష్కరణలు అంతకన్నా లేవు. సాంకేతికంగా మెరుగ్గా ఉన్నా ఇంకా అభివృద్ధిచెందాల్సిన అవసరం ఉంది. ముక్కోటి దేవతలున్న దేశాల కంటే లక్ష్మీ,సరస్వతి, ఊసే లేని నాస్తిక దేశాలు అభివృద్ధి చెంది ఉన్నాయి.'అందుకే అన్నారు అన్నీ తెలిసినవాడు అమావాస్య రోజు చస్తే ఏమి తెలియనివాడు ఏకాదశిరోజు చచ్చినట్లు'గా ఉంది మన పవిత్ర దేవుళ్ల దేశం. కెనడా, నార్వే ఆస్ట్రేలియా, బెల్జియం,జపాన్, డెన్మార్క్ దేశాలలో ప్రార్థనా మందిరాలు లేవు. పూజలు,యజ్ఞయాగాదులు కుంభమేళాలు ఉంటే ఒట్టు మానవతావాదం, హేతువాద భావజాలంతోపాటు పరిశోధనలు కొంగ్రొత్త ఆవిష్కరణలు విరాజిల్లుతున్నాయి. స్థూలదేశీయ ఉత్పత్తి,తలసరి ఆదాయం, పారిశ్రామికీకరణ, భవిష్యత్ అభివృద్ధి, ప్రజల జీవనకాలం, విద్యాస్థాయి మానవ వనరుల అభివృద్ధి




విద్యుత్ రవాణా సౌకర్యాలు 'మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నాయి' మోదీ నాయకత్వం వహించే మనదేశం అభివృద్ధి అంకెల అందాలను అందుకోవాలి. మన ప్రజాప్రతినిధులు ఎలా ఉన్నారంటే, 'గొర్రెల మందకు తోడేలును కాపల పెట్టిన' రీతిలో ఉన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత సంక్షేమ పథకాలతో ఆదాయానికి మించిన ఖర్చులు పెట్టి అప్పుల పాలవుతున్నాయి. నిత్యావసరాల ధరలు పెరగడానికి కారణం అవుతున్నారు ప్రభుత్వ ఆర్థిక నిపుణులు, ప్రభుత్వ సలహాదారులు, యంత్రాంగం అంతా ఏమిచేస్తున్నట్లు? రాజకీయ నాయకులు అధికారం కొరకు అర్రులు చాచి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజలకు సమాధానం చెప్పలేక పాలకులు మొఖం చాటేస్తున్నారు.ఉచిత పథకాలు 'సోమరిని సోకు' చేస్తున్నాయి. దేవాలయాలలో తిష్టవేసిన దేవుళ్ళ వద్ద గుట్టలుగా పడి ఉన్న సంపద గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలకు కేటాయించి వారి మన్ననలను పొందవచ్చు కదా! కాషాయ వస్త్రదారుల ధనమంతా విద్య కొరకు పరిశోధనా సంస్థలకు ఖర్చు పెట్టి స్మార్ట్ విధానాలు కనిపెట్టి చైనాతో పోటీపడి మీసం మేలయవచ్చు కదా ! నిరుద్యోగులకు నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించి చైనా మేడ్ వస్తువులను నిషేధించి ఇండియా మేడ్‌నే గర్వంగా ఎందుకు వాడరాదు. ఎగుమతులు పెంచి దిగుమతులు తగ్గించి ఆదాయం పెంచే నిపుణత మనకేమి తక్కువ .కార్పొరేట్ దిగ్గజాలకు రుణమాఫీలు ఎందుకు? పన్ను ఎగవేతదారులకు కఠిన శిక్షలు ఎక్కడా ? దేశానికి కీలకమైన వ్యవసాయానికి పెద్దపీటవేస్తే రైతులకు అండగా నిలిస్తే ఆత్మహత్యలుండేనా? ఆదాయానికి మించి ఖర్చు పెట్టకుండా ఆర్థికమంత్రి బాధ్యత ఎందుకు వహించడం లేదు? ప్రభుత్వ ముఖ్యసలహాదారులు లోటు బడ్జెట్‌కు సలహాలు ఇవ్వడానికేనా? ఇలా ఉంటే దేశం ఎలా? కూడలిలో అంబేద్కర్ విగ్రహాలవద్ద లెక్చర్ దంచితే దేశం అభివృద్ధి దిశగా పయనించేనా! హేతుబద్ధత, శాస్త్రీయ దృక్పథం లేకుండా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడడం అందని ద్రాక్ష పండ్లే! దేవతలుగా ఆరాధించబడే స్త్రీలు దేవుని దూతలైన పూజారుల, బాబాల,మఠాధిపతుల పాస్టర్ల బిగి కౌగిలిలో కర్పూరంలా కరిగిపోతున్నారే! ఇది ఎవరి తప్పు అంటే మహిళలదే అని చెప్పక తప్పదు. వారి గుడ్డి నమ్మకాలకు పరాకాష్ట. ఇంకెప్పుడు మారేది మహిళాలోకం! శాస్త్రీయ దృక్పథం లేని చదువులెందుకు? ప్రశ్నించే తత్వం లేని పనులెందుకు? ప్రభుత్వం మాత్రం ఏమి చేస్తుంది ? సమాజంలో మార్పు రావాలి మన జీవితాలకు మనమే బాధ్యులం. జైలులో జీవచ్ఛములా కాలం గడుపుతున్న బాబాలు పూజారుల అతీత శక్తులు ఏమైనావి? ఏ దేవుడు కూడా కాపాడలేదు. ఈ మాత్రం తెలియని చదువుకున్న మేధావులు ఎందుకు? ప్రతి పౌరుడు తనకు తానే ప్రశ్నించుకునే తత్వం అలవరచుకోవాలి. సమర్థమైన నీతినిజాయితీ గల నాయకుడికి ఓటు వేసి గెలిపించాలి. నోటుకు ఓటు అమ్ముడుపోయే మనుషులు ఆలోచించాలి. గారడి చేసే రాజకీయనాయకుల మాటలకు లొంగిపోయేరు సుమీ! నేటి రాజకీయ నాయకులు అధికార ఆధిపత్యం కొరకు మాట్లాడే భాష కొట్లాడే తీరుచూస్తే వీధిలో కుక్కల అరుపులు గుర్తుకు వస్తాయి. సొంత టీవీ చానల్స్, వార్త సంస్థలు పెట్టుకొని నిబంధనలు పాటించకుండా తన పార్టీ గొప్పదని మిగతా పార్టీల పై అభియోగాలు మోపడం ఆమోదయోగ్యం కాదు. ఉన్నతాధికారులు సమాచార చట్టం ఉల్లంఘించి అడిగిన వారికి సరైన సమాచారం ఇవ్వకుండా నిజాలను దాచడం చట్ట విరుద్ధం కాదా?యువత ఆలోచన విధానం మారాలి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. మహిళా సాధికారత ఎక్కడుంది? లింగ వివక్ష చెలరేగుతోంది కులమతాల చిచ్చు రగులుతుంది. నీతి ,నిజాయితీ, ధర్మం, సత్యం అహింస, చెట్టాపట్టాలేసుకొని దిక్కులు తోచక చుక్కల దారి పట్టాయి. పాలకులు ప్రజాసంబంధాల పత్రికల వార్తలు ప్రజల నాడిగా భావించి కుల మతాల కతీతంగా సుపరిపాలన చెయ్యాలి. అప్పుడే ప్రజాస్వామ్య పాలన చిగురులు తొడుగుతుంది. దేశం అన్ని కోణాలలో అభివృద్ధి చెంది సకల జనులు సంపూర్ణ ఆరోగ్య జీవితం గడుపుతారు .ఆ దిశగా అందరం కలసి అడుగులు వేద్దాం. ●

Main tab page 111_Main tab page 111.qxd 8/12/2025 11:19 PM Page 1



## ఒంగోలు పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరైన రాంగోపాల్‌వర్మ

**ఒంగోలు, ప్రభాతవార్త**



సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మ మంగళవారం ఒంగోలు పోలీసు స్టేషన్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతన్ని ఒంగోలు గ్రామీణ సీఐ శ్రీకాంత్‌బాబు ప్రశ్నిస్తున్నారు. వ్యూహం సినిమా ప్రమోషనల్‌లో భాగంగా గత వైకాపా ప్రభుత్వంలో చంద్రబాబు, పవన్, లోకేష్ ఫొటోలను మార్ఫింగ్ చేసినట్లు ఆర్జీవీపై నవంబర్ 10న మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపగా మంగళవారం రాంగోపాల్‌వర్మ హాజయ్యారు.

## ఎస్సీ కాలనీకి త్రాగునీరు

**చీమకుర్తి, ఆగస్టు 12, ప్రభాతవార్త**



చీమకుర్తి మండలం కె.వి పాలెం గ్రామంలో అనాదిగా త్రాగునీటికి దూరంగా ఉన్న ఎస్సీ కాలనీకి సాగర్ నీటి ద్వారా త్వరలో త్రాగునీరు అందించనున్నట్లు చీమకుర్తి జడ్పిటిసి మెంబర్ వేమా శ్రీనివాసరావు తెలిపారు. కేవీ పాలెం గ్రామంలో క్రిస్టియన్ పాలెం అంబేద్కర్ నగర్ రెండు కాలనీలలో ఉన్న మెయిన్ రోడ్లు అంతర్గత రోడ్లను స్థానిక ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరియు త్రాగునీటి పథకం కాంట్రాక్టర్ హరిబాబు తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఎస్సీ కాలనీకి త్రాగునీరు అందించుటకు జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ చొరవతో స్థానిక జడ్పిటిసిగా తాను బాధ్యత తీసుకొని తన స్వగ్రామమైన కె.వి పాలెం ఎస్సీ కాలనీకి పది లక్షల రూపాయలు తో నూతన పైపులైను నిర్మించి తద్వారా బహిరంగ కుళాయిలు మరియు ఇంటింటికి త్రాగునీరు ఇచ్చే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటికే కె.వి పాలెం గ్రామంలో స్థానిక శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్, చీమకుర్తి మండల అభివృద్ధిని కాంక్షించే దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి చొరవతో లక్ష లీటర్ల పైచిలుకు క్లోరినేషన్ చేసిన సాగర్ నీరు నిల్వ ఉన్నట్లు తెలిపారు. పైపులైను త్వరలో పూర్తి చేసి ఎస్సీ కాలనీకి పూర్తిస్థాయిలో త్రాగునీరు అందించనున్నట్లు వేమా శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల ఆర్డబ్ల్యూఎస్ జేఈ శాంతి ప్రియ కాంట్రాక్టర్ హరిబాబు ఇంజనీరింగ్ అసిస్టెంట్ యోగేశ్వరరావు స్థానిక నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 15న భారత రాజ్యాంగం కనీస అవగాహనపై సదస్సు

- వత్తృత్వ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం
- రాజ్యాంగంపై అవగాహన కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం
- పౌరుల హక్కులపై ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ ఉద్యోగులను ప్రశ్నిస్తారనే భయం
- మీడియా సమావేశంలో ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



భారత రాజ్యాంగం, కనీస అవగాహనపై ఈనెల 15వ తేదీన ఒంగోలు లోని ఆచార్య రంగా భవన్ లో సదస్సు నిర్వహిస్తున్నట్లు, అనంతరం భారత రాజ్యాంగం, కనీస అవగాహనపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేయనున్నట్లు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పేర్కొన్నారు. ఒంగోలులోని ఆచార్య రంగా భవన్లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రంగారావు మాట్లాడుతూ ప్రతి పౌరుడు తప్పనిసరిగా భారత రాజ్యాంగంపై కనీసం అవగాహన కలిగి ఉండాలని భారత రాజ్యాంగ సభ నిర్వాహకులు చెప్పున్నారన్నారు. గత 75 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం గానీ, రాజకీయ పార్టీలు గానీ పౌరులకు భారత రాజ్యాంగంపై కనీస అవగాహన కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారన్నారు. ప్రతి ఒక్కరిలో భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు ఏడాది మార్చి నెల నుండి శతాధిక ఉన్నత పాఠశాలలు, 16 కు పైగా జూనియర్ కళాశాలలో, మూడు డిగ్రీ కళాశాలలు సందర్శించి విద్యార్థులను భారత రాజ్యాంగం కనీస అవగాహన అనే అంశంపై వత్తృత్వ పోటీలకు సమాయత్తం చేయటం జరిగింది అన్నారు. జూలై 20 తేది నుండి 26వ తేదీ వరకు విద్యార్థినీ, విద్యార్థులకు సీనియర్, జూనియర్ విభాగాలలో వత్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 15వ తేదీన నిర్వహించే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, జాతీయ సమాచార హక్కుల కమిషన్ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధరాచార్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే భారత రాజ్యాంగం కనీస అవగాహన పై సదస్సుకు విశిష్ట అతిథులుగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టీపాటి వెంకటేశ్వర్లు, ఓ పి టి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, ప్రగతిశీల ప్రజాస్వామ్యం మేధావుల వేదిక నాయకులు, సీనియర్ అడ్వకేట్ పంగులూరి గోవిందయ్య, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, పేలప్రోలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పేలప్రోలు రామకృష్ణ పరమహంస, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలవరపు వెంకటరామయ్య హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మేధావులు, ప్రజాస్వామ్య వాదులు, విద్యాధికులు, విద్యార్థిని విద్యార్థులు, దేశభక్తులు విరివి గా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. సమావేశంలో ఓ పి టి ఆర్ చావలి సుధాకర్ రావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, గడ్డం మురహరి రావు, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, రిజిస్టర్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, బహుజన ఉద్యోగుల సమాఖ్య రాష్ట్రనాయకులు ఎంఎ సలార్, నక్క అయ్యన్న,చల్లా సింగయ్య పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర పోరాటంలో అగ్రభాగాన నిలిచిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

- ప్రభుత్వ విద్యా పరిరక్షణకై ఉద్యమిస్తాం - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు

**ఒంగోలు, ప్రభాతవార్త**



అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఒంగోలు నగరంలో స్థానిక మల్ల లింగయ్య భవన్ వద్ద ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ముందుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు భయం ఎరగని భారతీయుడు సర్దార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వలరాజు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ పరాయి పాలకులను ఈ దేశం నుండి వెళ్లగొట్టి దేశ సంపూర్ణ స్వాతంత్రం కోసం తల్లి పొత్తుల్లోనే పిడికిలి బిగించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా విద్య వ్యవస్థలో అనేక నిర్భంధాలపైన ఏఐఎస్ఎఫ్ పోరాటం కొనసాగిస్తూ గుమస్తాలు సృష్టించిన మోకాలే విద్యను వ్యతిరేకిస్తూ విద్య అందరికి అందుబాటులో రావాలని అందరికి ఉపాధికల్పించాలని దేశ విద్యార్థి యువకుల పట్ల ఏఐఎస్ఎఫ్ ఇప్పటికి రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని కేంద్రంలో రాష్ట్రంలో వరుసగా రాజ్యాధికారం చేపట్టిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రైవేటు కార్పొరేట్ విద్యా వ్యవస్థ కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. యూనివర్సిటీలో, ఇంజనీరింగ్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో, ఇంటర్మీడియట్, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో హక్కుల కోసం పోరాటం చేసి సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుంటే సమస్యలు పరిష్కరించడం పాలకులకు చేతకాక విద్యార్థి సంఘాలపై జీవోలు తీసుకుని వచ్చి ప్రభుత్వ విద్యను మరింత నిర్వీర్యం చేసేలా కుట్ర చేస్తుందని దీన్ని విద్యార్థి లోకం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 89 వసంతాలు పూర్తి చేసుకుని 90వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఇది పోరాటాల సమయమని విద్యా హక్కులు కాపాడుకునేందుకు ముందుండే పోరాటాలకు సిద్దం కావాలని తెలియజేస్తూ అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థి యువజన పోరాటాల్లో వారి హక్కుల సాధనలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వారి సమస్యలు పరిష్కారం చేతగాక ప్రభుత్వాలు మోసపూరిత హామీలతో విద్యార్థులను యువకులను మోసం చేస్తున్నాయని గుర్తు చేశారు. దేశంలో అందరికి ఉపాధి కావాలని భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ఆక్ట్ ద్వారా దేశంలో ఉన్న నిరుద్యోగులు అందరికి ఉపాధి కల్పించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ పోరాటాల్లో అగ్రభాగాన ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.నాగభూషణం, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, మున్నా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు అరుణ్, తేజ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం వార్త
తెలుగు జాతీయ దినపత్రిక

## ఇంజనీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఒంగోలులోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఒకరు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈయన నెల్లూరు జిల్లా కందుకూరు మండలం అనంతసాగరం గ్రామానికి చెందిన ఉన్నం భాస్కర్(19)గా గుర్తించారు. ఒంగోలు తాలూకా పోలీసుల కథనం మేరకు.. అనంతసాగరానికి చెందిన భాస్కర్ ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం చదువుతూ కళాశాల ఆవరణలోని బాలుర వసతి గృహంలో ఉంటున్నాడు. ఇటీవల వరుస సెలవులు రావడంతో విద్యార్థుల్లో చాలా మంది స్వస్థలాలకు వెళ్లిపోయారు. భాస్కర్ కూడా స్వగ్రామానికి వెళ్లి ఉంటాడని భావించాడు. మూడో అంతస్థులో దుర్వాసన వస్తుండటంతో కొందరు వెళ్లి పరిశీలించగా, ఓ గదిలో భాస్కర్ మృతదేహం ఉరివేసుకున్న స్థితిలో కన్పించింది. వారు కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు యాజమాన్యం తాలూకా పోలీసులకు సమాచారమివ్వగా సీఐ విజయ్‌కృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

### కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

## కార్యక్రమం పటిష్టంగా చేపట్టాలి: కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాజముద్రతో తయారు చేసిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మీ, జిల్లా కలెక్టర్లకు సూచించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం అన్నదాత సుఖీభవ, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, కాస్ట్ సుమోటో డ్రైవ్, డిసిప్లినరీ కేసులకు సంబంధించి ఎంక్వాయిరీ పెండెన్సీ, జాయింట్ ఎల్‌పీఎం సమస్యకు పరిష్కారం, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మీ సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాజముద్రతో తయారు చేసిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో చేపట్టిన రీ సర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. రెవెన్యూ శాఖలో డిసిప్లినరీ కేసులకు సంబంధించి ఎంక్వాయిరీ పెండెన్సీని త్వరగా పూర్తి చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు సంబంధించి జాయింట్ ఎల్‌పీఎం సమస్యలకు పరిష్కారం చేపేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఒంగోలు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆ అధికారి తీరు... మహిళా సిబ్బందికి వేదనే

- రాజకీయ నేతకు స్నేహితుడననే బెదిరింపు
- ఆ నేత ప్రతిష్టకు మసకతెస్తున్న అధికారి
- వ్యవసాయ శాఖలో మహిళా ఉద్యోగుల ఆవేదన
- ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని అభ్యర్థన

**చీరాల,పర్చూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**



ఆయన వ్యవసాయ శాఖలో అర్హతకు మించిన ఉన్నత స్థాయి ఉద్యోగంలో ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అతని మాటలు, చేష్టలు మహిళా ఉద్యోగులను మనో వేదనకు గురి చేస్తున్నాయి. అదేమని ఎవరైనా ప్రశ్నిస్తే తాను ఆ నియోజకవర్గ నేతకు స్నేహితుణ్ణని, తానేమైనా చేయగల గనని బెదిరింపులకు పాల్పడటం షరా మామూలైనది. అతని అసలు ఉద్యోగం మండల స్థాయి. అయితే అతనికి ఉన్న రాజకీయ పలుకుబడితో వ్యవసాయ సబ్ డివిజన్ అధికారిగా ఇన్‌ఛార్జి బాధ్యతలు తీసుకున్నారు. వ్యవసాయ శాఖ కావడంతో ఫీల్డు పనులు ఉంటాయి. మహిళా సిబ్బందిని ఫీల్డు విజిట్ పేరుతో తనతో రావాలని చెప్పడమే కాదు, వాళ్ల మనసు నొప్పించేలా మాట్లాడటం, ఏదో పనిలో ఉన్న సమయంలో సెల్‌లో తీసిన ఫోటోలు చూపి బెదిరించడం వంటి చర్యలు మహిళా ఉద్యోగులను మానసిక వేదనకు గురిచేస్తున్నాయి. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటూ ప్రజలకు చేరువగా మంచి ప్రతిష్ట కలిగిన రాజకీయ నేత ప్రతిష్ట, పలుకుబడికి మసకతెచ్చేలా ఆ అధికారి వక్రబుద్ధితో చేస్తున్న పనులు ఉన్నాయి. అతని వేధింపులు భరించలేక ఇటీవల కొందరు మహిళా ఉద్యోగులు ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు. వ్యవసాయ శాఖ అధికారులతో కాకుండా విజిలెన్స్ అధికారులతో అతని తీరుపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు విముక్తి కల్పించాలని కోరుతున్నారు. రైతు సేవా కేంద్రాల్లో ఎక్కువ మంది మహిళా సిబ్బంది అతని మాటలు, చేష్టలకు మానసిక క్షోభ అనుభవిస్తున్నట్లు పిర్యాదులో పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల తనిఖీలకు వచ్చినప్పుడు మహిళా సిబ్బందితో ద్వందార్థాలతో కూడిన మాటలు మాట్లాడటం, అసభ్యంగా తాకడం, ఎవరికైనా చెబితే మీ పరువే పోతుందని, మీ భర్తలకు మీపై అనుమానం కలిగించేలా చేస్తానని బెదిరిస్తున్నారని మహిళా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతనికి నచ్చని, ఎదురు చెప్పిన మహిళా ఉద్యోగులను అతనికున్న రాజకీయ, అధికార లాభీంగుతో దూరప్రాంతాలకు బదిలీ చేయిస్తాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇతని తీరుతో చెడ్డపేరు మూట గట్టుకుంటున్న నియోజకవర్గ రాజకీయ నేతైనా కళ్లుతెరిచి అతనిపై చర్యలు తీసుకోకుంటే రాజకీయ భవిష్యత్తుకూ నష్టం కలుగుతుందనేది గమనించుకోవాలని మహిళా సిబ్బంది కోరుతున్నారు. అతనిపై విచారణ చేసి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యక్తిగత, పరిసరాల శుభ్రత అత్యంత కీలకం

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వ్యక్తిగత, పరిసరాల శుభ్రత అత్యంత కీలకమని జిల్లా రెవిన్యూ అధికారి (డీ.ఆర్.వో) చినఓబులేసు చెప్పారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక పి.వి.ఆర్. బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యాధికారులు వేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఆర్.ఓ. మాట్లాడుతూ నులిపురుగుల బారిన పడితే రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించటం, నీరసము, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గటం వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. దీని బారిన పడకుండా భోజనానికి ముందు, మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి అని విద్యార్థులకు చెప్పారు. చేతి గోళ్ల ప్రతివారం కత్తిరించుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం చిన్ననాటి నుంచే అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఏడాది నుంచి 19 ఏళ్ల వయసు మధ్య గల వారు 5,96,751 ఉన్నట్లు చెప్పారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా వీరికి ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు వేయించుకోలేని వారికి ఈనెల 20వ తేదీన మాత్రలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఈ సందర్భంగా డిఆర్ఓ, డి.ఎం.హెచ్.ఓ., ఇతర అధికారులు స్వయంగా ఆల్బెండాజోల్ టాబ్లెట్లను వేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ వాణిశ్రీ, జిల్లా క్షయ, ఎయిడ్స్ నిర్మూలన అధికారి శ్రీవాణి, డి.ఐ.ఓ. కమలశ్రీ, డిపిఎమ్ఓ సౌజన్య, ఆర్.బీ.ఎస్.కే. డిపిఓ భగీరధి, కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### ఒంగోలు టూ కాకినాడ.. ప్రతి నెల 5వేల టన్నుల

## రేషన్ బియ్యం అమ్మకం



- అందుకోసం ప్రత్యేక సిబ్బంది నియామకం
- అధికారులకు అడిగినంత మామూళ్లు
- పేదల బియ్యం దోచుకుంటున్న పట్టించుకోని పౌరసరఫరాల శాఖ
- రేషన్ మాఫియా డాన్ కనుసన్నల్లోనే
- అన్ని నియోజకవర్గాల్లో సిండికేట్లు
- సీఎస్ డీటీలకు తెలిసినా మౌనం
- కలెక్టర్ దృష్టి సారిస్తేనే అక్రమాలకు అడ్డుకట్ట

**ఒంగోలు, ప్రభాతవార్త**

పేరుకేమో అతను సామాన్య వ్యక్తి.. ఎవరు నమ్మని విధంగా ఏదో చిన్న వ్యాపారం చేసుకుంటాడులే అనుకునేలా ప్రవర్తిస్తుంటాడు. కానీ తెర వెనుక నడిపేది మాత్రం రేషన్ మాఫియాను. ప్రతి నెల వేల టన్నుల రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం, తద్వారా కోట్లు అర్జించడం అతడి పని. ఇదేదో ఇప్పుడు మొదలైందనుకుంటే పొరపాటే. గత కొన్నేళ్లుగా రేషన్ మాఫియాకు జిల్లా మొత్తానికి ఒకరు. నియోజకవర్గాలకు సిండికేట్లుగా చాలా మంది ఉన్నారు. ఈ రేషన్ మాఫియాకు ఈయనే నాయకుడు. ప్రతి నియోజకవర్గంలో రేషన్ సిండికేటు నడుస్తుండగా వారందరికి నాయకులకు ఎవరికి చేరాల్సిందో వారికి చేరుస్తుంటారు. పలు మిల్లుల కేంద్రంగా రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరుగుతున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. జిల్లాలో మార్కెటింగ్ అవసరాలకు మించి రేషన్ బియ్యం తమ వద్దకు వస్తే ఆ బియ్యాన్ని కాకినాడ ప్రాంతానికి పంపుతున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ప్రభుత్వానికి చేరవేశాయి. అయితే ఈ రేషన్ అక్రమార్కులకు తెరవెనుక రాజకీయ నాయకుల అండదండలు అందిస్తుండడం గమనార్హం. ఇందుకు వారికి భారీగా లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాకు ప్రతి నెల 10వేల 582 మెట్రిక్ టన్నుల బియ్యం వస్తుంది. ఇందులో నుంచి 50 శాతానికి పైగా బియ్యాన్ని తరలించాలని అధికార నాయకులు డీలర్లపై ఒత్తిడి తెస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం జిల్లాలో కొత్త పుంతలు తొక్కుతుంది. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు దుకాణాల ద్వారా సరఫరా చేసే బియ్యాన్ని కార్డుదారులకు అరకొరగా పంపిణీ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో 1392 రేషన్ దుకాణాలు ఉన్నాయి. 6లక్షల 37 వేల 820 తెల్ల కార్డులు ఉండగా అంత్యోదయ అన్నయోజన కార్డులు 32807 ఉన్నాయి. ఈ రేషన్ కార్డులన్ని కూటమి పార్టీల నాయకులకు చెందిన డీలర్ల నిర్వహణలో ఉన్నాయి. దీంతో ఎక్కడికక్కడ రేషన్ దుకాణాలను సిండికేటు చేసి అక్రమంగా బియ్యాన్ని తరలించి జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. చెన్నై ఎగమోరు పోర్టుకు అక్రమ బియ్యాన్ని రవాణా చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల దర్శి నియోజకవర్గంలోని ఒక రైస్ మిల్లులో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 3వేల బస్తాల బియ్యం దొరికినట్లు జోరుగా ప్రచారం సాగింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే టీడీపీ నాయకులు రంగంలోకి దిగినట్లు చెప్పుకున్నారు. పై స్థాయి నుంచి ఒత్తిడి రావడంతో 750 బస్తాలు మాత్రమే దొరికినట్లు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ లక్ష్యానికి రేషన్ మాఫియా తూట్లు పొడుస్తుంది. డీలర్లకు ఉచితంగా అందిస్తున్న బియ్యాన్ని వారిలో అపోహలు కలిగించి ఆ బియ్యాన్ని తమ వరం చేసుకుంటుంది. తిరిగి అదే బియ్యాన్ని రీ సైక్లింగ్ చేసి పేదలకు అధిక ధరలకు విక్రయిస్తుంది. రేషన్ మాఫియా చేసే అక్రమాలన్నీ సీఎస్ డీటీలకు తెలుసునన్న ప్రచారం జోరుగా సాగుతుంది. నేరుగా ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు కాకుండా మిల్లులకు చేరుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ఏడాది ప్రభుత్వ మారడంతో ఈ రేషన్ మాఫియా సభ్యులు అన్ని నియోజకవర్గాల్లో సాఫీగా వ్యాపారం చేసుకునేందుకు స్థానిక నేతలను ప్రసన్నం చేసుకుంటున్నారు. రేషన్ బియ్యం అక్రమాలకు బ్రేక్‌లు పడాలంటే కలెక్టర్, జేసీలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఎంఎల్ఎస్ పాయింట్ల దగ్గర నుంచి రేషన్ దుకాణాలు రైస్ మిల్లుల వరకు ఆకస్మిక తనిఖీలు చేస్తే ఈ రేషన్ మాఫియాను చాలా వరకు కట్టడి చేసే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో కూడా నిరుపేదలకు నాణ్యమైన ఉచిత బియ్యాన్ని అందిస్తుంది. ఆ బియ్యాన్ని నిరుపేదలకు పక్కాగా అందించాల్సిన పౌరసరఫరాల శాఖ అధికారులు కొంత మంది మాఫియాతో చేతులు కలిపి పేదల బియ్యాన్ని నల్లబజారుకు తరలిస్తున్నారు. తమ నల్లవ్యాపారాన్ని ఒంగోలు టూ కాకినాడ వరకు రాజమార్గాం ద్వారానే యధేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా జిల్లాలోని పౌరసరఫరా శాఖ అధికారులు అక్రమంగా జరుగుతున్న రేషన్ బియ్యాన్ని అడ్డుకోవాల్సిన వారు అవినీతి రాజ్యానికి అధిపతులుగా మారుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని 5వేల టన్నుల రేషన్ బియ్యం ప్రతి నెల కాకినాడ నుంచి చెన్నై రాష్ట్రంలో ఎగమోరు పోర్టులకు తరలుతున్నట్లు సమాచారం. ఆయా రేషన్ దుకాణాల పరిధిలోని అర్హులైన పేదలకు డీలర్లు బియ్యాన్ని అందించాలి. ఒక్కక్కరికి ఐదు కేజీల చొప్పున ఆయా కుటుంబాల్లో ఉండే సభ్యుల ఆధారంగా 20 నుంచి 25 కేజీల బియ్యాన్ని ఉచితంగా అందించాలి. అయితే కొంత మంది డీలర్లు ఆయా ప్రాంతాల్లోని లబ్ధిదారులకు బియ్యానికి బదులు కేజీకి రూ.10లు వంతున చెల్లిస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. అలా డీలర్ల వద్ద నిల్వ చేసిన అక్రమ బియ్యాన్ని ఆటోల ద్వారా ఏ రోజుకు ఆ రోజు మిల్లులకు, గోడౌన్స్‌కు తరలిస్తున్నారు. అక్కడ నుంచి మినీ లారీల ద్వారా మరో ప్రాంతానికి మార్పులు చేస్తున్నారు. ఇలా దశల వారీగా జిల్లా నుంచి 5వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని నెల నెల కాకినాడ పోర్టుకు, ఎగ్మోరు పోర్టుకు తరలిస్తున్నారన్న సమాచారం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేసి నిజమైన పేదలకు రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నులిపురుగుల నివారణే లక్ష్యం



**సింగరాయకొండ, ఆగస్టు 12, ప్రభాతవార్త**
జాతీయ నులి పురుగులు నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆల్బెండోజోలు మాత్రలు అందిస్తుందని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా వేసుకోవాలని ఇంచార్జ్ఎంపీడీఓ జి.వి కృష్ణారావు చెప్పారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగామంగళవారం మండలం లోని పాత సింగరాయకొండ గ్రామం లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీవీ కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతు ప్రతి విద్యార్థి పరిసరాల పరిశుభ్రత తో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారానులిపురుగులు నివారించవచ్చునని, దీనికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషిఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వంశీ మాట్లాడుతు నులిపురుగులు ద్వారా రక్త హీనత, ఆకలి మందగించడం, బరువు తగ్గడం సమస్యలు వస్తాయని చెప్పారు. ప్రతి విద్యార్థి ఆటలు ముగిసిన తర్వాత, మల విసర్జన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. పద్మజ, ఆరోగ్య విస్తరణాధికారి సి.హెచ్.వి. కళ్యాణి, పీహెచ్ఎన్, పంచాయతీ కార్యదర్శి పి.శారద, విద్యా మరియు సంక్షేమ సహాయకులు, మహిళా పోలీసు, ఏఎన్ఎం, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో మోటార్‌సైకిళ్ల వేలం

**సింగరాయకొండ, ఆగస్టు 12,ప్రభాతవార్త**
సింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌లో నిర్వీర్యస్థితిలో ఉన్న మోటర్ సైకిళ్ళు ను వేలం నిర్వహించనున్నట్లు ఎస్.ఐ బి. మహేంద్ర మంగళవారం ఒ ప్రకటన లో తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వీర్య స్థితిలో ఉన్న 48 మోటార్‌సైకిళ్లను వేలం ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. మండల కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు ఈ వేలం పాట జరగనుందని అన్నారు. ఆసక్తి గల వారు సదరు వేలంలో పాల్గొనవచ్చని సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## స్వాతంత్ర్య వేడుకలకు సమాయత్తం అవుతున్న ఏ.కే.యూ. ప్రాంగణం

### - ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో క్యాంపస్ ర్యాలీ ఏర్పాటు




**ఒంగోలు - ప్రభాతవార్త**
ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా ఈ నెల 15వ తేదీ శుక్రవారం నిర్వహించ నున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమం కోసం స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సమాయత్తం అవుతోంది. ఇందులో భాగంగా స్థానిక ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబుల సూచనల మేరకు మంగళ వారం ఏ.కే.యూ.ప్రాంగణంలో పిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి ఆధ్వర్యంలో క్యాంపస్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. విద్యార్థులు, సిబ్బంది జాతీయ జెండాలను చేత పట్టుకొని స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భారత మాతాకీ జై అంటూ నినదిస్తూ ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో కలియ తిరిగారు. ఈ సందర్భంగా ఏ.కే.యూ. కళాశాల పిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలామణి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్రోద్యమ కాలంలో ఎందరో త్యాగ ధనులు అశువులు బాశారని, వారి కృషి ఫలితమే ఈనాడు అఖండ భారతావనిలో ప్రజలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యలతో జీవిస్తున్నారని అన్నారు. నేటి యువతరం కూడా భారతావనిలో అభివృద్ధి, సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ఆగస్టు15వ తేదీన ఆంధ్రకేసరి యూనివర్సిటీ ప్రాంగణం నందు జరిగే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తోబాటు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ ఏ. భారతీ దేవి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్‌కుమార్, కెమిస్ట్రీ,, అక్వా కల్చర్, మేనేజ్మెంట్, కంప్యూటర్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంటూరు నగర మేయర్‌ను కలిసిన సర్పంచ్ బ్రహ్మారెడ్డి



**హనుమంతునిపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త**
గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ కోవెలపూడి రవీంద్రబాబును హనుమంతునిపాడు మండలం దొడ్డిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రజల సమస్యల మీద వెళ్లిన సర్పంచ్ బ్రహ్మారెడ్డికి సమస్య తీర్చడంలో సహాయం చేసినందుకు మేయర్ రవీంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. వీరి వెంట అన్నపురెడ్డి జనార్ధనరెడ్డి పాల్గొన్నారు.

## కటకానిపల్లి, చింతలగ్రహారంలో పొలం పిలుస్తోంది



**పెద్దదోర్నాల, ఆగస్టు 12, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల మండలంలోని చింతల అగ్రహారం, కటకానిపల్లి గ్రామాలలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ.వెంకట రమణ పాల్గొని రైతులకు పత్తి పంటపై సాగు విధానం ఎరువుల యాజమాన్యం, జీవన ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని వ్యవసాయశాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలైన ఈ పంట డిజిటల్ సర్వే, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యాంత్రీకరణ పథకాల గురించి తెలియజేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయం గురించి ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏ రాజేంద్ర ప్రసాద్, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, ఆదెయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగు పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



**కొనకనమిట్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త**
ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన కంది, మినుము, మిరప పంటల్లో మెలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి కే.ప్రకాష్‌రావు అన్నారు. కొనకనమిట్లలో జిల్లా వనరుల కేంద్రం ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 కింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వ్యవసాయశాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా మొదలైన అంశాల గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఎ.శైలజ మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఎరువులు యాజమాన్యం, కంది, మినుము, మిరప పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కోత వరకు చేపట్టాల్సిన మెలైన యాజమాన్య పద్ధతులు జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విక్రమ్, ఏఈఓ రవిశంకర్, వీపీఏ నవీన్, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమం



**పెద్దదోర్నాల, ఆగస్టు 12, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాల వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యాంప్రసన్న తాలుకి చేతుల మీదుగా పదవతరగతి విద్యార్థినికి నులి పురుగుల నివారణ టాబ్లెట్ ఆల్బెండజోల్ మింగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ఏఎన్ఎం నాగలక్ష్మి, వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు పాఠశాల విద్యార్థులందరికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 736 మంది విద్యార్థులకు నులి పురుగుల నివారణ టాబ్లెట్లు మింగించారు.

# రోటరీ ఆధ్వర్యంలో 456వ రక్తదానం




**అద్దంకి ,ఆగష్టు 11, ప్రభాతవార్త**
రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీ సింగరకొండ నివాసి, మల్లవరపు భవాని (20)కి అత్యవసరముగా బీ పాజిటివ్ రక్తం ఎక్కించవలసినదిగా వైద్యులు సూచించారు. భవాని కుటుంబసభ్యులు రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ చుండూరి మురళీ సుధాకర రావుని సంప్రదించగా, నాగులపాడు రోడ్డులో నివాస ముంటున్న వేముల జయరాం (34)ని ప్రోత్సహించి రక్తదానం చేయించారు. మురళీ సుధాకరరావు ప్రోత్సహించిన 456వ రక్తదానం. ఈ కార్యక్రమంలో రోటరీఅధ్యక్షులు బాచిన శివ ధర పూర్ణ చంద్రరావు, మాజీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య పాల్గొన్నారు. మురళీ సుధాకరరావుని, రక్త దాత జయరాంని రోటరీ అధ్యక్షులు పూర్ణచంద్రరావు అభినందించారు.

# యువత మాదక ద్రవ్యాలకు బానిస కాకూడదు




**అద్దంకి , ఆగష్టు 12 ,ప్రభాతవార్త**
యువత మాదకద్రవ్యాలకు బానిస కాకూడదని, మాదకద్రవ్యాలకు బానిసలు అయితే తమ అమూల్యమైన జీవితం చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన, మాదకద్రవ్యాలు నిర్మలన క్షేత్రస్థాయి లో ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు పనిచేయాల్సిన అవసరం ఉందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బివి సాగర్ పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని, ఐ.ఈ సి అవగాహన కార్యక్రమంను హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి ఐ, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా వైద్యారోగ్యశాఖ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం (దిషా) ఆధ్వర్యంలో అద్దంకిలోని గోవిందా అంబికా పరమేశ్వరి జూనియర్ కాలేజ్, రాయల్ కాలేజ్ కాలేజ్‌లలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. బివి సాగర్ మాట్లాడుతూ యువత సమాజ అభ్యున్నతకు, సమాజం ఉన్నతి కోసం, నిరంతరం కృషి చేయాలని బాధ్యత ఉందని, తల్లిదండ్రులు మీ ఉజ్వల భవిష్యత్తు కోసం ఎంతో నిరంతరం శ్రమించి, వారు మీ పట్ల ఎన్నో ఆశయాలు ఆశలు కలిగి ఉంటారని, సమాజంలో తల్లిదండ్రులకు మంచిగౌరవం కలిగే విధంగా మీరు జీవించాలన్నారు. మీరు చెడు అలవాట్లకు బానిసలు అయితే మీ తల్లిదండ్రులు ఎంతో ఆవేదన గురవుతారని, చిన్న వయసులో చాలామంది యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులై తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయం, అంతేకాకుండా యువత విచ్చలవిడి మాదకద్రవ్యాలకు బానిసలై విచక్షణ కోల్పోయి విచ్చలవిడి శృంగారంలో పాల్గొని హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులుగా మారుతున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయం. నేటి యువత ఇటువంటి రుగ్మతలకు గురికాకుండా మంచి జీవితాన్ని జీవించాలని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌లు బి.శ్రీనివాసరావు, జి శ్రీనివాసరావు, హెల్ప్ టి ఐ అద్దంకి టీ దుర్గాభవాని, టి.లక్ష్మి, తేజస్విని, పి ఈ లు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో

## విమాన కలశ పునఃప్రతిష్ఠ కార్యక్రమం

**అద్దంకి ,ఆగష్టు 12, ప్రభాతవార్త**
మండలంలోని సింగరకొండపై వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానం లో 14తేదిన విమాన కలశ పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఉదయం 11:45 నిమిషాలకు నిర్వహిస్తారని, అందులో భాగంగా మంగళవారం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమం జరుగనని, బుధవారం ఉదయం విమాన కలశమునకు వాస్తు శుద్ధి, అధి వాసములుహోమములు, సాయంత్రం నవగ్రహమకం సైనాధివాసం, మహా శాంతి హోమం, మూడో రోజు 14తేదిన విమాన కలశప్రతిష్ట అనంతరం పూర్ణాహుతి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ప్రధానఅర్చకులు భాగవతుల నృసింహాచార్యులు , అరుణాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమములు అన్నియు అద్దంకి వాస్తవ్యులు కోనేటి అనిల్ తండ్రి ఆదినారాయణ ఆర్థిక సహకారంతో జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ కార్య నిర్వహణాధికారి, దేవస్థాన చైర్మన్ గుంజిశ్రీనివాసరావు, ధర్మకర్తల మండలిపర్యవేక్షణలో నిర్వహిస్తారని తెలిపారు.

## జనతాపార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



**అద్దంకి ,ఆగష్టు 12, ప్రభాతవార్త**
ఆగష్ట్ 15 స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలలో చైతన్యం కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలి మంగళవారం అద్దంకి పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత భారతదేశఅభివృద్ధి, ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేయడం వంటివి, ప్రజలలో అవగాహన కల్పించడం అన్నారు. ఈ ర్యాలీ అద్దంకి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుండి భవానిసెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, గాంధిబొమ్మ సెంటర్, పొట్టిశ్రీరాములు విగ్రహం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు కొండముది బంగారుబాబు, జిల్లా ప్రధానకార్యదర్శి పరుచూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. హర్ ఘర్ తిరంగా కన్వీనర్ జాగర్లమూడి యలమందరావు, జువ్విరాము యాదవ్, అద్దంకి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు విరాట్, రూరల్ బిజెపి అధ్యక్షులు ఈదా శ్రీనివాసరెడ్డి, మంగమూరి సురేష్, కొండ్రగుంట శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈదా అంజిరెడ్డి ఘనంగా 16వ వర్ధంతి





**అద్దంకి ,ఆగష్టు 12,ప్రభాతవార్త**
మణికేశ్వరం మాజీ సర్పంచ్, అద్దంకి మండలపరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, ఈదా అంజిరెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడు మాజీ సర్పంచ్, బాపట్ల జిల్లా వైసిపి రైతు విభాగ అధ్యక్షులు ఈదా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అంజిరెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి చిత్రపటానికి పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామస్థులు అందరికీ భోజనాలను ఏర్పాటు చేశారు.

# పిల్లల్లో నులిపురుగులను నిర్మూలిద్దాం

### - ఎంఈఓ గుర్రం పెద్దిరాజు



**హనుమంతునిపాడు, ఆగష్టు 12, ప్రభాతవార్త**
చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే నులిపురుగులను నిర్మూలించడం ముఖ్యమని మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు అన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కేజీబీవీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంజమ్మ అధ్యక్షతన విద్యార్థినులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గుర్రం పెద్దిరాజు పాల్గొని మాట్లాడుతూ అపరిశుభ్రతతో భోజనం చేయడం వల్ల క్రిములు శరీరంలోకి వెళ్లి నులిపురుగులు తయారై అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతాయని తెలిపారు. 1-19 ఏళ్లలోపు వారందరికి విధిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. ముందుగా పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు న్యాయమైన విద్య అందించాలని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం అందించే సౌకర్యాలతో విద్యార్థులు భాగా చదివి ఉన్నత ర్యాంకులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కేవీ చెన్నయ్య, సచివాలయం ఏఎన్ఎం భాగ్యమ్మ, పాఠశాల ఏఎన్ఎం జయమ్మ, ఆశా కార్యకర్త చిన్నమ్మి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కషాయాన్ని పంట దశకు ముందుగా తయారు చేసుకోవాలి - శిరీష






**సంతమాగులూరు ,ఆగష్టు 12, ప్రభాతవార్త**
కషాయాన్ని పంట దశకు ముందుగా తయారు చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ శిరీష అన్నారు. మంగళవారం సంతమాగులూరు మండలంలోని కుందూరు గ్రామంలో రైతులకు కషాయంతయారీపై శిక్షణఇచ్చారు. బ్రహ్మాస్త్రాన్ని ఐదుజాతుల ఆకులతో తయారు చేసుకోవాలన్నారు. పంట పొలాల్లో పిచికారి చేయడం వల్ల కాయకాండము తులచు పురుగుల నివారణకు పని చేస్తుందన్నారు. సిబ్బంది వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్వారీలలోనే తెల్లారిపోతున్న కూలీల బతుకులు

### - వెంకట సాయి కంకర క్వారీలో ఒకరు మృతి

### - కనీస నిబంధనలు మచ్చుకైనా కనిపించవు





**బల్లికురవ, ఆగష్టు 12, ప్రభాతవార్త**
పొట్ట చేత పట్టుకుని ఆకలి కేకలను జయించాలని కంకర క్వారీలు, గ్రానైట్ క్వారీలలో ఉపాధిని వెతుక్కుంటూ వస్తున్న వసల కూలీల బతుకులు క్వారీలలోనే తెల్లారి పోతున్నాయి. ఆగష్టు నెల తొలి ఆదివారం తెల్లవారుతుండగా స్థానిక సత్య కృష్ణ గ్రానైట్ క్వారీలో ఆరుగురు వలస కూలీల బతుకులు తెల్లారిపోయాయి. ఇంతటి ఘోర ప్రమాదం జరిగి వారం గడిచిందో లేదో స్థానిక సనకొండ సమీపంలోని వెంకట సాయి కంకర క్వారీలో మరో వలస కూలీ బతుకు తెల్లరిపోయింది. ఈ అభాగ్యుడు కూడా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వాడే కావటం విశేషం. బల్లికురవ ఎస్సై నాగరాజు కథనం ప్రకారం ఒరిస్సా రాష్ట్రం మదిలిపదర్ గ్రామానికి చెందిన సాధు రామ్ కశ్యప్(32) స్థానిక వెంకట సాయి కంకర క్వారీలో పని చేస్తున్నాడు. క్వారీ ఎగువ భాగంలో జాకీ పట్టే క్రమంలో జారి రాళ్లపై కిందపడి దుర్మరణం చెందాడు. మృతుడు అవివాహితుడు. వీఆర్వో ముసలయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్టూరు వైద్యశాలకు తరలించారు.

**వలస కూలీలు అంటే అంత అలుసా :**
వరుస ప్రమాదాలతో వలస కూలీలు బెదిరిపోతున్నారు. గ్రానైట్ వారి యాజమాన్యాలు, కంకర క్వారీల యాజమాన్యాలు కనీస ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అమాయకుల ఉసురుతీస్తున్నారు. మండలంలోని సనకొండ ప్రాంతం అద్దంకి మండలంలోని ధర్మవరం, రామాంజనేయపురం, ఏల్చూరు, గురిజేపల్లి తదితర ప్రాంతాల్లో కంకర క్వారీలు కొనసాగుతున్నాయి. గ్రానైట్ క్వారీల నిర్వాహకుల కంటే తామేం తక్కువ తినలేదంటూ వలస కూలీల పట్ల అంతకంటే ఎక్కువ నిర్లక్ష్యం ధోరణి ప్రదర్శిస్తుంటారు. తమకు అవసరమైన సందర్భాలలో మాత్రమే పేలుళ్లు జరుపుతారు. కనీసం పేలుడు పదార్థాలు నిల్వ చేసే మ్యాగజైన్లు క్వారీలలో లేవంటే, యాజమాన్యం నిర్లక్ష్యానికి అధికారుల సహకారం ఎంత తోడ్పడుతుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. పరాయి రాష్ట్రం వారే కదా పోతే పోనీ ప్రాణాలు, ప్రమాదాలు జరిగితే కదా కాసులు గలగలలాడేది, ఇది అధికార యంత్రాంగం వరుస. ఎన్ని ప్రమాదాలైనా జరగని, ఆ వైపు కన్నెత్తి కూడా చూడరు. ప్రమాదాలు జరిగిన మరుసటి రోజు ఒక్కక్కరుగా వస్తుంటారు. మా సంగతి ఏంది అంటూ, ఇది పొట్ట చేత పట్టుకుని వచ్చిన కూలీల మరణాలకు అధికారులు కట్టే ఖరీదు. కనీస ప్రమాణాలు పాటించాలని కఠిన తరమైన ఆదేశాలు ఇచ్చే అధికారులు కరువయ్యారు. కంకర క్వారీలలో పేలుళ్లు జరిపిన సందర్భాలలో చాలా భాగం నెర్రెలు కొడుతుంది. ఇవి గమనించకుండా జాకీల పట్టేందుకు కంకర క్వారీలలోని కూలీలు పైకి ఎగబాకి జాకీలు పట్టే క్రమంలో కాలు పెట్టిన రాయి అమాంతం ఊడిపోతుంది. పట్టు తప్పిన కూలి 50 అడుగుల ఎత్తు నుండి కింద ఉన్న రాళ్లపై పడిపోతాడు. అదృష్టం ఉంటే బ్రతుకుతాడు, లేదంటే పరలోక యాత్ర పరి సమాప్తం. ఇలా ఉంటుంది కంకర క్వారీల యాజమాన్య తీరు. అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడనంతవరకు అమాయకుల ప్రాణాలకు ఖరీదు కడుతూ, పోస్టుమార్టం చేసిన బాడీలను వారి సొంత ప్రాంతాలకు తరలించాల్సిందే. ఇది శాస్త్ర సాంకేతిక రంగాలలో నిత్య నూతన వరవడితో, ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రానైట్, గనులు, కంకర క్వారీలు ఉన్న ప్రాంతాలలో పరిస్థితి.

# కరణంను కలిసిన పలువురు ప్రజా ప్రతినిధులు



**బల్లికురవ, ఆగష్టు 12, ప్రభాతవార్త**
ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు, చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తిని ఢిల్లీలోని ఆయన నివాస గృహంలో సోమవారం రాత్రి పలువురుప్రజాప్రతినిధులు, పార్లమెంటు సభ్యులు మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ లింగయ్య యాదవ్ తదితరులు కలిశారు.

# నులి పురుగుల నివారణకు మాత్రలు పంపిణీ



**మార్టూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త**
జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కోలలపూడి హైస్కూల్ నందు విద్యార్థుల కు మందులు నోటిలో వేశారు. 175 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రుల ఆరోగ్యసిబ్బంది నోటిలో వేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి వైద్యులు డేల్ఫిన్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు గురువారం ఇచ్చే ఐరన్ బిళ్ళలు వలన ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు రవి, వైద్య సిబ్బంది మౌనిక, భవాని, ఆశా సిబ్బంది, గాయత్రి, రాజ్యలక్ష్మి, చిన్నమ్మాయి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలి




**సంతనూతలపాడు, ఆగష్టు 12, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలంలోని పి.గుడిపాడు కామేపల్లి వారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు మండల వ్యవసాయాధికారిణి పి.పావని మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం పంటలు సాగు చేసిన రైతులందరూ రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకుంటేనే వ్యవసాయశాఖలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారని తెలియజేశారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద నువ్వుల పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించిన రైతులు అదే పంటపై ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వం వారు ఖరీఫ్ 2025 కి సంబంధించిన పంటలకి ఇన్సూరెన్స్ చెల్లించాల్సిన తుది గడువు జులై 31వ తేదీ నుండి ఆగష్టు 14వ తేదీకి పొడిగించడం జరిగిందని, కావున ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు తప్పనిసరిగా తాము సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం కామన్ సర్వీసెస్ సెంటర్‌లో చెల్లించుకోవాలన్నారు. సంతనూతలపాడు మండలానికి సంబంధించి అన్నదాత సుఖీభవ పథకం కింద 6101 మంది రైతులకు 3,05,05,000 ప్రభుత్వం వారు జమ చేయడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగి ఉండి ఇంకా అన్నదాత సుఖీభవకు సంబంధించిన నగదు రైతుల ఖాతాల్లో జమ కాకుండా ఉన్నట్లయితే ఆ రైతులు మీ గ్రామాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్.వెంకటరావు, కేవీ సుబ్బారెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు శృతి, దివ్య, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

7_7.qxd 8/12/2025 11:36 PM Page 1



# ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ద్వారా

## ఉపాధి కోల్పోనున్న ఆటో కార్మికులు

### - సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి సుబ్బారావు




**సంతనూతలపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త**
మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం అమలుతో ఆటో కార్మికులు ఆదాయం కోల్పోతారని వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు ప్రభుత్వాన్ని ఈ మేరకు డిమాండ్ చేశారు. సంతనూతలపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం మంగళవారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కారణంగా ఆటో కార్మికులకు బాడుగలు తగ్గి కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని, వాపోయారు. పిల్లలను చదివించుకోలేరని, ఆటో ఫైనాన్స్ కూడా చెల్లించుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి రూ.25వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కే.ప్రసాద్, పి.శ్రీను, ఆటో కార్మిక సంఘం నాయకులు షేక్ రహంతుల్లా, బసవయ్య, సుబ్బారావు, యు.రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## 9 మంది బాధితులకు సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 9 మంది బాధితులకు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ఈ మేరకు మూడు లక్షల 38 వేల 665 రూపాయలు సీఎం రిలీఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల రూరల్ టీడీపీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, ప్రధాన కార్యదర్శి ఇస్తర్ల ఏడుకొండలు, టీడీపీ నాయకులు మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, దావులూరి అనిల్ కుమార్, గోగినేని రాజా,మన్నం శేషయ్య, కరిచేటి వెంకటేశ్వర్లు, గోగినేని రాజా, వేల్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అడవిపాలెంలో ఉపాధి హామీ పనుల అవకతవకలపై విచారణ

### - చనిపోయిన వారికి మస్టర్లు వేసినట్లు ఆరోపణలు



**సంతమాగులూరు (కాకతీయ)ఆగష్టు 13,ప్రభాతవార్త**
మహాత్మాగాంధీ జాతీయఉపాధి హామీ పథకం అమలులో అవినీతికి పాల్పడ్డారని అడవిపాలెం గ్రామంలోని ప్రజలు సెంట్రల్ పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు బాపట్ల జిల్లా డ్వామా పీడీ కార్యాలయం నుంచి అధికారులు మంగళవారం గ్రామంలోవిచారించారు. స్థానిక పంచాయతీ ఆఫీసులో సర్పంచ్ దిండు హనుమంతరావు,కార్యదర్శి రమేష్ నాయక్,డీసీ ప్రెసిడెంట్ కామాను శ్రీనివాసరావు,గ్రామపెద్దలతో కలిసి విచారణ చేపట్టారు.గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల అభిప్రాయాలను సేకరించారు.ఫిర్యాదుదారుల తోనూ మాట్లాడారు. వివరాలను నమోదు చేసి, నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. వారి ఆదేశాలు మేరకు బాధ్యులపై చర్యలుతీసుకుంటామని తెలిపారు. ఈ విచారణలో సంతమాగులూరు ఏపీఓ నాయక్ క్షేత్ర సహాయకులు పిర్యాదు దారులు ఉపాది హామీ కూలీలు పాల్గొన్నారు.

# కొడేపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**మార్కాపురం రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త**
మార్కాపురం మండలంలోని కొండేపల్లి, శివరాంపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అదికారిణి బుజ్జి భాయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ బుజ్జి బాయ్ మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసి గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు కలిసి ఈ పంట నమోదు ప్రక్రియ చేయించుకోవాలని తెలిపారు. ఈ పంట నమోదు చేసినచో వరద ప్రకృతి వైపరీత్యాల వలన కలిగేటటువంటి పంట నష్టపరిహారము మరియు వేసినటువంటి పంటను మద్దతు ధరకు అమ్ముకోవడానికి, పంట భీమా వర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా కౌలుకు వేసుకునేటటువంటి ప్రతి కౌలు రైతు కూడా ఈ పంట నమోదు చేయించుకోవాల్సినా. వరి రూ.860లు, కంది రూ.430, ఎండుమిరప రూ.4500, మినుములు రూ.205 ఎకరానికి ప్రమియం మన సిఎస్సి సెంటర్లో నమోదు చేయించుకోవాలని, పంటల భీమా రెండు రోజుల్లో ముగియనున్నది కావున గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర సోయింగ్ సర్టిఫికేట్ తీసుకొని ఇన్సూరెన్స్ కట్టవలెనని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ఎన్పీసిఐ ఇన్ యాక్టివ్ మరియు లింకు కాని రైతులు వారి యొక్క రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఎన్పీసిఐ లింకు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా ఈ పంట నమోదు ప్రక్రియలో మార్కాపురం ఏఓ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి రమేష్, ఏఈఏ ఈశ్వర్‌రెడ్డి, నిదరం పల్లి విఏఏ రాజశేఖర్‌రెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలి




**గిద్దలూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**
ప్రభుత్వం ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి ఆవులయ్య అన్నారు. గిద్దలూరు పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆటో వర్కర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రవేశపెట్టడంతో ఆటో కార్మికుల ఉపాధిపై ప్రభావం పడుతుందని ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలని ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం ద్వారా రూ.25వేలు ఇవ్వాలని, ఆటో కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటోలు కొనుక్కునేందుకు ప్రభుత్వమే బ్యాంకుల నుండి రుణాలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గిద్దలూరు తహశీల్దార్ ఎం అంజనేయులురెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కె రఫి, కె.హుస్సేన్, నాగేశ్వరరావు, నరేంద్ర, రాజేష్, ఎస్‌కె రహిమ్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఈ పంట నమోదును చేయించుకోవాలి

### - ఏఓ విజయభాస్కర్ రెడ్డి



**గిద్దలూరు, ఆగస్టు 12 ,ప్రభాతవార్త**
రైతులు 2025-26 ఖరీఫ్ కు సంబంధించి ఈ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అంబవరం, వెంగళరెడ్డిపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేసుకోవడం వలన అతివృష్టి మరియు అనావృష్టి వల్ల నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం, పంటల భీమా, మద్దతు ధర మరియు సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ సహాయాలు అందాలంటే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకొని ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఆయా గ్రామాల్లోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం



**పెద్దారవీడు, ఆగస్టు 12 ,ప్రభాతవార్త**
పెద్దారవీడు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఉదయం 10గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని పెద్దారవీడు ఎంపిపి బెజవాడ పెద్ద గురవయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి గురవయ్య మాట్లాడుతూ బుధవారం ఆగస్టు 13న పెద్దారవీడు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి బెజవాడ పెద్ద గురవయ్య అధ్యక్షతన ఉదయం 10గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగునని మండలంలోని జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొనాలని కోరారు.

# మార్కాపురం పట్టణంలో పెరిగిన శునకాల దాడులు

### - స్పందించని మున్సిపల్ అధికారులు - భయపడుతున్న పాదచారులు



**మార్కాపురం రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త**
పట్టణంలోని శివాజీ నగర్ నాల్గవ లైన్‌లో కుక్కల బెడద అధికంగా ఉంది. ఈ రహదారి గుండా సాయిబాబా గుడి మీదుగా కమలా కళాశాల, నారాయణ స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్, వాసవీ హైస్కూల్, వికాస్ హైస్కూల్‌లకు వెళ్లే విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ పరిసరాలలో కుక్కల బెడద విద్యార్థులను వెంటాడుతుంది. నిత్యం ఎవరో ఒకరు కుక్క కాటుకు గురి అవుతున్నారు. సోమవారం ఓ విద్యార్థిపై కుక్కలు ప్రతాపం చూపాయని స్థానికులు తెలిపారు. కుక్కల బెడద గురించి మున్సిపల్ అధికారులకు ఎన్ని పర్యాయాలు విన్నవించినా ఆ ప్రేమ ఏమిటో తెలియడం లేదు కుక్కలను పట్టే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎవరైనా కుక్కల విషయంలో మున్సిపల్ శాఖ సిబ్బందికి తెలియపరిస్తే ఊళ్ళో పెళ్లికి కుక్కల హడావుడి ఏంది అన్నట్లుగా చూస్తున్నారని పలువురు ఆరోపించడం గమనార్హం. వరుసగా రెండు రోజులు ఈ వీధిలో కార్యక్రమం నిర్వహిస్తే కుక్కలను పట్టవచ్చు, కుక్కల పట్టివేత అనే ప్రకటన ఇచ్చి బిల్లు చేసుకుంటున్నారని బయట గుసగుసలు వినిపిస్తున్నాయి. దయచేసి శివాజీ నగర్ నాల్గవ లైన్‌లో వీధి కుక్కలు పట్టే కార్యక్రమం చేపట్టాలని విద్యార్థులను వాటి భారీ నుంచి రక్షించాలని కోరుతున్నారు.

## 23న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి : దేవేండ్ల శ్రీనివాస్



**త్రిపురాతకం, ఆగస్టు 12, ప్రభాతవార్త**
ఈనెల 23న ఒంగోలు నగరంలో జరుగు సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల భారీ ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి బాణాలరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర సభలకు సంబంధించిన సన్నాహాలు ఇప్పటికే మొదలయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ రాజా, కామ్రేడ్ నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య, కామ్రేడ్ కెవివి నాగేశ్వరరావు పాల్గొనున్నట్లు తెలిపారు. సినీ దర్శకులు, సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్, గోరేటి వెంకన్న, నల్లపూసలు, దర్శకులు బాబ్జి పాల్గొననున్నట్లు తెలిపారు. వీరితోపాటు అనేక మంది కళాకారులు, ప్రజా నాట్యమండలి సభ్యులు పాల్గొంటారని తెలిపారు. 20వ తేదీ నుండే రాష్ట్ర మహాసభలు జరుగుతాయని 23వ తేదీ వరకు జరిగే భారీ ర్యాలీ, భారీ బహిరంగ సభలో ప్రతి గ్రామం నుండి వేలాదిగా తరలి వచ్చి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాసరిమల్లిఖార్జున, సీనియర్ నాయకులు వైటి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## పంటల భీమాకు దరఖాస్తు చేసుకోవడానికి 14తో ముగియనున్న గడువు

### - ఏవో జి శివగంగ ప్రసాద్



**అర్ధవీడు, ఆగస్టు 12, ప్రభాతవార్త**
రైతులు తమ పంటలకు భీమా కొరకు దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 14వ తేదీతో గడువు ముగియనున్నట్లు మండల వ్యవసాయ అధికారి జి శివగంగ ప్రసాదు తెలిపారు. మండలంలోని పెద్ద కందుకూరు మరియు అయ్యవారిపల్లి గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయశాఖ అధికారి జి శివగంగ ప్రసాదు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో శివగంగ ప్రసాదు మాట్లాడుతూ పిఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ ఎవరికైతే డబ్బులు పడలేదో సంబంధించనటువంటి రైతులు గ్రీవెన్స్ పెట్టుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో రైతులు సాగుచేసిన టమోట పంటను పరిశీలించి పండాకు తెగులు సస్యరక్షణలో భాగంగా కాపర్ ఆక్సిక్లోరైడ్ అనే తెగులు మందును ఒక లీటర్ నీటికి మూడు గ్రాములు కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు.అదేవిధంగా ఆముదం పంటలో ఆశించినటువంటి కాయతొలుచు పురుగు నివారణకుగాను ప్రొఫినోపాస్ 1మి.లీకు నీటిని కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ శేషగిరి మాట్లాడుతూ ఉద్యానవనశాఖలో ఉన్నటువంటి వివిధ పథకాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యానవన సహాయ అధికారి రంగనాయకులు మరియు వెటర్నరీ అసిస్టెంట్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు పంపిణీ



**రాచర్ల, ఆగస్టు 12 ,ప్రభాతవార్త**
మండలంలోని అనుములవీడు పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ భాను కుమార్‌రెడ్డి,డాక్టర్ రమేష్‌లు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళవారం నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల గురించి అవగాహన కల్పించారు. నులి పురుగులు సోకిన పిల్లలు రక్తహీనత లోపం, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం లాంటి ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని వాటి నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని అన్నారు. ఈ మాత్రలు ఉచితంగా అందివ్వడం జరుగుతుందని విద్యార్థులు తప్పకుండా వాడాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి పనికి ముందు, తర్వాత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల కళ్లల్లో ఆనందం

### - రైతుల భారీ ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం అమలు చేసిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతన్నల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ప్రకటించిన సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గిద్దలూరు పట్టణంలోని ఒంగోలు రోడ్డు కొత్తపట్నం ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద నుండి కుమ్మరాంకట్ట వరకు నియోజకవర్గంలోని రైతులు ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఎంతోమంది రైతులకు మేలు జరుగుతుందని అన్ని పంటలకు గిట్టుబాటు ధర లభిస్తుందని స్వచ్ఛంధంగా రైతులు వందలాదిమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీ, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడిమెట్ట వద్ద రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం




**రాచర్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త**
మండలంలోని గుడిమెట్ట రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం రైల్వే ట్రాక్ ప్రక్కన మంగళవారం లభ్యమైంది. మృతుడి వయసు 30నుండి 35సంవత్సరాలలోపు ఉంటుందని, మృతదేహాన్ని గుర్తించి విషయాన్ని స్థానిక ప్రజలకు తెలియజేశారు. గుంటూరు నుండి డోన్ వెళ్ళే ప్యాసింజర్ రైలు నుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెంది ఉంటాడని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## అమరవీరుడు ముత్తుముల రామకృష్ణారెడ్డికి ఘన నివాళి






**గిద్దలూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**
భారతీయ జనతాపార్టీ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టరన జెవి నారాయణ ఆధ్వర్యంలో రాచర్ల మండలం లోని కాల్వపల్లి గ్రామానికి చెందిన ముత్తుముల రామకృష్ణారెడ్డికి మంగళవారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజేపి నాయకులు జెవి నారాయణ మాట్లాడుతూ సుభేదార్ ఆర్మీలో 1995లో 52వ రెజిమెంట్‌లో లడఖ్‌లో పోరాడుతూ 245కిలో,148కిలో వద్ద దేశముకోసం పోరాడుతూ వీరమరణం పొందడం చాలా బాధాకరమని అన్నారు.వారి కుటుంబానికి బిజేపి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులుభవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ జిల్లామైనార్టీ అధ్యక్షులు షేక్‌ఖాదర్ వలిషఫి, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్,బిజేపి సీనియర్ నాయకులు మునగనూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**అమరవీరుడు సంజీవరెడ్డికి బిజేపి నాయకులు నివాళి :**
మండలంలోని కెవిస్ పల్లె గ్రామానికి చెందిన సంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి కుమారుడు సంజీవరెడ్డి ఆర్మీ జవానుగా బాధ్యతలు నిర్వహిస్తూ విధి నిర్వహణలో మంచు గడ్డల మధ్య చిక్కుకుని 58రోజుల తరువాత ఆయన ఆచూకీలో వీరమరణం చెందడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా కెవిస్‌పల్లెలోని సంజీవరెడ్డి సమాధి వద్ద వారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన బత్తుల శ్రీనివాసరెడ్డి



**హనుమంతునిపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త**
వైసీపీ స్టేట్ఐటీవింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో హనుమంతుని పాడు మండలం నల్లగండ్ల వైఎస్సార్‌సీపీ కన్వీనర్, సర్పంచ్ బత్తులశ్రీనివాసరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారంతాబేపల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి 2014 నుండి 2024 వరకు జరిగిన వరుస ఎన్నికల్లో నల్లగండ్లలో అందించిన మెజార్టీ గురించి సర్పంచ్‌గా చేస్తున్న అభివృద్ధిని, గ్రామస్తులు, కార్యకర్తలు అందిస్తున్న సహకారాన్ని వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి శ్రీనివాసరెడ్డిని అభినందించి భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయాలని అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి

### - హెల్మెట్ రక్షణ కవచంలా పని చేస్తుంది - ఎస్సై మాధవరావు



**హనుమంతునిపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త**
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎస్సై కే.మాధవరావు అన్నారు. కనిగిరి- వేములపాడు అడ్డరోడ్డు వద్ద విజిబుల్ పోల్ సింగ్లో భాగంగా మంగళవారం వాహన తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ రక్షణ కవచంగా పనిచేసి రోడ్డు ప్రమాదాల సందర్భంలో వ్యక్తుల ప్రాణాలను కాపాడుతుందని ఆయన చెప్పారు. రోడ్డు నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచన, సలహాలను అనుసరిస్తూ సురక్షిత ప్రయాణం చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని ఎస్సై వాహనదారులను, ప్రయాణికులను కోరారు.

## 7032 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ



**కొనకనమిట్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త**
జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కొనకనమిట్ల,గొట్లగట్టు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు,ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నత పాఠశాలలు, వెలుగొండ గురుకులం, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం వెరసి 7032 విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు మంగళవారం మింగించారు. మొత్తం 7232 మంది విద్యార్థులకు నులిపురుగులు నివారణ మాత్రలు మింగించాల్సి ఉందని వైద్యాధికారులు డాక్టర్ సురేఖ, డాక్టర్ నరేంద్ర కుమార్ తెలిపారు. మిగిలిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీ మింగించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు విజయ్ కుమార్‌రెడ్డి, ఎస్సీ బాలయ్య, హెచ్ఈఓ పీసీ నారాయణరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు ప్రతాప్‌ఱెడ్డి, జే.వెంకటేశ్వర్లు, ఆరోగ్యశాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారికట్ల, రేగడపల్లి పీఏసీఎస్ అధ్యక్షులుగా సానికొమ్ము, కనకంలు నియామకం




**కొనకనమిట్ల, ఆగస్టు 12, ప్రభాతవార్త**
మండలంలోని చిన్నారికట్ల, రేగడపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా నాగంపల్లి గ్రామస్తుడైన మాజీవైస్ ఎంపీపీ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మంగాపురానికి చెందిన టీడీపీ మాజీ మండల కన్వీనర్‌కనకం నరసింహారావులు ఎన్నికయ్యారు .వారి నియమకాలను అధికారికంగా ప్రకటించారు. తమకు సొసైటీ అధ్యక్షులుగా పదవులు ఇప్పించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన మండల పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు.

## కాశికుంట తాండ,మిల్లంపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**యర్రగొండపాలెం,12ప్రభాతవార్త**
యర్రగొండపాలెం మండంలోని కాశికుంట తాండ,మిల్లంపల్లె గ్రామలల్లో మంగవారం వ్యవసాయ అధికారులు పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వాహించారు.ఈ కార్యక్రమలో ముందుగా రైతులు గ్రామల్లో సాగుచేసిన పంటపోలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మండల వ్యవసాయదికారిణి కె.నీరజ మాట్లాడుతూ రైతులు వేసిన ప్రత్తి,మినుము పంటలను పరిశీలించడం జరిగిందని ఆమె అన్నారు.పత్తి,పంటలో తెల్లదోమ మొదలగు రసం పిల్చు పురుగుల ఉద్రితిని తెలుసుకోవాడానికి పసుపు రంగు,నీలపు రంగు జిగురు అట్టలు వాడాలని మరియు గులాబి రంగు పురుగులు రాకుండా లింగాకర్షణ బుట్టలు పెట్టి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్ ప్రమాణ స్వీకార స్థల పరిశీలన



**సింగరాయకొండ, ఆగస్టు 12,ప్రభాతవార్త**
కొండపి నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసేందుకు రాష్ట్ర మరిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మంగళవారం సింగరాయకొండ పట్టణాన్ని సందర్శించారు.జూనియర్ కాలేజీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉన్నందున జూనియర్ కాలేజీ ప్రాంగణమే అనువైనదని ఆయన నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ,లీగల్ సెల్ అధ్యక్షులు సనిపోయిన శ్రీనివాసులు,విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ అజీమ్, నాయకులు కూనపు రెడ్డి సుబ్బారావు,సంధాని,గిరి, ప్రసాద్ రావు,మాలకొండయ్య,తదితరులు పాల్గొన్నారు.

8_8.qxd 8/12/2025 11:36 PM Page 1



## వైభవంగా వల్లపు ప్రత్యూష - వెంకటేశ్వర్లు వివాహ రిసెప్షన్ వేడుక

### - వల్లపు కుటుంబంలో పండుగ వాతావరణం

### - నూతన దంపతులకు ఎమ్మెల్యే ఉగ్ర ఆశీర్వాదం





**కనిగిరి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలందరికి సుపరిచితుడైన రిటైర్డ్ కండక్టర్, కాంట్రాక్టర్ వల్లపు వెంకటేశ్వర్లు కుమారుడు వల్లపు శ్రీనివాసనాయక్, రాజ్యలక్ష్మి దంపతుల కుమార్తె వల్లపు ప్రత్యూష వెంకటేశ్వర్లు వివాహ రిసెప్షన్ వేడుక మంగళవారం కంభం రోడ్డులోని ఆవుల తిరుపతిరెడ్డికి కన్వెన్షన్ హాల్లో వైభవంగా జరిగింది. ఈ వివాహ రిసెప్షన్‌కు వల్లపు కుటుంబ సభ్యులు ఆత్మీయులు, స్నేహితులు, బంధు మిత్రులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, పట్టణప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వల్లపు వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు పులికొండ కృష్ణ మోహన్, రమాదేవి, భార్గవ్, సింధూరి- రామ్ చరణ్ నాయుడుతో పాటు గుజ్జుల సత్యనారాయణ-సుజాత, సత్యసాగర్ - సంధ్య, దీప్తి- బాలదుర్గ ధార్విక్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వల్లపు కృష్ణమూర్తి- జయ, సునయన, వల్లపు కేతన్ కృష్ణ నాయుడు కుటుంబ సభ్యులు హాజరై వధూవరుల భవిష్యత్తు శుభమయం కావాలని, దంపతులు నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో, సంతోషసమృద్ధులతో గృహస్థ జీవితాన్ని గడపాలని అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇతర రాజకీయ నాయకులు, ప్రముఖులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కనిగిరిలో 250 ట్రాక్టర్లతో అన్నదాత సుఖీభవ రైతు సంబర సభ

### - రైతుల సంక్షేమమే లక్ష్యం

### - ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి






**కనిగిరి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలో మంగళవారం అన్నదాత సుఖీభవ రైతు సంబర సభ ఘనంగా జరిగింది. పండుగ వాతావరణం లో 250 ట్రాక్టర్లతో నిర్వహించిన భారీ ర్యాలీలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడిపి ఆకర్షణీయంగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం లో 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,17.43 కోట్లు జమ చేశామని ఆయన తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలో 49,981 మంది రైతులకు రూ.83.96 కోట్లు మంజూరైనట్లు అందులో మొదటి విడతలోనే రూ.28.38 కోట్లు జమఅయ్యాయని వివరించారు. రైతులకు సబ్సిడీపై డ్రోన్లు, యంత్రాలు, పరికరాలు అందజేసి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. సీఎం చంద్రబాబు చేసిన మంచి పనికి రైతులు ఇంత భారీగా తరలి రావడం ఆనందంగా ఉంది. మనం అధికారంలోకి రావడం కార్యకర్తల సమైక్య కృషి ఫలితం. యువగళం సారథి నారా లోకేష్ వేసిన మార్గంలో ముందుకు సాగుతూ, రాబోయే రోజుల్లో కూడా కనిగిరిలో టీడీపీ జెండా ఎగరాలంటే ఇప్పటి నుంచే కష్టపడదాం అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అమరావతి గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన ట్రాక్టర్ ర్యాలీ, చర్చి సెంటర్, ఒంగోలు బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించి, చెక్ పోస్టు మీదుగా అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌కి చేరింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు, డీసీఎంఎస్ చైర్మన్ కాశిరెడ్డి, ఏడీఏ షేక్ జైనులాబ్దిన్, అగ్రికల్చర్ మార్కెట్ యార్డు పాలక వర్గ సభ్యులు, టీడీపీ నాయకులు వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సచివాలయ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.


## కనిగిరి సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన అద్దంకి రంగబాబుకు ఘన సన్మానం



**కనిగిరి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

కనిగిరి సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన అద్దంకి రంగబాబుకు మంగళవారం కాస్మోపాలిటన్ క్లబ్‌లో లాన్ టెన్నిస్ అసోసియేషన్ తరపున క్రీడాకారులందరూ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్‌షేక్‌అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ అద్దంకి రంగబాబు రైతు అభివృద్ధికి కృషి చేసి రైతులకు వ్యవసాయంలో వెన్నుముకగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లాన్‌టెన్నిస్ క్రీడాకారులు చిలకలశ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, విజయ్, మనోహర్‌రెడ్డి, గాయం రమణారెడ్డి, శేషు, రంగ, రవి, చిన్ని, వెన్న శ్రీనివాస్‌రెడ్డి, వెలుగూరిచంద్రశేఖర్, సురేష్, ప్రసాద్, నరసింహ, సూరసాని నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెనికల వారి నాగర్వమ్మ కొలుపుల్లో పాల్గొన్న దారపనేని



**పామూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో వెలసి ఉన్న నాగర్వమ్మ దేవస్థానంలో చెనికల వెంకటయ్య, పెద వెంగళ్ళు దంపతులు, కుమారులు వలపతి దంపతులు, కిరణ్ దంపతులు, రవి దంపతులు, శ్రీనివాసులు నాగర్వమ్మ కొలుపులను ఘనంగా నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పుకోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాలకొండయ్య, చినమాలకొండయ్య, మాధవ, మనోహ మల్లికార్జునరావు, నూతలపాటి వెంకటేశ్వర్లు, రాములు, లక్ష్మణ్, చెనికల రమణాచార్యులు, దారపనేని నరసింహారావులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. కొలుపులకు విచ్చేసిన బంధుమిత్రులకు, భక్తులకు చెనికల వెంకటయ్య కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికైన యారవ రమా శ్రీనివాసులు

### - శుభాకాంక్షలు తెలిపిన షంషూర్





**పామూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

పామూరు మండలంలో పార్టీ కష్ట కాలంలో చంద్రన్న వదిలిన బాణలా పామూరు మండలంలో ప్రతి కార్యకర్తకి నేను ఉన్నాను అనే భరోసా ఇచ్చి ధైర్యాన్ని నింపిన వ్యక్తి ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు అతి తక్కువ కాలంలోనే కార్యకర్తగా నాయకుడిగా ఎదిగి ఒక ఏఎంసీ చైర్మన్ పదవి బాధ్యతలు చేయబోతున్న యారవ రమా శ్రీనివాసులు దంపతులకు ఇదే నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పామూరు ముస్లిం టీడీపీ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త షేక్ షంషూర్.

## కనిగిరిలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**కనిగిరి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

కనిగిరిలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కార్యదర్శి తౌఫిక్, మండల కార్యదర్శి ఇఫ్రాజ్, పట్టణ కార్యదర్శి గురునాధ సురేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో జెండా ఆవిష్కరణ అనంతరం చెప్పుల బజార్, గార్లపేట రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ బాలికల పాఠశాలలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, సీపీఐ మండల కార్యదర్శి జీవీ రామారావు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పంటిటి మోహన్, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్, ఏఐటీయూసీ నాయకులు ఖాశిం, పీరా, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచవల్లి పూర్ణచంద్రరాజు, మీరావలి, ఏఐఎస్ఎఫ్ పట్టణ కో కన్వీనర్ జీవన్ బాబు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎన్ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డవలపర్స్ సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దారపనేని






**పామూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

రాజధాని అమరావతిలోని మందడం గ్రామంలో మంగళవారం నూతనంగా నర్రా నారాయణ స్థాపించిన ఎన్ఎన్ఆర్ రియల్ ఎస్టేట్ అండ్ డవలపర్స్ ప్రారంభోత్స వ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్రా నారాయణ దారపనేనికి దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ చిన్న నాటి, చిరకాల మిత్రులైన నర్రా నారాయణ కనిగిరి ప్రాంతానికి సుపరిచితుడని, నారాయణ వ్యాపార సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, నారాయణ ఇంకా ఎన్నో ఉన్నతశిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గల్లాశ్రీనివాసరావు, వంగా నాగిరెడ్డి, నూతంగి లక్ష్మీనారాయణ, బాల కాయల గోపాలరావు, కనిగిరి ఉదయగిరి ప్రాంతవాసులు, పలువురు రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, సన్నిహితులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నర్రా నారాయణకు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు.

## సెయింట్ ఆన్స్‌లో ముగిసిన రియల్ టైమ్ అప్లికేషన్స్‌పై వర్క్ షాపు



**వేటపాలెం, ఆగస్టు 12, ప్రభాతవార్త**

స్థాయి సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు రియల్ టైమ్ అప్లికేషన్స్‌పై నిర్వహించిన 2 రోజుల వర్క్ షాపు మంగళవారం విజయవంతంగా ముగిసినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ వారి ఆధ్వర్యంలో రియల్ టైమ్ అప్లికేషన్స్‌పై 2 రోజుల వర్క్ షాపును విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్‌బాబు తెలిపారు. ఈ వర్క్ షాపు సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వివిధ రంగాలలో నిష్ణాతులైన అధ్యాపకులు, రాష్ట్ర ప్రభుత్వంలో పని చేసే ఇంజనీరింగ్ నిపుణులచే రియల్ టైమ్ అప్లికేషన్స్‌పై అవగాహన కల్పించినట్లు సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ టి.కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డ్రైనేజీ డిపార్టమెంట్ వారితో కళాశాలకు అవగాహన ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. ఈ రోజు కార్యక్రమంలో డాక్టర్ పి.కిషోర్ కుమార్‌రెడ్డి, మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కోస్టల్ ఎరోజన్ ప్రివెన్షన్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి, బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీ, క్వాలిటీ ఎస్యూరెన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి తెలిపారు. ఈ వర్క్ షాపు నందు డాక్టర్ సి.సుబ్బారావు, డైరక్టర్ సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధ్యాపకులు, బీటెక్ నందు రెండవ, మూడవ, నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వర్క్ షాపునకు డాక్టర్ జి.విజయ్ కుమార్ కన్వీనర్‌గా, ఎస్.శివరామకృష్ణ, కోఆర్డినేటరుగా వ్యవహరించారు.

## బట్ట మోహన్‌రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం



**చీరాల, ఆగస్టు 12, ప్రభాతవార్త**

చీరాల మండలంలోని దేవాంగపురిలో గల శివాలయంలో బట్ట మోహన్ రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చీరాల వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు పోల్దాస్ రామకృష్ణ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో 60 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టుచైర్మన్ బట్ట మోహన్‌రావు మాట్లాడుతూ పోలు దాసు రామకృష్ణ సేవా తత్పరులని, పేదవారిని గుర్తించి వారిని ఆదుకోవడంలో వారికి వారే సాటి అని కొనియాడారు. వారు ఎన్నో గుప్త దానాలు చేసి మంచి మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుత్తి పరంజ్యోతి, సత్రం రోహిణి కుమార్, సుబ్రహ్మణ్యం, పేదలు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు



**చిన్నగంజాం, ఆగస్టు 12, ప్రభాతవార్త**

చిన్నగంజాం మండలంలోని కుంకుడిచెట్లపాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారం రావడంతో ఇంకొల్లు సీఐ, ఎస్సై తన సిబ్బందితో కలిసి మంగళవారం దాడి చేశారు. ఈ దాడిలో 10 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1,40,520 నగదును స్వాధీనం చేసుకున్నారు.

## హైవేపై బోల్తా పడి కాలువలోకి దూసుకెళ్లిన లారీ

### - మన్నం అపార్టుమెంట్ వద్ద ఘటన

### - తృటిలో తప్పిన ప్రమాదం.. లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



**చీరాల టౌన్, ఆగస్టు 12, ప్రభాతవార్త**

డ్రైవర్ నిద్ర మత్తులోకి వెళ్లటంతో జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు లారీ అదుపు తప్పి బోల్తా పడి కాలువలోకి దూసుకెళ్లిన సంఘటన మంగళశారం ఉదయం మన్నం అపార్టుమెంట్ వద్ద జరిగింది. అందిన వివరాల మేరకు కలకత్తా నుండి చెన్నై వెళ్తున్న టీఎన్ 48 ఏక్యూ 1828 నంబర్ గల హెవీ లారీ పైపులు, కరెంటు సామాన్ల లోడుతో నిండు సరుకుతో ప్రయాణిస్తూ అదుపు తప్పి ఒక్కసారిగా బోల్తా పడి రహదారి వెంటే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. అయితే ఆ సమయంలో ఎదురుగా ఎలాంటి వాహనాలు రాకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది అని స్థానికులు అంటున్నారు. దూర ప్రాంతం నుండి లారీ ప్రయాణిస్తూ ఉండటంతో లారీ డ్రైవర్ నిద్ర మత్తులో జారుకోవడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలిసింది. అయితే ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ క్యాబిన్‌లో నుండి స్వల్ప గాయాలతో బయటకు వచ్చారు. సమాచారం అందుకున్న రెండవ పట్టణ సీఐ నాగభూషణం పోలీసు సిబ్బందిని సంఘటన స్థలానికి పంపించి వివరాలు సేకరించారు. అయితే ప్రమాద సమయంలో ఎదురుగా ఇలాంటి వాహనం రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు. జాతీయ రహదారి జంక్షన్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ప్రమాద హెచ్చరికల సూచిక బోర్డులను, రేడియం స్టిక్కర్లను సంబంధిత అధికారులు ఏర్పాటు చేసినట్లయితే కొంత వరకు ప్రమాదాలు అరికట్టవచ్చు అని ప్రయాణికులు కోరుతున్నారు.

## అరుదైన గ్రూపు రక్తదానం చేసిన కానిస్టేబుల్ బచ్చల చంద్రశేఖర్



**టంగుటూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

ఉలవపాడులోని మాదాసి వెంకయ్య హాస్పిటల్ నందు ఒక పేషెంట్‌కి గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం అత్యంత అరుదు గ్రూపు అయిన ఏబీ నెగిటివ్ రక్తం అవసరం అయి రక్తం దొరక్క ఆపరేషన్ గత కొన్ని రోజులుగా వాయిదా పడుతుంది అని తెలుసుకున్న బ్లడ్ డోనార్స్ వాట్సప్ గ్రూపు సభ్యుడు, టంగుటూరు పోలీసు స్టేషన్‌లో కానిస్టుబుల్ గా పని చేసే బచ్చల చంద్రశేఖర్ వెంటనే స్పందించి ఉలవపాడు వెళ్లి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో రక్తం చేసిన చంద్రశేఖర్‌కి పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. బచ్చల చంద్రశేఖర్, అతని తమ్ముడు కానిస్టుబుల్ బచ్చల చక్రవర్తి ఇద్దరు అన్నదమ్ములు సామాజిక బాధ్యత కలిగి ఉండి ప్రతి మూడు నెలలకు ఒక సారి రక్తదానం చేస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడుతూ ఉంటారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ ఒకే ఇంటిలో అన్నదమ్ములిద్దరూ పోటాపోటీగా మూడు నెలలకు ఒక సారి రక్తదానం చేస్తూ ఉండటం అభినందనీయమం, యూత్‌కి స్ఫూర్తిదాయకం అని ప్రశంసించారు.

## ఎమ్మెల్యే కొండయ్యను కలిసిన నూతన పీఏసీఎస్ చైర్మన్, డైరక్టర్లు



**చీరాల, ఆగస్టు 12, ప్రభాతవార్త**

పందిళ్లపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా నియామకం జరిగినందుకు గాను ఎమ్మెల్యే ఎంఎ కొండయ్యను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, డైరక్టర్ ఏరాసు బసవేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ పోలకం చంద్రశేఖర్, చీరాల పీఏసీఎస్ చైర్మన్ కోటిమోహన్ కృష్ణ, స్థానిక నాయకులు పండి నరసింహారావు, వైనం సాంబయ్య తదితరులు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే, వారి తనయులు ఇద్దరు నూతనంగా నియమించబడిన చైర్మన్ డైరక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చల్లారెడ్డిపాలెం, రామన్నపేటలో పొలం పిలుస్తోంది



**చీరాల, ఆగస్టు 12, ప్రభాతవార్త**

చల్లారెడ్డిపాలెం-1, రామన్నపేట-2 రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాత సుఖీభవ రైతులకి ఎవరికైతే పడలేదు వాళ్ళ మీద యొక్క రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు. రైతులందరూ పంట నమోదు ఖచ్చితంగా చేయించుకోవాలని, పంట నమోదు చేసుకోని వారికి వచ్చే రావాల్సిన ఎరువులు గాని, అలాగే పరికరాలు రావు ఏదైనా పంట నమోదు చేసుకుంటే రైతులకిఅన్నింటికి అర్హులు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులుశ్రావ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలే కార్మిక వర్గానికి రక్షణ

### - సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు




**దర్శి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

కార్మికులు, ఉద్యోగులు ఐక్య పోరాటాలు చేయడం ద్వారానే హక్కులను కాపాడుకుంటామని సీఐటీయు ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు పిలుపునిచ్చారు. దర్శి సుందరయ్య భవనంలో షేక్ కాలే భాషా అధ్యక్షతన జరిగిన సీఐటీయు దర్శి మండల 5వ మహాసభలో ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికలకు ముందు ఆశాఅంగన్‌వాడీ, మున్సిపల్, మధ్యాహ్న భోజనం, పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని, హామీలు అమలు చేయడం కోసం సీఐటీయు కార్మికుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య కారక్రమాలు చేస్తున్న గ్రీన్ అంబాసీడర్స్ గత 9 నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదని, వేతనాలు నెల, నెల ఇవ్వకపోతే ఎలా జీవిస్తారని పనులు ఎలా చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, పంచాయతీ, సివిల్ సప్లై ముఠా, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

**మండల నూతన కమిటీ ఎన్నిక :**

ఉప్పు నారాయణ మండల కన్వీనర్‌గా కమిటీ సభ్యులుగా షేక్ కాలే భాషా, ఆలూరి ఇస్రాయిల్, గుంటు బాల గురవయ్య, జాలా సుశీలా, బొమ్మిరెడ్డి రత్నకుమారి, గర్నిపూడి జాన్ సామ్యేల్, బాజీ, జయమ్మ, పోరుమామిళ్ళ వెంకటేశ్వర్లు, మాధవిలత, ఇత్తడి కోటయ్య, జనరాజపల్లి యోహోషువాలను కమిటీ సభ్యులుగా జిల్లా నాయకుల పర్యవేక్షణలో ఎన్నుకోవడం జరిగింది. తీర్మాణాలు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, అధిక ధరలను తగ్గించాలని ప్రైవేటీకరణ ఆపాలని, రైతులకు గిట్టుబాటు ధరల చట్టం అమలు చేయాలని, సీఐటీయు నాయకులు చిట్లా ఆదినారాయణ ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఆమోదించారు.

## ప్రతి రైతు వేసిన పంటకి ఈ పంట నమోదు చేసుకోవాలి

### - మండల వ్యవసాయ విస్తరణ అధికారి వేమూరి శ్రీకీర్తి



**ముండ్లమూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని పోలవరం, ముండ్లమూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారి వేమూరి కీర్తిరావు మాట్లాడుతూ రైతులందరూ వేసిన ప్రతి పంటకు ఈ పంట ద్వారా పంట నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. అలాగే పంట భీమా నమోదు చేయించుకోవడం కొరకు రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ నెంబరుతో పాటు పంట సాగు ధృవీకరణ పత్రం దగ్గర్లోని మీ సేవ కేంద్రం లేదా సీఎస్‌సీ సెంటర్లో నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైంది. పంటల భీమా నమోదుకు ఆఖరు తేదీ ఆగష్టు 14 అని తరైలుందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన కౌలు రైతులందరూ సంబంధిత వీఆర్వోని కలిసి కౌలు కార్డులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి తిరుమలరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు జె.ఆంజనేయులు, కే.వీరాంజనేయులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ప్రభాకర్, కోటయ్య, అంజలి, ఆదిలక్ష్మి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలి - ఎం.సాయికుమార్



**దర్శి, ఆగస్టు 12, ప్రభాతవార్త**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దర్శి పట్టణంలో ఏఐఎస్ఎఫ్ పతాక ఆవిష్కరణ శ్రీ పొట్టి శ్రీరాములు విద్యాసంస్థల డైరక్టర్ నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా కార్యదర్శి కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయి కుమార్ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కు అని, ఈ దేశాన్ని పాలిస్తున్నటువంటి బ్రిటీష్ తెల్ల దొరల తరిమికొట్టడం కోసం ఆవిర్భవించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సాదిక్‌బాబు, శివకుమార్, క్రాంతి, సిద్ధు, స్టాలిన్ పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పొంగుతున్న వాగులు



**నాగులుప్పలపాడు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

మంగళవారం మధ్యాహ్నం నుండి నాగులుప్పలపాడు మండలంలో కురుస్తున్న భారీవర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని కొత్తకోట వాగు భారీ వర్షాలతో పొంగి ప్రవహిస్తుంది. రాకపోకలు నిలిచిపోవడంతో తిమ్మనపాలెం కొత్తకోట మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ముందస్తు జాగ్రత్తలతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

## అధ్వాన్నంగా టంగుటూరు ప్రధానదారి దుస్థితి



**టంగుటూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

టంగుటూరు మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుంచి టంగుటూరు సెంటర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న ప్రధాన దారి దుస్థితి. సుమారు గత ఏడు సంవత్సరాల నుంచి ఆధునీకరణకు నోచుకోని ఈ రోడ్డు, అనేక పర్యాయాలు పాలకులు, కాంట్రాక్టర్లు మట్టితోలుతూ, గుంతలు గూర్చుతూ కాలం వెళ్లదీస్తూ ఉన్నారు. అయితే నేడు గుంతలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతాను అని చెప్పిన ప్రభుత్వం అదే క్రమంలో మొన్న మంచి ప్రభుత్వ పాలనకు ఏడాది అని ప్రభుత్వ అధికారులు, పాలకులు, సభలు టంగుటూరు సెంటర్ నందు నిర్వహించారు. అయితే వారికి ఈ గుంతలు అగు పించలేదా..? లేక ఇది మన రాష్ట్రం కాదా..? తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఒరిస్సా తదితర రాష్ట్రాల్లోని భాగమా అర్థం కాక జనాలు చూస్తూ ఉన్నారు. ఈ రోడ్డు టంగుటూరు నుంచి పొదిలి వరకు వెళ్లే ప్రధాన రహదారి ఈ రోడ్డు టంగుటూరుకి ఆయువు పట్టు లాంటిది ఈ రోడ్డుని నిర్లక్ష్యం చేస్తున్న స్థానిక అధికారులు, స్థానిక పాలకులు, పోతే కొండపి నియోజకవర్గం నుంచి మూడవ సారి గెలిచిన స్థానిక ఎమ్మెల్యే నేటి సాంఘిక సంక్షేమ శాఖ మినిస్టర్‌ది కూడా ఈ మండలమే కావటం గమనార్హం. పోతే అనేక మంది ప్రముఖ నాయకులది ఈ మండలమే దామచర్ల సత్యది, జనార్ధన్‌ది, పోతుల రామారావుది ,బాలినేని శ్రీనివాస్‌రెడ్డిది, జీవీ శేషు ఇలా అనేక మంది నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంతో మంది ఉన్నా ఈ టంగుటూరు నాయకుల మండలంలో ఒక ప్రధాన రహదారి పరిస్థితి ఇలా ఉంటే, ప్రజల పరిస్థితి ఇంకా ఎలా ఉంటుందో అర్థం చేసుకోగలరు అని జైభీమ్ భారత్ పార్టీప్రకాశం జిల్లా అధ్యక్షుడు కేవీ కృష్ణారావు తన ఆవేదనను వ్యక్తపరిచారు. ఇకనైనా అధికారులు గానీ, పాలకులు గానీ, ఈ రహదారి అభివృద్ధికి శ్రీకారం చుట్టి, ఈ రోడ్డుని సిమెంట్ రోడ్డుతో పటిష్టంగా నిర్మించాలి. వర్షం పడితే అసలు రోడ్డే కనిపించదు, ఈ రోడ్డు పూర్తిగా లోతట్టు ప్రాంతంగా నీళ్లతో కాలువలను చెరువులను తలపిస్తూ ఉంటుంది. కాబటిన ఈ రోడ్డుకి అవసరమైన ఎత్తును లేపి పూర్తిగా పటిష్టమైన సిమెంట్ రోడ్డు నిర్మించాల్సిందిగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కేవీ కృష్ణారావు డిమాండ్ చేస్తున్నారు.

13-8Pg5 9pg_13-8Pg5.qxd 8/12/2025 10:42 PM Page 1



# జస్టిస్ వర్మ అభిశంసన ప్రక్రియ మొదలు



**● తీర్మానంపై లోక్‌సభలో చర్చకు ఆమోదించిన స్పీకర్ ఓం బిర్లా ● ఆరోపణలపై విచారణకు త్రిసభ్య కమిటీ ● విచారణ ప్రక్రియ పారదర్శకంగా ఉందన్న 'సుప్రీం'**

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత న్యాయవ్యవస్థ చరిత్రలో అత్యంత అరుదైన, రాజ్యాంగపరంగా కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన ప్రక్రియకు లోక్‌సభ మంగళవారం శ్రీకారం చుట్టింది. ఆయన అధికారిక నివాసంలో కాలిపోయిన స్థితిలో భారీగా నగదు కట్టలు లభ్యం కావడం ఈ పరిణామాలకు దారితీసింది. ఈ అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో అధికారికంగా చదివి వినిపించారు. ఈ ఏడాది మార్చిలో ఢిల్లీలోని జస్టిస్ వర్మ ప్రభుత్వ నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు కాలిపోయిన కరెన్సీ నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఈ ఘటనపై జరిగిన అంతర్గత న్యాయ విచారణలో, ఆ నగదుపై జస్టిస్ వర్మకు రహస్య లేదా క్రియాశీలక నియంత్రణ ఉందని తేలింది. ఈ నివేదిక ఆధారంగా, భారత ప్రధాన న్యాయమూర్తి ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఫార్సు చేశారు.

దీనిని అనుసరించి, రవిశంకర్ ప్రసాద్‌తో పాటు లోక్‌సభ నుంచి 146 మంది, రాజ్యసభ నుంచి 63 మంది సభ్యులు సంతకాలు చేసిన అభిశంసన తీర్మాన నోటీసును జులై 31న స్పీకర్‌కు అందజేశారు. ఈ తీర్మానంలో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని భావించి, దానిని చర్చకు స్వీకరిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. నిబంధనల ప్రకారం ఈ తీర్మానంలో తగిన బలం ఉందని నేను భావిస్తున్నాను. అందుకే దీనిని స్వీకరించి, ఆరోపణలపై విచారణకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నానని ఆయన తెలిపారు. జడ్జిల విచారణ చట్టం 1968 ప్రకారం ఏర్పాటైన ఈ త్రిసభ్య కమిటీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయవాది వి.వి. ఆచార్య సభ్యులుగా ఉంటారని స్పీకర్ వెల్లడించారు.

ఈ కమిటీ నివేదిక ఇచ్చేంత వరకు తీర్మానం పెండింగ్‌లో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు, అంతర్గత విచారణ నివేదికను సవాలు చేస్తూ జస్టిస్ వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన పిటిషన్‌ను గత వారం సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

విచారణ ప్రక్రియ పారదర్శకంగా, రాజ్యాంగ బద్ధంగా ఉందని పేర్కొంది. స్వతంత్ర భారత చరిత్రలో ఒక సిట్టింగ్ జడ్జిపై అభిశంసన ప్రక్రియ ప్రారంభం కావడం ఇది కేవలం మూడో సారి. ఒకవేళ విచారణ కమిటీ ఆరోపణలు నిజమేనని తేలిస్తే, ఈ తీర్మానం పార్లమెంటు ఉభయ సభల్లో ప్రత్యేక మెజారిటీతో సభలో హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండొంతుల మంది, సభ మొత్తం సభ్యుల్లో మెజారిటీతో ఆమోదం పొందాల్సి ఉంటుంది. ఆ తర్వాత తుది ఆమోదం కోసం రాష్ట్రపతికి పంపుతారు.



## గాజాలో మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయెల్

### ప్రియాంక గాంధీ తీవ్ర ఆరోపణ

### హమాస్ ఉగ్రవాదులనే చంపామన్న ఇజ్రాయెల్ రాయబారి

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతోందని, ఇప్పటికే వేలాది మంది మరణానికి కారణమైందని కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ ఆరోపించారు. వీటిని భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ ఖండించారు. గాజాలోని వేలాది మంది హమాస్ ఉగ్రవాదులనే తాము చంపామని బదులిచ్చారు. గాజాలో నెలకొన్న పరిస్థితులపై స్పందించిన ప్రియాంక 'ఇజ్రాయెల్ మారణ హోమానికి పాల్పడుతోంది. 60 వేల మందిని హత్య చేసింది. వారిలో 18,430 మంది చిన్నారులే. పిల్లలు సహా అనేక మంది ఆకలితో చనిపోయారు' అని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా ప్రపంచం మౌనంగా ఉండటాన్ని ఖండించిన ఆమె ఇలా ఉండటం కూడా నేరమేనంటూ భారత ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. ప్రియాంక గాంధీ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ స్పందించారు. మీ వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయి. 25వేల మంది హమాస్ ఉగ్రవాదులను ఇజ్రాయెల్ చంపింది. సామాన్యుల వెనుక దాక్కొని హమాస్‌హేయమైన వ్యూహాలకు పాల్పడుతుండటం వల్ల ప్రాణనష్టం మరింత పెరుగుతోంది అని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ 20 లక్షల టన్నుల ఆహార పదార్థాలను గాజాలోకి పంపించిందని, హమాస్ మాత్రం వారిని నిర్బంధిస్తోందని ఆరోపించారు. ఇదే అక్కడ ఆకలికి కారణమవుతోందన్నారు. గాజాలో మారణహోమం లేదని, గడిచిన 50 ఏళ్లలో అక్కడి జనాభా 450 శాతం పెరిగిందన్నారు.



## అల్జీమర్స్ సీక్రెట్స్ ఛేదించేందుకు పిల్లులపై అధ్యయనం!

**ఎడిన్‌బర్గ్, ఆగస్టు 12:** మనుషుల్లో తీవ్రమైన మతిమరుపునకు కారణమయ్యే అల్జీమర్స్ వ్యాధి చికిత్స దిశగా శాస్త్రవేత్తలు ఒక కీలక ముందడుగు వేశారు. ఈవ్యాధి రహస్యాలను ఛేదించేందుకు పెంపుడు పిల్లులు ఒక అద్భుతమైన మార్గాన్ని చూపగలవని తాజా అధ్యయనంలో తేలింది. యూకేలోని యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్‌కు చెందిన శాస్త్రవేత్తలు మంగళవారం ఈ ఆసక్తికర వివరాలను వెల్లడించారు. వయసు పైబడిన పిల్లుల్లో కనిపించే మతిమరుపు (డిమెన్షియా) లక్షణాలకు, మనుషుల్లో అల్జీమర్స్‌కు మధ్య బలమైన సంబంధం ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. వృద్ధాప్యంలోకి అడుగుపెట్టిన పిల్లులు తరచుగా అరవడం, గందరగోళానికి గురవడం, నిద్రలేమి వంటి సమస్యలతో బాధపడతాయి. ఇవే లక్షణాలు అల్జీమర్స్ బాధితుల్లో కూడా కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో, మరణించిన 25 పిల్లుల మెదళ్లను పరిశీలించగా, మనుషుల్లో అల్జీమర్స్‌కు కారణమయ్యే అమైలాయిడ్ బీటా అనే హానికర ప్రోటీన్ వాటి మెదళ్లలోనూ పేరుకుపోయినట్లు కనుగొన్నారు. శక్తివంతమైన మైక్రోస్కోపీ ద్వారా చేసిన ఈ పరిశీలనలో, నాడీ కణాల మధ్య సమాచారాన్ని చేరవేసే కీలక ప్రాంతాలైన సినాప్సెస్ వద్ద ఈ ప్రోటీన్ నిల్వలు అధికంగా ఉన్నట్లు తేలింది. అల్జీమర్స్ వ్యాధిలో జ్ఞాపకశక్తి తగ్గడానికి ఈ సినాప్సెస్ దెబ్బతినడమే ప్రధాన కారణం. అంతేకాకుండా, మెదడులోని సహాయక కణాలైన ఆస్ట్రోసైట్లు, మైక్రోగ్లియా ఈ దెబ్బతిన్న సినాప్సెస్‌ను తొలగిస్తున్నట్లు కూడా శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ ప్రక్రియను సినాప్టిక్ ప్రూనింగ్ అంటారు. ఇది మెదడు అభివృద్ధి దశలో అవసరమైనప్పటికీ, వ్యాధి బారిన పడినప్పుడు మాత్రం నష్టాన్ని కలిగిస్తుంది. ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన రాబర్ట్ ఐ. మెక్‌గెచన్ మాట్లాడుతూ, గతంలో అల్జీమర్స్ పరిశోధనల కోసం జన్యుపరంగా మార్పులు చేసిన ఎలుకలపై ఆధారపడేవారు. కానీ వాటికి సహజంగా మతిమరుపు రాదు. పిల్లులు సహజంగానే ఈ సమస్యను ఎదుర్కొంటాయి. అందువల్ల, పిల్లులపై చేసే అధ్యయనాలు మనుషులకూ, పిల్లులకూ ఉపయోగపడే కొత్త చికిత్సల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ ఆవిష్కరణతో భవిష్యత్తులో అల్జీమర్స్ వ్యాధికి మరింత మెరుగైన చికిత్సలు అందుబాటులోకి వస్తాయని శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ అధ్యయన వివరాలు యూరోపియన్ జర్నల్ ఆఫ్ న్యూరోసైన్స్‌లో ప్రచురితమయ్యాయి.

## గుజరాత్ 'రిల్' రిఫైనరీ టార్గెట్‌చేస్తాం!

### అమెరికా గడ్డపైనుంచి పాక్ ఆర్మీచీఫ్ వార్నింగ్



**ఫ్లోరిడా, ఆగస్టు 12:** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ అమెరికా వత్తాసుతో భారత్‌పై ప్రేలాపనలకు దిగుతున్నారు. మరోసారి తన వాచాలత్వాన్ని బయటపెట్టుకున్న ఆసిమ్‌మునీర్ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించారు. ఈ రిఫైనరీ ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్‌సైట్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా గుర్తింపు పొందింది. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఒక విందు సమావేశంలో, మునీర్ ఆర్ఐఎల్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ చిత్రంతో పాటు ఖురాన్ శ్లోకాన్ని ప్రస్తావిస్తూ ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ప్రస్తావించారు. అంతేకాదు, భారత్‌కు అణు హెచ్చరికలు కూడా చేశారు.

అమెరికా నేలపై నుంచి మునీర్ చేసిన ఈ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ యొక్క యుద్ధోన్మాద వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయని భారత్ అభిప్రాయపడింది. కాగా, మునీర్ న్యూక్లియర్ వార్నింగ్ నేపథ్యంలో... భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక, అణు సామర్థ్యంపై చర్చ మొదలైంది. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ ప్రకారం, భారత్ సైనిక బలం పాకిస్థాన్ కంటే చాలా ఎక్కువ. భారత్‌లో సుమారు 14 లక్షల మంది సక్రియ సైనిక సిబ్బంది ఉన్నారు, వీరిలో 12.3 లక్షలు ఆర్మీ, 75,500 నౌకాదళం, 1,49,900 వైమానిక దళం, మరియు 13,350 కోస్ట్ గార్డ్‌లో ఉన్నారు. దీనికి విరుద్ధంగా, పాకిస్థాన్‌లో 7 లక్షల కంటే తక్కువ సైనిక సిబ్బంది ఉన్నారు. 5,60,000 మంది ఆర్మీ, 70,000 మంది వైమానిక దళం, మరియు 30,000 మంది నౌకాదళంలో ఉన్నారు.

అంతేకాక, భారత్‌లో 25 లక్షల మంది పారా మిలటరీ బలగాలు ఉండగా, పాకిస్థాన్‌లో కేవలం 5 లక్షలమంది మాత్రమేఉన్నారు. రెండు దేశాలు న్యూక్లియర్ ఆయుధాలను కలిగి ఉన్నప్పటికీ, గత 20 ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే భారత్‌లో 180 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా, పాకిస్థాన్‌లో 170ఉన్నాయని అంచనా. భారత్ అగ్ని5 క్షిపణులు బహుళ లక్ష్యాలను ఒకేసారి ఛేదించగల మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీఎంట్రీ వెహికల్స్ (ఎంఐఆర్‌వీ) సాంకేతికతను కలిగి ఉన్నాయి. అగ్ని5 రేంజ్ 5,000 నుంచి 8,000 కి.మీ. వరకు ఉండగా, పాకిస్థాన్ యొక్క షాహీన్3 క్షిపణి రేంజ్ 2,750 కి.మీ. మాత్రమే.

## బంగ్లాదేశ్ జనపనార ఉత్పత్తులపై భారత్ బ్యాన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** బంగ్లాదేశ్‌తో వాణిజ్య సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్ నుంచి దిగుమతి అయ్యే మరిన్ని జనుము సంబంధిత ఉత్పత్తులపై నిషేధం విధిస్తూ ఆంక్షల జాబితాను విస్తరించింది. భూ సరిహద్దుల ద్వారా ఈ ఉత్పత్తుల దిగుమతిని తక్షణమే నిషేధిస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్టీ) ఉత్తర్వులు జారీ చేసింది. డిజిఎఫ్టీ విడుదల చేసిన తాజా నోటిఫికేషన్ ప్రకారం బంగ్లాదేశ్ నుంచి వచ్చే జనుముతో చేసిన వస్త్రాలు, జనపనార దారాలు, తాళ్లు, గోనె సంచులు వంటి ఉత్పత్తులను ఇకపై భూమార్గం ద్వారా దిగుమతి చేసుకోరాదు. కేవలం నవీ ముంబైలోని నవా షేవా ఓడరేవు ద్వారా మాత్రమే వీటికి అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్, అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం రాష్ట్రాల్లోని అన్ని భూ సరిహద్దు కస్టమ్స్ స్టేషన్లు, సమీకృత చెక్ పోస్టుల వద్ద ఈ ఆంక్షలు వెంటనే అమల్లోకి వచ్చాయి. అయితే, బంగ్లాదేశ్ నుంచి నేపాల్, భూటాన్‌లకు వెళ్లే ఎగుమతులకు ఈ నిబంధనలు వర్తించవని, కానీ ఆ దేశాల నుంచి తిరిగి భారత్‌లోకి ఈ వస్తువులను పునఃఎగుమతి చేయడానికి వీల్లేదని కూడా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆంక్షలు విధించుకోవడం ఇదే మొదటిసారి కాదు. గత కొంత కాలంగా ఈ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో బంగ్లాదేశ్ ప్రభుత్వం భూమార్గాల ద్వారా భారత్ నుంచి నూలు దిగుమతిని నిషేధించింది. దీనికి ప్రతిగా భారత్ కూడా పలు కఠిన నిర్ణయాలు తీసుకుంది. మే నెలలో బంగ్లాదేశ్ నుంచి రెడీమేడ్ దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, ఫర్నిచర్‌వంటి సుమారు 770 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ. 6,600 కోట్లు విలువైన వస్తువుల దిగుమతిని భూమార్గాల ద్వారా నిషేధించింది. జూన్‌లో మరికొన్ని నార ఉత్పత్తులపైనా ఇలాంటి ఆంక్షలనే విధించింది. చైనా తర్వాత బంగ్లాదేశ్‌కు భారత్ రెండో అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం సుమారు 16 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో బంగ్లాదేశ్ భారత్‌కు 2 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను ఎగుమతి చేయగా, భారత్ నుంచి సుమారు 14 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంది. తాజా పరిణామాలు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత దెబ్బతీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పాక్ ఆర్మీచీఫ్ ఆసీం మునీర్ లాడెన్ వంటివాడు

### పెంటగాన్ మాజీ అధికారి మండిపాటు

**వాషింగ్టన్, ఆగస్టు 12:** అమెరికా పర్యటనలో ఉండగానే పాక్ సైన్యాధిపతి ఆసీం మునీర్ అణు బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ బెదరింపులపై పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆసీం మునీర్‌కు.. అల్‌ఖైదా మాజీ చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌కు పెద్ద తేడా లేదని వ్యాఖ్యానించారు. ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేసారు. అమెరికా గడ్డపై ఉండి పాక్ ఆర్మీచీఫ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఈ సందర్భంగా ఆసీం మునీర్ ప్రవర్తన ఒసామా బిన్‌లాడెన్‌లా ఉందని వ్యాఖ్యానించారు. ఆయన మాటలను ట్రంప్ పరిపాలనాధికారులు వెంటనే ఖండించి.. దేశం నుంచి బహిష్కరించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. పాక్‌పై దౌత్యపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సగం ప్రపంచాన్ని అణ్వాయుధాలతో నాశనం చేస్తామని బెదిరిస్తున్న పాక్.. చట్టబద్ధమైన దేశంగా ఉండే హక్కును కోల్పోయిందన్నారు.

ఇటీవల భారత దిగుమతులపై అమెరికా విధించిన సుంకాలపై కూడా రూబెన్ మాట్లాడారు. భారత ప్రధాని మోడీ దేశ హక్కులకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ న్యూఢిల్లీని లక్ష్యంగా చేసుకోవడాన్ని తప్పుబట్టారు. ప్రస్తుత పరిపాలనా విధానం మారిన తర్వాత భారత్-యుఎస్ సంబంధాలు గణనీయంగా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ట్రంప్ ఒక వ్యాపారవేత్త అని.. చెడు శాంతి ఒప్పందం యుద్ధాన్ని ముందుకు తీసుకెళ్తుందనే విషయం ఆయనకు అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.

## సంక్షిప్తంగా..

### ఆగి ఉన్న విమానాన్ని ఢీకొట్టిన మరో విమానం

**కాలిస్పెల్ (యుఎస్), ఆగస్టు 12 :** అమెరికాలో మరోసారి విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మోంటానా విమానాశ్రయంలో ల్యాండ్ అవుతున్న ఓ చిన్న విమానం.. ఆగి ఉన్న మరో విమానాన్ని ఢీకొట్టింది. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలముకున్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి హాని జరగలేదని అధికారులు తెలిపారు. నలుగురు ప్రయాణికులతో వెళ్తున్న సింగిల్ ఇంజిన్ విమానం కాలిస్పెల్ సిటీ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నదని కాలిస్పెల్ పోలీసు చీఫ్ జోర్డాన్ వెనెజియో, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. సోకాటా టిబిఎం 700 టర్బోప్రాప్ విమానం అప్పటికే ఆగి ఉన్న ప్రయాణికులు లేని విమానాన్ని ఢీకొట్టిందని అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో ఉన్న పైలట్, ముగ్గురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారని చెప్పారు. అయితే ఇద్దరు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారని, వారికి ఎయిర్‌పోర్టులోనే చికిత్స అందించామని వెల్లడించారు.

### ఉగ్రవాద సంస్థగా బిష్ణోయ్ గ్యాంగ్‌ను ప్రకటించాలి



**టొరంటో, ఆగస్టు 12:** కెనడాలో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ కన్జర్వేటివ్ పార్టీ తాజాగా మార్క్ కార్నీ ప్రభుత్వానికి లేఖ రాసింది. ఈ గ్యాంగ్ సామాన్యులను భయభ్రాంతులకు గురిచేస్తోందని, వీరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో పేర్కొన్నారు. కెనడాలో బిష్ణోయ్‌గ్యాంగ్ ఆగడాలు పెరుగుతున్నాయంటూ స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కపిల్ శర్మ కేఫ్‌పై రెండుసార్లు కాల్పులు జరగడం తీవ్ర కలకలం రేపింది. ఈ కాల్పుల్లో బిష్ణోయ్ గ్యాంగ్ పాత్ర ఉందనే వాదనలు వినిపించాయి. ఈ నేపథ్యంలో లారెన్స్ బిష్ణోయ్ సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తోందని, కెనడా పౌరులను దోచుకుంటోందని, హత్య కేసుల్లో వారి ప్రమేయం ఉందని కెనడా ఎంపీ ఫ్రాంకా కాపుటో ఆ లేఖలో పేర్కొన్నారు. స్థానికంగా, విదేశాల్లో పలు హింసాత్మక ఘటనలకు తామే బాధ్యులమని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుందని గుర్తు చేశారు.

### మజీద్‌బ్రిగేడ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా

**క్వెట్టా, ఆగస్టు 12:** పాకిస్థాన్ నుంచి స్వేచ్ఛను కోరుతూ బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. స్వతంత్ర బలూచిస్థాన్ లక్ష్యంగా పాక్ ఆర్మీపై తీవ్ర దాడులకు కూడా తెగబడుతోంది. మరోవైపు బిఎల్ఎకు అమెరికా షాక్ ఇచ్చింది. బిఎల్ఎను, దానికి చెందిన మజీద్ బ్రిగేడ్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా అమెరికా ప్రకటించింది. బిఎల్ఎకు గతంలోనే ఇచ్చిన స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ క్లాసిఫికేషన్‌లో మజీద్ బ్రిగేడ్‌ను కూడా చేర్చింది. ఈ సందర్భంగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ 2019 నుంచి జరిగిన ఎన్నో దాడులకు బిఎల్ఎ బాధ్యత వహించిందని చెప్పారు. వీటిలో మజీద్ బ్రిగేడ్ చేసిన దాడులు కూడా ఎన్నో ఉన్నాయని తెలిపారు. బిఎల్ఎను 2019లో స్పెషల్లీ డిజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ గా అమెరికా గుర్తించింది. మరోవైపు 2024లో కరాచీ ఎయిర్ పోర్టు, గ్వాదర్ పోర్ట్ అథారిటీ కాంప్లెక్స్‌లో జరిగిన ఆత్మాహుతి దాడులు, 2025లో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేయడం వంటివి తామే చేసినట్టు బిఎల్ఎ ప్రకటించుకుంది.

### బీహార్ ఓటరు జాబితాపై ఆగని నిరసనలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్, ఆర్జేడి వంటి విపక్ష పార్టీలు ఢిల్లీలో నిరసన ర్యాలీ చేపట్టిన విషయం తెలిసిందే. మంగళవారం కూడా విపక్షాలు తమ నిరసనను కొనసాగించాయి. ఆందోళనల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీతో సహా పలువురు ప్రతిపక్ష నేతలు 'మింతాదేవి' అనే బీహార్ ఓటరు ఫొటోతో ఉన్న టీ షర్టులు ధరించి పార్లమెంట్ వెలుపల నిరసనలో పాల్గొన్నారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, ఇతర ప్రతిపక్ష ఎంపీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఓట్ల చోరీ అంశంలో ఇచ్చిన ప్రజెంటేషన్‌లో బీహార్‌కు చెందిన మింతాదేవి గురించి ప్రస్తావించారు. మింతాదేవి పేరుతో ఉన్న ఓటర్ల ఐడిలో ఆమె వయసు 124 అని ముద్రించినట్లు రాహుల్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత వృద్ధ వ్యక్తి వయసు కంటే ఇది ఎక్కువని ఆయన తెలిపారు.

## అమిత్‌షాను పొగిడారని సిపిఎం, చర్చి పెద్దలమధ్య డైలాగ్ వార్!



**తిరువనంతపురం, ఆగస్టు 12:** కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ప్రశంసించినందుకు కేరళలో అధికార సిపిఎం, క్యాథలిక్ చర్చి మధ్య తీవ్ర వివాదం చెలరేగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపగా, చర్చి వర్గాలు తీవ్రంగా స్పందించి ఎదురుదాడికి దిగాయి. ఈ పరిణామంతో కేరళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో తప్పుడు ఆరోపణలతో ఇద్దరు క్రిస్టియన్ నన్‌లను అరెస్ట్ చేశారు. ఈ విషయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా జోక్యం చేసుకుని వారి విడుదలకు సహకరించారు. దీనిపై తలస్సరీ ఆర్చ్‌బిషప్ మార్ జోసెఫ్ పంప్లానీ, అమిత్ షాకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రశంసించారు. అయితే, ఆర్చ్‌బిషప్ తీరుపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నన్‌ల అరెస్ట్ సమయంలో బిజెపిని విమర్శించి, బెయిల్ వచ్చిన తర్వాత అమిత్ షాను పొగడటం ఆర్చ్‌బిషప్ అవకాశవాదానికి నిదర్శనమని ఆయన ఆరోపించారు. గోవిందన్ వ్యాఖ్యలపై కేరళ క్యాథలిక్ కాంగ్రెస్, తలస్సరీ ఆర్చిడయాసిస్ తీవ్రంగా మండిపడ్డాయి.

గోవిందన్ వ్యాఖ్యలు ఆయన హోదాకు తగనివని, అవివేకంతో కూడుకున్నవని కేరళ క్యాథలిక్ కాంగ్రెస్ ప్రతినిధి ఫాదర్ ఫిలిప్ కవియిల్ విమర్శించారు. గోవిందన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటారో లేదో ఆయన ఇష్టం. కానీ, పినరయి విజయన్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలా వద్దా అనే విషయం కూడా ఆయన ఆలోచించుకోవాలంటూ తీవ్ర హెచ్చరిక చేశారు. తలస్సరీ ఆర్చిడయాసిస్ కూడా ఘాటుగా స్పందించింది. బిషప్‌లు సిపిఎం పార్టీ ప్రధాన కార్యాలయం ఎకెజి సెంటర్ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలా అని ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పడం తమ బాధ్యత అని స్పష్టం చేసింది. అవకాశవాది అనే పదం గోవిందన్‌కు సరిగ్గా సరిపోతుందని, ఆయన వ్యక్తిగత బలహీనతలను ఇతరులకు ఆపాదించవద్దని హితవు పలికింది. గోవిందన్ వ్యాఖ్యలు ఆయన ప్రతిష్ఠకే కాకుండా, పార్టీకి, ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కూడా రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయని హెచ్చరించింది.

## చాట్‌జిపిటికి కొమ్ముకాస్తున్న యాపిల్

### యాపిల్ యాప్‌స్టోర్‌పై ఎలాన్ మస్క్ ఫైర్

**సియాటెల్, ఆగస్టు 12:** టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధ (ఎఐ) ఆధిపత్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది. టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్, టెక్ దిగ్గజం యాపిల్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ మంగళవారం న్యాయపరమైన చర్యలకు దిగుతామని హెచ్చరించారు. యాపిల్ తన యాప్ స్టోర్‌లో ఓపెన్ ఎఐకి చెందిన చాట్‌జీపీటీకి అనైతికంగా కొమ్ముకాస్తోందని, ఇది తమ సొంత ఎఐ స్టార్టప్ ఎక్స్ఎఐ ఎదుగుదలను అడ్డుకుంటోందని ఆయన మండిపడ్డారు. యాపిల్ ప్రవర్తిస్తున్న తీరు వల్ల, ఓపెన్‌ఎఐ తప్ప మరే ఇతర ఎఐ కంపెనీ యాప్ స్టోర్‌లో నంబర్ వన్ స్థానానికి చేరుకోవడం అసాధ్యంగా మారింది. దీనిపై ఎక్స్ఎఐ తక్షణమే చట్టపరమైన చర్యలు తీసు కుంటుందని మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్‌చేశారు. యాపిల్ ఈ విషయంలో చిన్నపాటి పక్షపాతం చూపడం లేదు, ఏకంగా వాళ్ల బరువునంతా మోసిందంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఎలాన్ మస్క్‌కు చెందిన ఎక్స్ఎఐ రూపొందించిన గ్రాక్, ఓపెన్‌ఎఐకి చెందిన చాట్‌జీపీటీ మధ్య పోటీ తీవ్రమవుతున్న తరుణంలో ఈ ఆరోపణలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## బంగారంపై సుంకాలు విధించం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టీకరణ



**వాషింగ్టన్, ఆగస్టు 12:** తమ దేశం దిగుమతి చేసుకునే వివిధ దేశాల వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ స్థాయిలో సుంకాలు విధిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దిగుమతి చేసుకొనే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయమై సందిగ్ధతనెలకొంది. దీనిపై ట్రంప్ వివరణ ఇస్తూ సుంకాలు విధించబోమని స్పష్టం చేశారు. అమెరికా కస్టమ్స్ విభాగం గత వారం విడుదల చేసిన ప్రకటనలో.. ఒక కేజీతోపాటు 100 ఔన్సుల (2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని పేర్కొంది.

ఇదే సమయంలో బంగారంపై సుంకాల విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇచ్చేందుకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేస్తారంటూ ఓ వైట్‌హౌస్ అధికారి వ్యాఖ్యలు చేయడం మార్కెట్ వర్గాల్లో మరింత గందరగోళానికి కారణమైంది. ఈ నేపథ్యంలో పసిడి ధర కూడా రికార్డు స్థాయి గరిష్ఠానికి చేరుకుంది. బంగారంపై సుంకాలు లేవంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్టు పెట్టిన వెంటనే ధర ఔన్సుపై 50 డాటర్ల మేర తగ్గింది. మరోవైపు స్విట్జర్లాండ్ నుంచి దిగుమతి చేసుకునే బంగారంపై 39 శాతం సుంకం విధించాలని అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల నిర్ణయించారు. అయితే, స్విస్ సహా అనేక దేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారం ఉత్పత్తులకు ప్రతీకార సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందా? అనే విషయంపై స్పష్టం లేదని తెలుస్తోంది.

13-08pg6exHMNWJQEP 10 Pg_13-08pg6exHMNWJQEP.qxd 8/13/2025 12:05 AM Page 1



# దొంగ ఓట్లు.. దొంగ నోట్లతోనే ఎన్డీయే ప్రభుత్వం అడ్డదారులు తొక్కుతోంది

**- వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని పెత్తనం చేస్తున్న మోడీ - అమరావతి పేరుతో అప్పులు తెస్తున్న చంద్రబాబు : అనంతపురం జిల్లా సిపిఐ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ**




**అనంతపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త బ్యూరో** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా దొంగ ఓట్లు దొంగ నోట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ తీవ్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా 25వ మహాసభలు జిల్లా కార్యదర్శి సి. జాఫర్ అధ్యక్షతన జరిగాయి.సందర్భంగా బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో వేలాది కులాలు, మతాలు భాషలు మాట్లాడే వ్యక్తులు ఉంటే హిందుత్వాన్ని పాటించాలని, ఆరెస్సెస్, బజరంగ్దళ్ పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్షన్ కమిషన్ ను తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని, రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించి ఎన్డీఏ ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న ఓటర్లను మాత్రం జాబితాలో చేర్చి ఎన్నికల నిర్వహించడం ఈసీ కి పరిపాటిగా మారిందని, దీనికి సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం చార్జి సీట్లు వేయడం బెదిరింపులకు దిగడం ఎన్డీఏ పెద్దలకు పరిపాటిగా మారిందని అన్నారు. గతంలో ఎలక్షన్ బూతుల్లో రిగ్గింగ్ జరిపే వాళ్ళని ఇప్పుడు ఓటరు జాబితాలోనే పేర్లు లేకుండా చేయడం చేస్తున్నారని గుర్తు చేశారు. బీహార్లో 65 లక్షల ఓట్లు గల్లంతయితే దీనిపై పార్లమెంటు స్తంభింప చేస్తూ ఉంటే మోడీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బెంగళూరులో మహదేవపుర లోక్సభ నియోజకవర్గంలో లక్ష ఓట్లకు పైగా గల్లంతయ్యాయని కాంగ్రెస్ అభ్యర్థి 34 వేల ఓట్ల మెజార్టీతో ఓడిపోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. రాహుల్ గాంధీ బయటపెట్టిన ఆధారాలకు ఈసీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎలక్షన్ కమిషన్ అధికారులు తేలు కుట్టిన దొంగలు లాగా ఉన్నారని గతంలో టిఎన్ శేషన్ చేపట్టిన సంస్కరణలను గుర్తు చేశారు. మోడీ , అమిత్షాలకు లొంగిపోయిన ఈసీ ప్రతిపక్ష ఆందోళనలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. సిబిఐ, ఈడి , ఐటి , ఎలక్షన్ కమిషన్ లాంటి వ్యవస్థలు అన్నిటినీ తమ గుప్పెట్లో పెట్టుకొని ప్రతిపక్షాలను నోరు మెదుపుకుండా చేస్తున్నారని అక్రమ కేసులు బనాయిస్తున్నారని , సిపిఐ మాత్రమే ధైర్యంగా మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. రైతుల సమస్యలు, ధరలు పెరుగుదల, ఉద్యోగాల కల్పన, నల్లధనం ఎక్కడికి పోయాయని నిలదీశారు. కమ్యూనిస్టులు రాబోవు రోజుల్లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆగస్టులో జరిగే రాష్ట్ర మహాసభలు డిసెంబర్లో జరిగే జాతీయ మహాసభల్లో పలు తీర్మానాలు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. చంద్రబాబు సర్కార్ తో ప్రజలకు ఒరిగిందేమిటి? రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని రామకృష్ణ అన్నారు. 164 సీట్లు ఇచ్చిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి చూపడం లేదన్నారు.



# విద్యుత్ లేని ఊరు నుంచి వచ్చాను విద్యుత్ సంస్కరణలు తెచ్చాను

**విజన్ తోనే అభివృద్ధి వెలుగులు సాధ్యం**

**యంగ్ ప్రొఫెషనల్స్ ప్రభుత్వానికీ.. నాకూ బలంగా ఉండాలి..**

**స్వర్ణాంధ్ర విజన్2047 యంగ్ ప్రొఫెషనల్స్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**విజయవాడ. ఆగస్టు 12,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ లేని ఊరు నుంచి వచ్చాను.. ఉమ్మడి రాష్ట్రంలోనే విద్యుత్ సంస్కరణలు తెచ్చానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. నిత్య విద్యార్థిగా ఉంటూ.. అభివృద్ధి గురించి నిరంతరం ఆలోచించడం వల్లే ఇది సాధ్యమైందని ముఖ్యమంత్రి వివరించారు. నియోజకవర్గాల వారీ సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించిన ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి పీజీ చేసిన ఒక యంగ్ ప్రొఫెషనల్ ను నియమిచింది. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాల వారీ విజన్ డాక్యుమెంట్లకు అనుగుణంగా పనిచేసేందుకు నియమితులైన ఈ యంగ్ ప్రొఫెషనల్స్ కు ప్రణాళిక శాఖ వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చింది. మంగళవారం సచివాలయంలోని ఐదో బ్లాకులో శిక్షణ ముగించుకున్న యంగ్ ప్రొఫెషనల్స్ తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో యంగ్ ప్రొఫెషనల్స్ కు సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.."నియోజకవర్గానికో యంగ్ ప్రొఫెషనల్ నియమించడం కొత్త విధానం. నేను తొలిసారి సీఎం కాగానే ప్రాధాన్యతాంశాలను గుర్తించి.. దానికి అనుగుణంగా ప్లానింగ్ చేసుకున్నాను. యంగ్ ప్రొఫెషనల్స్ కూడా వారికి కేటాయించిన నియోజకవర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి. స్థానికంగా ఉండే ఎమ్మెల్యే సహా మిగిలిన వారితో సంప్రదింపులు జరిపి నియోజకవర్గాల అభివృద్ధికి కచ్చితంగా ప్లానింగ్ చేసుకోవాలి. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా పనిచేస్తే... సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజలకు ఏది మంచిదో చెప్పాలి.. సరైన విధానాలు అవలంబించకపోతే ఎలాంటి పరిణామాలు వస్తాయో ప్రజలకు యంగ్ ప్రొఫెషనల్స్ వివరించాలి. ఎక్కడెక్కడ ఏయే సమస్యలు వస్తాయనే అంశంపైనా ముందుగా అంచనాలు వేయగలగాలి. ఈ ఏడాది వర్షపాతం చాలా తక్కువగా ఉంది.. అయినా ముందు చూపుతో నీటిని సద్వినియోగం చేసుకుని రిజర్వాయర్లను నింపాం. రికార్డు సమయంలో హంద్రీనీవా కాల్వల వెడల్పు పనులు పూర్తి చేసి.. నీటిని విడుదల చేశాం. ఫలితంగా రాయలసీమ సహా అన్ని ప్రాజెక్టుల్లో నీళ్ల సమృద్ధిగా ఉన్నాయి. రాష్ట్రంలోని మొత్తం ప్రాజెక్టులకున్న కెపాసిటీలో 80 శాతం మేర నీటిని నిల్వ చేసుకోగలిగాం. దీని వల్ల భూగర్భ జలాలు పెరిగాయి." అని సీఎం చెప్పారు. ప్రతి నియోజకవర్గానికీ ఓ బలం ఉంటుంది. అభివృద్ధికి దోహదపడే సహజ వనరులు ఉంటాయి. అలాంటి వాటిని యంగ్ ప్రొఫెషనల్స్ గుర్తించి.. అధ్యయనం చేయాలి. ఆ వనరుల ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్దం చేయాలి. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కావాల్సిన చర్యలన్నీ మేం చేపడుతున్నాం. రాష్ట్రంలోని రోడ్ల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఖర్చు పెడుతున్నాం.. పాత్ హోల్స్ నిమిత్తమే రూ.1000 కోట్లు ఖర్చు పెట్టాం. జాతీయ రహదారులను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నాం.. ఏపీలో రోడ్లు అమెరికా స్థాయిలో ఉంటాయని నితిన్ గడ్కరీ చూడా చెప్పారు. విద్యుత్ రంగంలో గ్రీన్ ఎనర్జీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. టెక్నాలజీని అన్ని రంగాల్లో వినియోగించుకుంటున్నాం. రాష్ట్ర సమగ్ర, సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాం. ఇలా జరుగుతున్న అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలను యంగ్ ప్రొఫెషనల్స్ నిరంతరం చూసుకుంటూ ఉండాలి. యంగ్ ప్రొఫెషనల్స్ కు ఇదో అద్భుతమైన అవకాశం.. మంచి అనుభవం కూడా వస్తుంది. ఇన్నాళ్లు సీఎంగా పని చేసిన నాకు ఎంత అనుభవం వచ్చిందో... మీకూ అంతే అనుభవం వస్తుంది. యంగ్ ప్రొఫెషనల్స్ గా విధులు చేరాక.. ఇబ్బందులూ ఎదురవుతాయి.. ప్రజా ప్రతినిధులను అధికారులను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి.



## భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం

**సమగ్ర విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్తబ్యూరో** రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం వేపచర్ల సమీపంలోని కొండగుట్టల ప్రాంతాల్లో పేలుడు పదార్థాలు ఉన్న డంప్‌ను మంగళవారం కనుగొని ఎస్ఐ పి.లక్ష్మణరావు సీజ్ చేసినట్లు సమాచారం. 90 డిటోనేటర్లు, 9 ఎంఎం రౌండ్ల 70, ఐరన్‌బాల్స్ 20 ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కొండగుట్ట ప్రాంతంలో పేలుడు పదార్థాలను ఎవరు డంప్ చేశారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డిపై సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరా ఫైర్

**- గవర్నర్ పదవి ఆశతో రాహుల్‌పై ఆరోపణలు చేస్తున్నావా.. కిరణ్**

**- మీరు సిఎం ఎలా అయ్యారో మీకు నాకు తెలుసు**



**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్తబ్యూరో** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిపై రాష్ట్ర మాజీ మంత్రి సీడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి ఫైర్ అయ్యారు. కిరన్‌కుమార్‌రెడ్డిపై శటైర్లు వేశారు. ఒక వీడియోద్వారా రఘువీరారెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు సంధించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలివితేటలు లేవని మాలాంటివారిని తన పక్కన పెట్టుకోవాలని కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపణలు చేయడాన్ని రఘువీరారెడ్డి తప్పుబట్టారు. కిరణ్‌కుమార్‌రెడ్డిని సీఎం స్థానంలో కూర్చోబెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్న విషయం గమనించాలన్నారు. మీ తెలివి తేటలతో పార్టీని వదిలేసి మరో పార్టీకి వెళ్లారని మీరు సీఎం ఎలా అయ్యారో మీకు నాకు తెలుసని, ఇప్పుడు ఏదో పదవి కోసం ఇంత కకృత్తి పడాలా కిరణ్ అంటూ మాజీ మంత్రి రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శిస్తే ఏదో చిన్న రాష్ట్రానికి గవర్నర్ పదవి వస్తుందని ఆశతో ఉన్నట్లు ఉన్నావని ఆయన ఆరోపించారు. మీకు అన్నం పెట్టిన చేతిని నరికి వేయడం అనేది ముమ్మాటికి తప్పు కిరణ్ కుమార్‌రెడ్డి అంటూ ఆయన ధ్వజమెత్తారు. పదవులు వస్తాయి పోతాయి, కాని గౌరవాన్ని కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తున్నది ఎలక్షన్ కమిషన్‌ను ప్రశ్నిస్తుంటే మీకేమిటి నొప్పి అని అడుగుతున్నానంటూ మాజీ మంత్రి రఘువీరారెడ్డి నిలదీశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫైటర్ అని అతను పదవుల కోసం ఆరాటపడటం లేదని, ఎన్నో త్యాగాలకు వారి కుటుంబం సిద్దపడిందని ఆయన గుర్తు చేశారు.

## వేదోక్తంగా సంకటహర చతుర్థి పూజలు



**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 11, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో సంకటహర చతుర్థి పూజాదికాలు వేదోక్తంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గణేశ హోమంలో ఇఓ వికె శీనా నాయక్ పాల్గొన్నారు. దేవస్థానం స్థానాచార్యులు, వైదిక కమిటీ సభ్యులు ఆగమశాస్త్ర ప్రకారం గణేశునికి అభిషేకం నిర్వహించి చూడముచ్చటగా అలంకరించారు. అనంతరం ధూప, దీప నివేదనలను సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

## గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ కామరాజు మృతి



**తిరుపతి,ఆగస్ట్ 12ప్రభాత వార్త:** తిరుపతి జిల్లా అలిపిరి పోలీస్ స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ కామరాజు గుండె పోటుతో మంగళవారం ఉదయం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన పోలీస్‌శాఖలో మంచి వ్యక్తిగా, సమర్ధవంతమైన విధులు నిర్వహించారు. పై అధికారుల ఆదేశాలను పాటించి విధుల్లో నిజాయితీగా వ్యవహరించారు. ఆయన మృతి పట్ల తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఏఎస్పీలు వెంకట్రావ్, రవిమనోహరచారి, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం, వెంకట నారాయణ(ఎస్‌బి),అలిపిరి సిఐ రామ్‌కిశోర్, స్టేషన్ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి సానుభూతితెలిపారు. మంచి ఉద్యోగిని కోల్పోయామని కన్నీటిపర్యంతమయ్యారు. ఆయన తిరుపతి జిల్లాలో వెస్ట్, తిరుచానూరు పోలీస్‌స్టేషన్‌లలో పనిచేశారు. అలిపిరి స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## ప్రపంచస్థాయి ఆధునిక మ్యూజియంగా అభివృద్ధి

**- అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుమలలోని ఎస్వీ మ్యూజియంను ప్రపంచస్థాయి ఆదునీక మ్యూజియంగా అభివృద్ధిచేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి సూచించారు. తిరుమల ఆలయం సందర్శన అనంతరం అదే అనుభూతి భక్తులకు కలిగేలా ఇక్కడ ఆలయానికి సంబంధించిన, స్వామివారికి చెందిన అన్ని వస్తువులు ప్రదర్శన ఉండాలన్నారు. ఎస్వీ మ్యూజియం అభివృద్ధిపై మంగళవారం రాత్రి ఆయన అన్నమయ్యభవనంలో అధికారులతో కలసి సమీక్షించారు. పనులను నిర్ధేశిత గడువులోపు పూర్తిచేయాలన్నారు. మ్యూజియం గైడ్స్,భద్రత, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో ఐటి జిఎం ఫణికుమార్‌నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, చీఫ్ మ్యూజియం అధికారి సోమన్నారాయణ,పిఆర్ఒ నీలిమ తదితరులుపాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులో 13 కిలోల గంజాయి స్వాధీనం

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 12. ప్రభాతవార్త :** డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ వద్ద 13.3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిర్దిష్ట నిఘా సమాచారం ఆధారంగా, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు, బ్యాంకాక్ నుండి హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంత ర్జాతీయ విమానాశ్రయా నికి వస్తున్న ఒక భార తీయ మహిళా ప్రయాణి కురాలిని అదు పులోకి తీసుకున్నారు. ప్రయాణి కుడి చెక్ఇన్ బ్యాగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ఆ వస్తువులో ఆకుపచ్చని ముద్ద పదార్థం ఉన్న 20 ప్యాకెట్లు బయటపడ్డాయి. క్షేత్ర పరీక్షలో ఆ పదార్థం గంజాయిగా నిర్ధారించ బడిందని తెలిపారు. నిం దితుల వద్ద స్వాధీ నం చేసుకున్న పదార్థం విలు వ బహిరంగ మార్కెట్లో 713.3 కోట్ల చేస్తుందని తెలిపారు. ప్యాకేజింగ్ మెటీరియల్‌తో పాటు స్వాధీనం చేసుకు న్నారు. 1985 నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టంలోని నిబంధనల కింద ప్రయాణికుడిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో ఫ్లయింగ్ ఐసియు అమలుకు చర్చలు

**విజయవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ట్రామా కేర్‌ను వేగవంతం చేయడానికి ఫ్లయింగ్ ఐసియు ఎయిర్ అంబులెన్స్‌ను ప్రారంభించాలని ఏపి ప్రభుత వ్వంకు ఐసిఎటిటి ప్రతిపాదన చేసింది. ఈ మేరకు చర్చలు జరుగుతున్నట్లు వ్యవస్థాపక డైరెక్టర్లు డా రాహుల్‌సింగ్ సర్దార్, డా శాలిని నల్వాడ్ లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ ప్రారంభించడానికి సిద్దంగా వున్నామన్నారు. ఇప్పటికే మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ నిధులతో నడిచే పిఎం శ్రీ ఎయిర్ అంబులెన్స్ సేవగా విజయవంతంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌కింద ప్రమాద బాధితులను ఉచితంగా ఎయిర్ లిఫ్ట్ చేస్తామన్నారు. దక్షిణ చత్తీస్‌ఘడ్‌లో ఏరో మెడికల్ రెస్క్యూ ఆపరేషన్లలోని పూర్వ అనుభవంతో ఇదే మోడల్‌ను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయాలని లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. యుకెలో శిక్షణ పొందిన వ్యవస్థాపకులు తమ సుశిక్షుతులైన ఏరో మెడికల్ కమాండోలు ప్రమాదస్థలం లోని రోగిని రక్షించడానికి ఎయిర్ లిఫ్ట్ చేసి 30 నిముషాల్లో ఆసుపత్రికి తరలిస్తామన్నారు.



ఎయిర్ అంబులెన్స్‌లో మెడికల్ సర్వీసెస్ అందిస్తున్న దృశ్యం

## రామడు మతిస్థిమితం లేకనే వాలిని వధించాడా!

**తమిళ కవి వైరముత్తు వివాదాస్పద వ్యాఖ్యలు**

**హిందూ వ్యతిరేకి అంటూ ధ్వజమెత్తిన బిజెపి**

**చెన్నై, ఆగస్టు 12:** ప్రముఖ తమిళ కవి, సినీ గేయ రచయిత వైరముత్తు శ్రీరాముడిపై చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. సీతాదేవితో విడిపోయిన తర్వాత శ్రీరాముడు తన మానసిక సమతుల్య తను కోల్పోయాడని ఆయన చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ తీవ్రంగా స్పందించింది. చెన్నైలో కంబర్ కజగం నిర్వహించిన ఒక కార్యక్రమంలో వైరముత్తు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంబ రామాయణంలోని ఒక కోణాన్ని వివరించారు. వాలిని శ్రీరాముడు చాటుగా దాడి చేసి చంపినప్పుడు ఎవరూ క్షమించలేదు. కానీ కవి కంబన్ మాత్రం రాముడిని క్షమించాడు. ఎందుకంటే, సీతా వియోగంతో రాముడు మతి స్థిమితం కోల్పోయాడని, అందుకే అలా ప్రవర్తించాడని కంబన్ భావించాడు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 84 ప్రకారం మానసిక స్థితి సరిగా లేని వ్యక్తిని శిక్షించలేమని కంబన్ ఆనాడే చెప్పకనే చెప్పాడని వైరముత్తు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై తమిళనాడు బిజెపి అధ్యక్షుడు నాయినార్ నాగేంద్రన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరముత్తు వ్యాఖ్యలు పూర్తిగా హిందూ వ్యతిరేకమని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. లౌకికవాదం గురించి మాట్లాడే డిఎంకె పార్టీ, ఈ వ్యాఖ్యలను ఎందుకు ఖండించడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైరముత్తు వివాదాల్లో చిక్కుకోవడం ఇది మొదటిసారి కాదు. గతంలో ఆయన ఆండాళ్‌ను 'దేవదాసి'గా అభివర్ణిస్తూ చేసిన వ్యాఖ్యలు కూడా పెను దుమారం రేపాయి. తమిళనాడు రాజకీయాల్లో శ్రీరాముడిపై వివాదాస్పద వ్యాఖ్యలు కొత్తేమీ కాదు. గతంలో మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం. కరుణానిధి సైతం రామసేతు నిర్మాణంపై స్పందిస్తూ, అంత గొప్ప బ్రిడ్జి కట్ట దానికి రాముడు ఏ ఇంజనీరింగ్ కళాశాలలో చదివాడు అని వ్యంగ్యంగా ప్రశ్నించడం చర్చకు దారితీసిన విషయం తెలిసిందే.

# రికార్డు టైమ్‌లో రాజధాని నిర్మాణాలు పూర్తి చేయండి

**- రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**విజయవాడ. ఆగస్టు 12 ,ప్రభాతవార్తప్రతినిధ:** రికార్డు టైమ్ లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్ లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు. రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. రాజధాని అమరావతిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏమేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సంస్థలకు స్థలం ఇచ్చేస్తేనే పని పూర్తి కాదని వీటికి అనుసంధానంగా పెట్టుబడులు, వెంచర్లు కూడా రావాలన్నారు. ఒక్కో ఇటుకా పేరిస్తేనే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని సీఎం అన్నారు. రాజధాని నగరంలో పెట్టుబడులతో పాటు నగరాభివృద్ధి కూడా జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. పెద్ద ప్రాజెక్టులను సీబీఎన్ మాత్రమే సమర్ధంగా చేయగలుగుతారని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ కూడా చెప్పారని.. ఈ క్రెడిబిలిటికి నష్టం కలగకుండా చూడాలన్నారు. అమరావతిలో స్పోర్ట్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆస్పత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.

## సోనియా, రాహుల్‌గాంధీతో పిసిసి ఉపాధ్యక్షుడు అజారుద్దీన్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నుంచి టికెట్ ఆశిస్తున్న పిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మహమ్మద్ అజారుద్దీన్ మంగళవారం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, విపక్ష నేత రాహుల్‌గాంధీలో భేటీ అయ్యారు. ఈసందర్భం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తీరును వివరించారు. ఈసందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రాబోయే ఉప ఎన్నికపై ఎవరికి సందేహం అవసరం లేదని కాంగ్రెస్ అధిష్టానం టికెట్‌నుతనకే కేటాయిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బడ్జెట్ స్కూళ్లకు ప్రభుత్వ సహకారం అవసరం

**హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బడ్జెట్ స్కూళ్లకు ప్రభుత్వ సహకారం అందడం లేదని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ(బి స్మార్ట్) సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్‌రెడ్డి, రాష్ట్ర ఉపా ధ్యక్షులు గుజ్జ సత్యం, ప్రధాన కార్యదర్శి జగ్గ మల్లారెడ్డి అన్నారు. మంగళ వారం నిజామాబాద్ జిల్లా,ఆర్మూరులో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసో సియేషన్ ఆఫ్ తెలంగాణ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కి మాజీమంత్రి కెటిఆర్ లీగల్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇటీవల సిట్ విచారణకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కెటిఆర్.. బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే బండి సంజయ్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆయనకు కెటిఆర్ లీగల్ నోటీసులు పంపించారు. ఒక ప్రజాప్రతినిధిపై ఇలా అసత్య ఆరోపణలు చేయడం ఎంత వరకు సమంజసమని అని కెటిఆర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంజయ్ అసత్యాలు మాట్లాడారని నోటీసులో పేర్కొన్నారు. కేంద్ర మంత్రిగా బాధ్యతా యుతమైన పదవిలో ఉండి.. బాధ్యతరహిత్యంగా మాట్లాడారు.

# ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలి



**అటవీ, రెవెన్యూ భూముల హద్దులు నిర్ధారించాలి ..**

**అడవిజంతువుల దాడి బాధితులకు తక్షణ పరిహారం**

**అధికారుల ప్రమోషన్లు.. అవార్డులకు ప్రతిపాదనలు పంపాలి**

**అటవీ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 12:** రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సిఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

ఇందుకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. కేంద్ర అటవీ, పర్యా వరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అటవీ శాఖలో అధికారుల కొరతపైనా సీఎం ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్‌ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు. అటవీ శాఖలో ప్రమోషన్లు... ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు.

సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎలుసింగ్ మేరు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మెయింటనెన్స్‌డిపోను తనిఖీ చేస్తున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ

## రైల్వే మెయింటెనెన్స్ డిపో తనిఖీ

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 12, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మంగళవారం మౌలాలీలోని ట్రైన్ సెట్ మెయింటెనెన్స్ డిపోను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్ ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ డిపోలో చేపడుతున్న వందే భారత్ రైళ్లు, ఎం.ఎం.టి.ఎస్, ఈ.ఎం.యూ ల తనిఖీ,నిర్వహణ షెడ్యూల్‌లను సమీక్షించారు.అదేవిదంగా ఆయన వందే భారత్ రైలును క్షుణ్ణంగా తనిఖీ చేసి, కొనసాగుతున్న నిర్వహణ కార్యకలాపాలను నిశితంగా సమీక్షించారు. డిపోలోని ఇతర సౌకర్యాలను కూడా ఆయన పరిశీలించారు. వాటిలో పిట్ వీల్ లేత్, ఫ్లాష్ బట్ వెల్డింగ్ ప్లాంట్ లను తనిఖీ చేసి కార్యాచరణ సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనం తరం జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సిబ్బందితో సంభాషించారు. భద్రత, సామర్థ్యం అధిక ప్రమాణాలను నిర్వహించాలని వారికి సూచించారు. జనరల్ మేనేజర్ పర్యావరణ హిత వాతావరణాన్ని ప్రోత్సహించడానికి మొక్కలు నాటారు. అధికారులతో తదుపరి అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు.

## బిసిలకు క్షమాపణ చెప్పి బిఆర్ఎస్ సభ పెట్టాలి

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బిసిలకు క్షమాపణ చెప్పి బిఆర్ఎస్ నేతలు సభ నిర్వహించుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విలీనం కోసం బిజెపితో లోపాయికారీ ఒప్పదం పెట్టుకొని డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గతంలో ప్రజా సమస్యల కోసం వేదికలు ఉండేవి కావని, పదేళ్ల పాలనలో గడిల పాలన, ఫాం హౌస్ పాలనకి చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని అన్నారు. బిఆర్ఎస్ హయంలో ప్రగతి భవన్‌లోకి సామాన్యుడికి ప్రవేశం లేదని, ధనవంతులకే ఖరీదైనకార్లలో ఎంట్రీ ఉండేదన్నారు. ప్రజల సమస్యల కోసం అందుబాటులో ప్రజా ప్రతినిధుల కార్యక్రమం ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గాంధీభవన్ ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మారిందని, పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం బిసిలను పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. కుల గణనలో కెసిఆర్ కుటుంబం పాల్గొనలేదు. బిసి సభ పెట్టడా నికి బిఆర్ఎస్ నేతలకు ఏం అర్హత ఉందన్నారు. బిసి సభ కోసం ఫాంహౌస్‌లో వినోద్, కెసిఆర్, హరీశ్‌రావుతో కెసిఆర్ చర్చలు జరపడం విడ్డూరంగా ఉందన్నారు.



బిసిల యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో గుజ్జ కృష్ణ తదితరులు

## పార్టీపరంగా 42శాతం టిక్కెట్లు అంటే ఒప్పకోం

**హక్కుగా రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే : ఎంపి ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బీసీ బిల్లుల అమలు కోసం ప్రజా పోరాటంతోపాటు అవసరమైతే న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉందని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. మంగళవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఎల్.శ్రావణి. తంగెళ్లమూడి నందగోపాల్‌తో కలిసి బీసీల యుద్ధభేరి పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రిజర్వేషన్లు పెంచడానికి న్యాయ, చట్టపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగా వుందన్నారు. పార్టీ పరంగా 42శాతం టికెట్లు ఇస్తామంటే ఒప్పుకునేది లేదని, చట్టపరంగా హక్కుగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ఈ నెల 31న నగరంలోని రవీంద్రభారతిలో బిసిల యుద్ధబేరి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, జిల్లాపెల్లి అంజి, శ్రావణి, పి.సుధాకర్, చెరుకు మణికంఠ, కరుణ, కవిత, పగిళ్ల సతీష్, హరి, తిలక్ సింగ్, శివ, చాలయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాహిల్స్‌లో హైటెన్షన్

**పెద్దమ్మగుడిలో కుంకుమార్చనకు బిజెపి నేతలు పిలుపు**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హౌజ్ అరెస్టు**

**అరెస్టును ఖండించిన బిజెపి నేతలు**



**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావును పోలీ సులు గృహ నిర్బంధనం చేశారు. దీంతో మంగళవారం బంజారాహిల్స్ లో హైటెన్షన్ నెలకొంది. రోడ్‌నెంబర్ 12 ఎమ్మెల్యే కాలనీలో పెద్దమ్మ గుడిలో కుంకుమార్చన పూజ నిర్వహించాలని బిజెపి, హిందు సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో పోలీ సులు అప్రమత్తమయ్యారు. బంజారాహిల్స్ కు వెళ్లే ఇన్ని దారులను మూసివేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా పెద్దమ్మ ఆలయం దగ్గర భారీగాపోలీసులు మోహరించారు. గత కొద్ది రోజుల క్రితం దుండగులు ఈ ఆల యాన్ని ధ్వంసం చేయడంతో వివాదం నెలకొంది. మరోవైపు నగర వ్యాప్తంగా బిజెపి లీడర్లు, హిందూ సంఘాల నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పె ద్దమ్మ గుడికి వెళ్తారన్న సమా చారం ఉండ దంతో ఆయన్ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తా ర్నాకలోని ఆయన నివాసం లోనే గృహ నిర్బం ధం చేశారు. అయి తే పోలీసుల తీరుపై బిజెపి నేతలు అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్బంధ చర్యలు పనికిరావని హెచ్చరించారు.

**గుడిని కూల్చిన గూండాలను అరెస్ట్ చేయరెందుకు?: కేంద్ర మంత్రి బండి సంజయ్**

బంజారాహిల్స్ పెద్దమ్మ గుడివద్ద హిందూ సంఘాలు నిర్వహించే కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్లే కార్యక్రమం లేకపోకపోయినా రామ చందర్ రావును అడ్డుకోవడంపైనా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో బిజీగా ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ విషయం తెలిసిన వెంటనే తీవ్రంగా స్పందించారు. పెద్దమ్మ గుడికి హిందువులు పోతే తప్పేంది? రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? భాగ్యనగర్ లో హిందూ సంఘాలను, బిజెపి కార్యకర్తలందరినీ అరెస్ట్ చేయడం మూర్ఖత్వం అని పేర్కొన్నారు. ఒక పథకం ప్రకారమే కాంగ్రెస్ వ్యవహరిస్తున్నట్లు కన్పిస్తోందన్నారు. పెద్దమ్మ గుడిని కూల్చిన గూండాలను అరెస్ట్ చేయకుండా శాంతియుతంగా పూజలు నిర్వహించే హిందూ సంఘాల నాయ కులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడం దుర్మార్గం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇట్లాంటి కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. రాంచందర్‌రావు అరెస్టును మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభా కర్, గువ్వల బాలరాజు ఖండించారు. నిర్బంధాలతో కార్యక్రమాలను అడ్డుకోవాలని చూడడం దురదృష్టకరమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, హర్ ఘర్ తిరంగా యాత్ర రాష్ట్ర ప్రముఖ్ డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. బిజెపి నాయకులను పోలీసులు హౌస్ అరెస్టులు, నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి అన్నారు.

## 'కొన్ని మాటలు యాది పెట్టుకోండి, మరికొన్ని రాసి పెట్టుకోండి'

**బిజెపిలో చేరుతున్న వారికి రాజాసింగ్ హెచ్చరికలు**

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బిజెపిలో చేరుతున్న వారికి గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ హెచ్చరికలు జారీ చేశారు. బీజేపీ పార్టీలో చేరుతున్న వారికి స్వాగతం సుస్వాగతం.. పార్టీలో చేరే ముందు కొన్ని మాటలు యాది పెట్టుకోండి, మరికొన్ని రాసి కూడా పెట్టుకోండి అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.బీజేపీ పార్టీలో చేరిన తర్వాత మీరు కోరుకున్నది మీ అసెంబ్లీ, మీ జిల్లా, మీ పార్లమెంటరీ నియోజకవర్గంలో జరగదని చెప్పారు. మీపైన విశ్వాసం పెట్టుకొని మీ కార్యకర్తలు బీజేపీలో చేరిన తర్వాత మీరు వారికి ఏ పదవి కూడా ఇప్పించలేరని పేర్కొన్నారు. బీజేపీలో చేరేముందు కొంత మందితో చర్చలు చేసుకొని రండి అని రాజా సింగ్ సూచనలు చేశారు. ఇటీవల రాజా సింగ్ బీజేపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ వెయ్యనివ్వలేని కారణంగానే రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.

"బీజేపీలో వేరే పార్టీ నుంచి చాలామంది చేరుతున్నారు. బీజేపీ పార్టీలో చేరుతున్న వారికి స్వాగతం సుస్వాగతం. బీజేపీలో చేరే ముందు కొన్ని మాటలు యాది పెట్టుకోండి, రాసి కూడా పెట్టుకోండి.



బీజేపీలో చేరిన తర్వాత మీరు కోరుకున్నది మీ అసెంబ్లీలో, మీ జిల్లాలో, మీ పార్లమెంటరీ నియోజక వర్గంలో జరగదు. మీపైన విశ్వాసం పెట్టుకొని మీ కార్యకర్తలు బీజేపీలో చేరిన తర్వాత వారికి ఏ పదవి కూడా ఇప్పించలేరు. ఎన్నికల ముందు మీకే టికెట్ వస్తదని గ్యారెంటీ కూడా ఉండదు. బీజేపీలో ఈ రోజు మీరు చేరుంటారు కదా. మొదట్లో ఫస్ట్ సీట్లో మీరు ఉంటారు కానీ తర్వాత లాస్ట్ సీట్లో ఉంటారు. బీజేపీలో చేరిన తర్వాత కొన్ని అలవాట్లు మీరు చేసుకోవాలి. కొన్ని బాధలు కూడా భరించే శక్తి కూడా మీలో పెంచుకోవాలి" అని ఎమ్మెల్యే రాజా సింగ్ అన్నారు.

'మా అసెంబ్లీలో 11 యేళ్లుగా వారి అణచివేతను ఎదుర్కొంటున్నాము. మా జిల్లా, డివిజన్, నియోజకవర్గంలో వాళ్ల వ్యక్తి ఉంటాడు. మేము కోరుకున్నా మమ్మల్ని మూడుసార్లు ఎమ్మెల్యేగా చేసిన మా కార్యకర్తల కోసం ఏమీ చేయలేకపోయాము. గోషామహల్ అసెంబ్లీ నుంచి బిజెపిలో చేరే ముందు కొంతమందితో మీరు మాట్లాడి.. చేరిన తర్వాత ఏమైతదని కనుక్కోండి. విజయ శాంతి, జితేందర్‌రెడ్డి, నాగం జనార్దన్‌రెడ్డి.. చాలామంది వేరే పార్టీ నుంచి బీజేపీలో చేరిన తర్వాత ఎందుకు వెళ్లిపోయారో కనుక్కోండి. నా పర్సనల్ విజ్ఞప్తి ఏంటంటే?.. అలాంటి వారితో ఒక్కసారి మాట్లాడండి. హిందుత్వానికి, దేశా నికి, సమాజానికి చాలా మంచిపనులు చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ. కానీ తెలంగాణలో బీజేపీ కొందరి వల్ల సర్వనాశనం అవుతోంది. బీజేపీలో మేము ఏది చెప్తే అదే అయితది, మేము ఏది రాస్తే అదే రాజ్యమైతది అనుకునే వ్యక్తుల వల్లనే పార్టీ సర్వనాశనం అవుతుంది. ఈరోజు కాకపోతే రేపు తెలంగాణలో రాక్షసులు నాశనమవుతారు. కార్యకర్తల ఆశీస్సులతో బీజేపీ తెలంగాణను పాలి స్తుంది. తెలంగాణలో సీఎం బీజేపీ నుంచే వస్తారు' అని ఎమ్మెల్యే రాజాసింగ్ చెప్పుకొచ్చారు.

## వికారాబాద్ కలెక్టరేట్‌లో ఎసిబి సోదాలు

**రూ.15 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహిళా ఉద్యోగి**

**వికారాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఎసిబి సోదాలు జరగడం తీవ్రకలకలం రేపింది. ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ అధికారులకు చిక్కారు. వికారాబాద్ జిల్లా కలెక్ట రేట్‌లోని రెవెన్యూ సెక్షన్‌లో జూనియర్ అసిస్టెంట్ సుజాత రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు చిక్కింది. ఎసిబి డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నవాబ్‌పేట మండలం వట్టిమీనపల్లికి చెందిన ఓ రైతు రెండెకరాల అసైన్డ్ భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జాకు యత్నించాడు. బాధితుడు నవాబుపేట తహసీల్దార్‌ను ఆశ్రయించగా కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డర్ కాపీ తీసుకురావాలన్నారు. అందుకోసం రెవె న్యూ సెక్షన్‌లోని జూనియర్ అసిస్టెంట్ సుజాతకు బాధితుడు రూ.5 వేలు ఆన్లైన్ పేమెంట్ చేశాడు. ఆర్డర్ కాపీని మళ్లీ నవాబుపేట్ తహసీల్దార్ కార్యాలయానికి పంపాలంటే మరో రూ.20 వేలు ఇవ్వాలనడంతో రూ.15 వేలు ఇస్తానని బాధితుడు బేరం కుదుర్చుకున్నాడు. ఆ తర్వాత బాధితుడు ఎసిబి అధికారుల ను ఆశ్రయించి వారి సూచన మేరకు మంగళవారం జూనియర్ అసిస్టెంట్ సుజాతకు రూ.15 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టు నకున్నారు. నిందితురాలిని విచారిస్తున్నామని, ఆ తర్వాత ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్‌కుమార్ తెలిపారు.



లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు చిక్కిన జూనియర్ అసిస్టెంట్ సుజాత

**ఆన్‌లైన్ లంచం.. పట్టుబడ్డ సర్వేయర్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నగదు రూపంలో లంచం తీసుకుంటే దొరికిపోతానని, డిజిటల్ మార్గంలో లంచం తీసుకున్న ఓ అధికారిని ఎసిబి అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా పని చేస్తున్న సునీల్ ఓ బాధితుని వద్ద ఫోన్‌పే ద్వారా తీసుకోగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. బాధితుడు తన భూమి సర్వే కోసం 8 నెలల క్రితం దరఖాస్తు చేసుకోగా సర్వే రిపోర్ట్ కోసం సర్వేయర్ రూ.20వేల లంచండం డిమాండ్ చేశారు. బాధితుడు రూ.10 వేలు ఫోన్‌పే ద్వారా, ఓ ప్రైవేట్ వ్యక్తి సర్వేయర్ ద్వారా ఫోన్‌పే చేయించుకుని సర్వే చెయ్యకపోవడంతో ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. ప్రైవేట్ సర్వేయర్ రాజేందర్ రెడ్డి నుండి 10 వేల రూపాయలు జూలై 9న ఫోన్‌పే చేయించుకున్నారు. దీంతో కాల్ రికార్డింగ్స్, ఫోన్ పే ట్రాన్స్ సాక్షన్స్ ఆధారంగా సర్వేయర్ సునీల్, ప్రైవేట్ సర్వేయర్ ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎసిబి డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.





ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, షఫీ, మల్లికార్జుజ్ తదితరులు

## దివ్యాంగుల పెన్షన్ ఆరు వేలకు పెంచి తీరుతాం

**లేకుంటే నేనే రాజీనామా చేస్తా**

**రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య**

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో దివ్యాంగుల పెన్షన్ రూ.6వేలు కచ్చితంగా పెంచుతామని దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో స్థానిక సంస్థల్లో దివ్యాంగుల రిజర్వేషన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో 'దివ్యాంగుల హక్కులు సంక్షేమం, రాజకీయ అవకాశాలు' పై రాష్ట్ర సదస్సు జరిగింది. చైర్మన్ వీరయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చేసిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచకొంటే తాను పదవికి రాజీనామా చేస్తానని...కేంద్రం రూ.3వేలకు పెన్షన్ పెంచకొంటే తమరు పార్టీ పదవికి రాజీనామా చేసే దమ్ముందా అని బిజెపి నేతలకు సవాల్ విసిరారు. కేంద్ర ప్రభుత్వం 80 శాతం పైబడి అంగవైకల్యం ఉంటేనే దివ్యాంగులుగా గుర్తిం చి, 20 వేల మందికి నెలకు రూ.300 చొప్పున పెన్షన్ ఇస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం 40శాతం పైబడి అంగవైకల్యం ఉన్న దివ్యాంగులకు నెలకు రూ.4,016 పెన్షన్ ఇస్తున్నదని తెలిపారు. సమావేశంలో కమిటీ చైర్మన్ షఫీ, వైస్ చైర్మన్ ధ్యనంపల్లిమల్లికార్జున్, ఎన్పీఆర్‌డి ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు తుడుం రాజేందర్‌తోపాటు వివిధ జిల్లాల నుంచి 150 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.



వెండి ఆభరణాలు దోచుకుంటున్న దృశ్యం

# సినీఫక్కీలో జ్యుయెలరీ దుకాణం దోపిడి

**తుపాకీతో కాల్పులు జరిపి ఆభరణాలు చోరీ**

**పట్టపగలు పది నిమిషాలు బీభత్సం**

**హైదరాబాద్ చందానగర్‌లో దోపిడీదొంగల స్వైరవిహారం**

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి, శేరిలింగంపల్లి) ఆగస్టు 12, ప్రభాతవార్త :** పట్టపగలు సినీఫక్కీలో తుపాకీ ఎక్కుపెట్టి దోపిడీ దొంగలు పదినిమిషాలపాటు బీభత్సం సృష్టించారు. ప్రతినిత్యం లక్షలాది వాహనాలు తిరుగాడే జాతీయ రహదారిని ఆనుకొనివున్న జ్యుయెలరీ షాపులో చొరబడి అందినకాడికి దోచుకున్నారు. అడ్డొచ్చిన సిబ్బందిపై కాల్పులు జరిపి భయభ్రాంతులకు గురి చేశారు. భయంతో వణికిపోయిన సిబ్బంది ఒక్కసారిగా పరుగులు తీయగా తమ పని ముగించుకొని నింపాదిగా వెళ్లిపోయారు. సైబరాబాద్ పరిధిలోని చందానగర్ ఖజానా జ్యుయెలరీలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా వున్నాయి. చందానగర్ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఖజానా జ్యువెలరీ షాపులో మంగళవారం ఉదయం ఆరుగురు దొంగలు అకస్మికంగా చొంబడ్డారు. ఉదయం 10:35 నిముషాలకు అప్పుడే షాపు ఓపెన్‌చేసి ప్లెడ్జ్ చేస్తున్న సిబ్బందిపైకి ఒక్కసారిగా దూసుకువచ్చిన ఆరుగురు దుండగులు రెండు రౌండ్ల కాల్పులు జరిగపారు. తుపాకీ పేల్చి సీసీ కెమారాలను ధ్వంసం చేశారు. తొలుత తుపాకీతో బెదిరించిన దుండగులు సిబ్బందిని లాకర్ కీ అడిగారు వారు కీ ఇవ్వకపోవడంతో డిప్యూటీ మేనేజర్ సతీశ్ పై కాల్పులు జరిపారు. కాగా జ్యూవెలరీ షాపు లోపల బంగారు అభరణాలకు సంబం ధించిన స్టాల్ ్స విరగగొట్టి సిబ్బందిపై దాడులకు పాల్పడ్డారు.

**పది నిమిషాల్లో పని ముగించారు..**

ఖజానా జ్యుయెలరీలో సినీఫక్కీలో సాగిన దోపిడీ అంతా పదినిముషాల్లోనే జరిగిపోయింది. సరిగ్గా ఉదయం 10:35 నిముషాలకు ఖజానా జ్యువెలరీ షాపులోకి ప్రవేశించిన ఆరుగురు దుండగులు ముఖానికి మాస్కులు ధరించి ఒక్కొక్కరుగా లోపలికి చేరుకున్నారు. ముందుగా ఇద్దరు దుండగులు లోనికి ప్రవేశించారు. ఆ తరువాత ఇద్దరు దుండగులు చేతిలో తుపాకిలతో ప్రత్యక్ష్యమయ్యారు. ఆ తరువాత మరో ఇద్దరు దుండగులు ఒక్కొక్కరుగా మాస్కులతో షాపులోనికి వచ్చారు. దుండగులు సిబ్బందిపై తుపాకీ ఎక్కుపెట్టి భయభ్రాంతులకు గురిచేశారు. సీసీ కెమారాలను ధ్వంసం చేయటంతో పాటు అసిస్టెంట్ మేనేజర్ సతీశ్‌ను బంగారు అభరణాలను భద్రపరచిన లాకర్ కీ ఇవ్వాలని బెదరించారు. అందుకు సతీశ్‌కుమార్ నిరాకరించటంతో అతనిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ క్రమంలోనే సతీశ్ కాలులోనికి బుల్లెట్ దూసుకుపోయింది. ఈ క్రమంలో పోలీసులు వస్తున్నారని గమనించిన దుండగులు అందిన కాడికి వెండివస్తువులను,కొన్ని బంగారు అభరణాలను దొంగలించుకొని ధర్జాగా వెళ్లిపోయారు.

**ఆ సమయంలోనైతేనే..**

కాగా నిత్యం రద్దీగా ఉండే చందానగర్, గంగారం ప్రాంతంలో బంగారు ఆభరణాల షాపులు కొత్తగా వెలిశాయి. ముఖ్యంగా ఖజానా, మలబార్, జీఆర్‌టీ, ఆర్‌ఎస్ బ్రదర్స్ వంటివి ఇక్కడేవున్నాయి. కాగా ఖజానా జ్యుయె లరీ షాపులో దోపిడీకి దుండగులు ముందుగానే రెక్కీ నిర్వహించి, పథకం ప్రకారంగానే ఉదయం వేళను ఎంచుకున్నట్లు తెలుస్తుంది. సిబ్బంది దుకాణం తెరవగానే కస్టమర్ల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం లేదనుకొని ఆ సమయాన్ని ఎంచుకన్నట్లు తెలుస్తుంది. అప్పటికీ ఆ ప్రాంతంలో జనసంచారం ఎక్కువగా ఉండే అవకాశం కూడా ఉండదని పకడ్బందీగా తమ పథకాన్ని అమలు చేశారు.

**పది ప్రత్యేక బృందాల ఏర్పాటు: సిపి అవినాష్ మహంతి**

ఖజానా జ్యుయెలరీ బంగారం షాప్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ అవి నాష్ మహంతి తెలిపారు. విషయం తెలిసి ఘటనాస్థలానికి చేరుకున్న ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం 10.35 గంటలకు బైక్‌లపై వచ్చిన ఆరుగురు నిందితులు మాస్కులు ధరించి షాప్‌లోకి చొరబడ్డారని, అందులో ముగ్గరి వద్ద గన్‌లు ఉన్నట్లు తెలిపారు. 10.35 నిమిషాల నుండి 10.45 నిమిషాల వరకు నిందితులు షాప్‌లోనే ఉన్నారని, షాప్‌లోకి చొరబడిన నిందితులు ముందుగా సీసీటీవీ కెమెరాపై కాల్పులు జరిపారని అన్నారు. అనంతరం లాకర్ తాళాలు ఇవ్వాలంటూ అసిస్టెంట్ మేనేజర్ సతీష్ కుమార్‌పై కాల్పులు జరిపారని అతని కాలుకు గాయాలు అయినట్లు తెలిపారు. ఘటన స్థలంలో రెండు ఖాళీ క్యాట్రిడ్జ్‌లు దొరికాయని అన్నారు. బంగారు అభరణాల కౌంటర్లను మాత్రం దుండగులు తెరువలేదన్నారు. దోపిడీకి పాల్పడిన సమయంలో దుండగులు రెండు రౌండ్ల కాల్పులు జరిపారని, షాపులో వెండి అభరణాలు ఉన్న కౌంటర్లను ధ్వంసం చేసి వెండి వస్తువులనునమాత్రమే ఎత్తుకెళ్లారని, వాటి విలువ ఎంత ఉంటుందనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదన్నారు. బుల్లెట్ గాయాలైన అసిస్టెంట్ మేనేజర్ సతీశ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందన్నారు. నిందితులు జహీరాబాద్‌వైపుకు పారిపోయినట్లు తెలుస్తుందని,వారిని పట్టుకునేందుకు పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

# వరల్డ్ గేమ్స్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు సౌరవ్, శివం

**న్యూఢిల్లీ:** వరల్డ్ గేమ్స్-2025లో భారత్ క్యూయిస్టులు సౌరవ్ కొఠారి, శివం అరోరా క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకోగా, కమల్ చావ్లా, నటాషా చేతన్ ఎలిమినేట్ అయ్యారు. ప్రపంచ క్రీడల్లో తీవ్రమైన పోటీ నెలకొన్న మంగళవారం భారత క్యూయిస్టులు సౌరవ్ కొఠారి, శివం అరోరా తమ తమ విభాగాల్లో క్వార్టర్ ఫైనల్స్‌లో తమ స్థానాలను కైవసం చేసుకున్నారు. అయితే, వారి సహచర కమల్ చావ్లా, నటాషా చేతన్ ఓటమితో నిష్క్రమించారు. ఉత్కంఠభరితంగా సాగిన స్నూకర్ ప్రిలిమినరీ గ్రూప్ మ్యాచ్‌లో చివరి బ్లాక్ వరకు, సౌరవ్ కొఠారి, గ్రేట్ బ్రిటన్‌కు చెందిన డారిల్ హిల్ చేతిలో 1-2 తేడాతో ఓడిపోయినప్పటికీ, చివరి ఎనిమిది స్థానాలకు చేరుకున్నాడు. హిల్, జాక్ కాస్కర్‌లతో జరిగిన త్రీవే టైలో అత్యుత్తమ ఫ్రేమ్ యావరేజ్ (+1) ఫలితంగా కొఠారి పురోగతి సాధించాడు. గతంలో కొఠారి చేతిలో ఓడిపోయిన కాస్కర్, హిల్‌ను 2-0 తేడాతో ఓడించి గ్రూప్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. హేబాల్‌లో కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత శివమ్ అరోరా తన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో స్వీడన్‌కు చెందిన కెవిన్ జరేకానిని 5-1 తేడాతో ఓడించి ఆధిపత్య ప్రదర్శన ఇచ్చాడు. మహిళల 6రెడ్ స్నూకర్‌లో మరో ఇద్దరు భారత క్యూయిస్టులు కమల్ చావ్లా, నటాషా చేతన్ ముందుకు సాగలేకపోయారు.

## మహిళల ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి దీప్తి

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ బౌలర్ దీప్తి శర్మ రెండో స్థానానికి చేరుకోగా, బ్యాట్స్‌మెన్‌లో ఓపెనర్ స్మృతి మంధాన రెండో స్థానానికి పడిపోయింది. పాకిస్థాన్‌కు చెందిన సాదియా ఇక్బాల్‌తో కలిసి ఆ స్థానాన్ని పంచుకున్న దీప్తి 732 రేటింగ్‌తో 2వ స్థానానికి ఎగబాకింది.





ఆస్ట్రేలియాకు చెందినఅన్నాబెల్ సదర్లాండ్ కంటే నాలుగు పాయింట్లు వెనుకబడి. తొలిసారి టీ20 బౌలర్‌గా నంబర్ 1గా నిలిచింది. పాకిస్తాన్ మహిళలు 1-2 తేడాతో ఓడిపోయిన ఐర్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసిన తర్వాత ఇక్బాల్ రేటింగ్ పాయింట్లు కోల్పోయి అగ్రస్థానాన్ని వదులుకుంది. మార్చిలో న్యూజిలాండ్‌పై నాలుగు వికెట్లు తీసిన తర్వాత సదర్లాండ్ ఈ చిన్న ఫార్మాట్‌లో ఆడలేదు, కానీ ఆమె రేటింగ్ పాయింట్లు (736) మారలేదు. దీప్తి 387 రేటింగ్ పాయింట్లతో ఆల్‌రౌండర్ జాబితాలో వెస్టిండీస్‌కు చెందిన హేలీ మాథ్యూస్ (505), న్యూజిలాండ్‌కు చెందిన అమేలియా కెర్ (434) తర్వాత మూడవ స్థానంలో నిలిచింది. స్టైలిష్ సౌత్‌పా స్మృతి మంధాన 728 రేటింగ్ పాయింట్లతో రెండవ స్థానానికి పడిపోయింది. ఇంగ్లాండ్‌కు చెందిన నాట్ స్కీవర్‌బ్రంట్ (731) తర్వాత భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 10 స్థానాలు ఎగబాకి టాప్ 10లో నిలిచింది. ఆమె ప్రస్తుతం 11వ స్థానంలో ఉంది. ఐర్లాండ్ ఆల్ రౌండర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 19వ స్థానానికి చేరుకుంది.



## సబలెంకాకు సిన్సినాటి టైటిల్

### ఎమ్మా రాడుకానుపై మారథాన్ విజయం

**న్యూఢిల్లీ:** ఎమ్మా రాడుకానుపై 7-6 (3), 4-6, 7-6 (5) తేడాతో మారథాన్ విజయం సాధించిన అరినా సబలెంకా సిన్సినాటి టైటిల్‌ను కాపాడుకుంది. మంగళవారం దాదాపు మూడు గంటల తొమ్మిది నిమిషాలు పాటు జరిగిన ఈ మ్యాచ్ సబలెంకా కెరీర్‌లో నాల్గవ అతి ఎక్కువ సమయం కలిగినదిగా నమోదైంది. రాడుకాను వరుసగా ఎనిమిది పాయింట్లు గెలుచుకోవడం ద్వారా మ్యాచ్‌ను ప్రారంభించి డబుల్ ఫాల్ట్ అయింది. వరుసగా నాలుగు గేమ్‌లను కోల్పోయిన తర్వాత, రాడుకాను సర్వీస్‌ను నిలబెట్టుకుని స్కోరును 4-3తో ముగించింది. సబలెంకా బ్యాక్‌హ్యాండ్ తప్పిదం తర్వాత, మ్యాచ్ ముప్పై నిమిషాల్లోనే, రాడుకాను స్కోరును 4-ఆల్‌తో సమం చేసింది. రెండు బ్రేక్ పాయింట్లను ఆదా చేసుకుని, రాడుకాను 5-4 ఆధిక్యంలో నిలిచింది. 5-ఆల్ వద్ద సర్వ్ చేస్తూ, రాడుకాను తన అత్యుత్తమ ఆటను ఆడి, భారీ క్రాస్‌కోర్ట్ ఫోర్‌హ్యాండ్ విన్నర్, ఏస్‌తో ముగించింది. సబలెంకా కూడా టైబ్రేక్‌లోకి ప్రవేశించి రెండవ సెట్ ఆరు ఆటల పాటు స్థిరంగా సాగేలా చేసింది. అయితే రాడుకాను మూడు బ్రేక్ పాయింట్లు సంపాదించి చివరిదాన్ని గోల్‌గా మార్చే వరకు. రెండవ సెట్‌లో నమోదైన ఏకైక బ్రేక్ ఇది. మూడవ సెట్ వరుసగా ఏడు సులభమైన సర్వీస్ హోల్డ్‌లతో ప్రారంభమైంది. రడుకాను నాలుగు బ్రేక్ పాయింట్లను సేవ్ చేసి మొదటి సర్వ్‌ను కొట్టినా, సబలెంకా మూడవ సెట్‌లో ఎటువంటి విరామాలు లేకుండా సబలెంకా ముగించింది. దీంతో టైబ్రేకర్లలో ఆమె 11-0కి మెరుగుపడింది. ఆమె బుధవారం వైల్డ్ కార్డ్ టేలర్ టౌన్‌సెండ్‌పై 6-4, 6-1 విజేత అయిన జెస్సికా బౌజాస్ మనీరోతో రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ ఆడనుంది.

# టి20లో హ్యాట్రిక్ బౌలర్లు

### లిస్టులో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక.. టీమిండియాకు నో హ్యాట్రిక్ రికార్డు

ఆట















**న్యూఢిల్లీ:** టీ20 క్రికెట్ అంటేనే ఫాస్ట్ బ్యాటింగ్, ఫోర్లు, సిక్సర్లు. కానీ ఒక బౌలర్ వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీసినప్పుడు మ్యాచ్ మలుపు తిరుగుతుంది. అటువంటి అంతర్జాతీయ క్రికెట్‌లో హ్యాట్రిక్ సాధించడం చాలా కష్టం. అయితే, ఒక బౌలర్ వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు తీసి హ్యాట్రిక్ సాధించినప్పుడు, మ్యాచ్‌లో ఉత్కంఠ పతాక స్థాయికి చేరుకుంటుంది.

కొందరు బౌలర్లు ఇటువంటి అరుదైన ఘనత సాధించి చరిత్రలో తమ పేరును లిఖించుకున్నారు. ఈ అద్భుతమైన విక్టరీని సాధించి చరిత్ర సృష్టించిన టాప్ బౌలర్లు ఉన్నారు. టీ20 క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో మూడు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించిన ఐదుగురు దిగ్గజ బౌలర్లలో ఆస్ట్రేలియాకు చెందిన బ్రెట్ లీ ఒకడు. 2007లో బంగ్లాదేశ్‌పై తొలి టీ20 హ్యాట్రిక్ సాధించారు. అతని బౌలింగ్ వేగానికి బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ తలవంచక తప్పలేదు. ఈ రికార్డు ఇప్పటికీ బ్రెట్ లీ పేరు మీదే ఉంది.

అలాగే, 2009లో న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ జాకబ్ ఓరమ్, శ్రీలంకపై అద్భుతాన్ని సాధించాడు. అతని కచ్చితమైన యార్కర్లు, నియంత్రిత బౌలింగ్‌తో శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లను వెనువెంటనే పెవిలియన్‌కు పంపించారు. ఈ జాబితాలో మరో న్యూజిలాండ్ బౌలర్ టిమ్ సౌథీ కూడా ఉన్నారు. అతను 2010-11లో పాకిస్తాన్‌పై హ్యాట్రిక్ సాధించాడు. ఫామ్‌లో ఉన్న యూనిస్ ఖాన్, మహమ్మద్ హఫీజ్, ఉమర్ అక్మల్ వంటి కీలక బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేసి పాకిస్తాన్‌ను కష్టాల్లోకి నెట్టాడు. శ్రీలంకకు చెందిన తిసారా పెరెరా, 2015-16లో భారత్‌పై హ్యాట్రిక్ సాధించారు. ఒకే ఓవర్‌లో హార్దిక్ పాండ్యా, సురేశ్ రైనా, యువరాజ్ సింగ్ వంటి దిగ్గజాలను అవుట్ చేయడం అతని కెరీర్‌లో చిరస్మరణీయమైన ఘట్టం. ఈ జాబితాలో చివరిగా, లసిత్ మలింగ ఉన్నాడు. తన అరుదైన బౌలింగ్ శైలి, యార్కర్లతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లసిత్ మలింగ, 2016-17లో బంగ్లాదేశ్‌పై హ్యాట్రిక్ సాధించారు. ఆ తర్వాత మరో వికెట్ తీసి వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు సాధించి చరిత్ర సృష్టించారు.

ఇక, ఎక్కువమందిఆటగాళ్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, శ్రీలంక జట్ల నుంచి ఒక్కో బౌలర్ ఉన్నారు. ఈ విధంగా ఈ మూడు దేశాలు సమానంగా ఉన్నాయి. భారతబౌలర్లకు ఇప్పటి వరకు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో హ్యాట్రిక్ రికార్డు లేదు.



## బాక్సింగ్‌లో భారత్‌కు 27 పతకాలు

### అండర్ 19, 20లో 2, 4వ స్థానాలు

**న్యూఢిల్లీ:** ఆసియా అండర్ 19, అండర్ 22 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్-2025లో మొత్తం 27 పతకాలతో భారత్ ప్రచారం ముగిసింది.

10 రోజుల పాటు జరిగిన ఈ రెండు కేటగిరీల ఛాంపియన్‌షిప్‌ల్లో భారత్ అండర్ 19 స్టాండింగ్స్‌లో మొత్తం మీద రెండవ స్థానంలోను, అండర్ 22లో నాల్గవ స్థానంలో నిలిచింది. అలాగే అండర్ 19 గ్రూప్ విభాగంలో మూడు స్వర్ణాలు, ఏడు రజతాలు, నాలుగు కాంస్య పతకాలతో సహా మొత్తం 14 పతకాలతో స్వదేశానికి చేరుతోంది. స్వర్ణాలలో ఉజ్బెకిస్తాన్ (ఏడు) కంటే రెండవ స్థానంలో ఉంది. ఇక అండర్ 22 బృందం నాలుగు రజత పతకాలను గెలుచుకుని మొత్తం 13 పతకాలతో తమ ప్రచారాన్ని ముగించింది. మహిళల 80+ కిలోల ఫైనల్లో రితిక ద్వారా ఏకైక స్వర్ణం లభించింది, అక్కడ ఆమె కజకిస్తాన్‌కు చెందిన అస్సెల్ టోక్టాసిన్‌ను ఓడించింది. చివరి రోజు ఉదయం సెషన్‌లో, మహిళల 57 కిలోల విభాగంలో యాత్రి పటేల్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఖుమోరబోను మమజోనోవా చేతిలో ఓడిపోయి రజతంతో సరిపెట్టుకోగా, 60 కిలోల ఫైనల్‌లో చైనాకు చెందిన యు టియాన్‌తో ప్రియా చేసిన పోరాటం 2-3 తేడాతో ఓడిపోయింది. పురుషుల 75 కిలోల ఫైనల్‌లో నీరజ్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన షావ్‌కట్జోన్ బోల్టేవ్ చేతిలో, 90+ కిలోల స్వర్ణ పతక పోరులో ఇషాన్ కటారియా ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఖలీమ్జోన్ మమసోలీవ్ చేతిలో ఓడి ఇద్దరూ రజత పతకాలు సాధించారు. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో అండర్ 15, అండర్ 17 జట్లు కలిసి మొత్తం 43 పతకాలు సాధించాయి. అండర్ 15 పోటీలో భారత్ అత్యధిక స్వర్ణాలు సాధించింది. 15 బంగారు పతకాల పోరులో 10 కైవసం చేసుకుంది.

# వాణిజ్యం

## సెన్సెక్స్ నిఫ్టీలపై అమ్మకాల ఒత్తిళ్లు

**ముంబయి, ఆగస్టు 12:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు మంగళవారం నష్టాల్లోముగిసాయి. లాభాల్లో ప్రారంభం అయిన సూచీలు రోజంతా ఒత్తిళ్లకు లోనయ్యాయి. చివరికి నష్టాల్లోనే ముగిసాయి. ఫైనాన్షియల్, ఎఫ్‌ఎంసిజి, రియాల్టీ షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావంచూపిం చాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు షేర్లలో అమ్మకాలుసూచీలుపై ఒత్తిడిని పెంచాయి. జూలై నెలకు సంబంధించి భారత్ అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారు. వడ్డీరేట్ల అంశాన్ని ఈ గణాంకాలుప్రభావితంచేస్తాయి. అమెరికా రష్యా మధ్య ఈనెల 15న జరగనున్న చర్చలపైనా ఇన్వెస్టర్లుఫోకస్ పెంచారు.



ఉక్రెయిన్ యుద్ధంపై ఇరువురు దేశాధినేతల భేటీలో ఎలాంటినిర్ణయం వెలువడుతుం దన్న ఆసక్తికూడా పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 80,.508.51 పాయింటల్వద ప్రారంభం అయింది. కాసేపటికే లాభాల్లోకి వచ్చిన సూచీ 80,997.67 పాయింట్లవద్ద గరిష్టాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకివెళ్లింది. ఇంట్రాడేలో ఒడిదొడుకులు ఎదుర్కొన్న సూచీలు చివరిలో అమ్మకాల ఒతిత్డఇతో 368.49 పాయింట్ల నష్టంతో 80,235.59వద్ద ముగిసింది. నిఫ్టీ 97.65 పాయింట్ల నష్టంతో 24,487.40 పాయింట్లవద్దస్థిరపడింది. డాలరుతోరూపాయి మారకంవిలువ 87.71 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలు బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, హిందూస్థాన్ యూని లీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎటర్న ల్‌షేర్లు నష్టపోయాయి. మారుతిసుజుకి, టెక్‌మహీంద్ర, మహీంద్ర అండ్ మహీంద్రా, ఎన్టీపీసీ, టాటాస్టీల్ కంపెనీలషేర్లు లాభాల్లోముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు ధర బ్యారెల్‌కు 64 డాలర్లుగాట్రేడ్ అయితే బంగారం ఔన్స్ ఒక్కింటికి 3349 డాలర్లవద్ద కొనసాగింది.

# ప్రత్యక్ష పన్నువసూళ్లు 6.64 లక్షలకోట్లు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలో ప్రత్యక్షపన్నుల నికరరాబడులు ఈ ఆర్థికసంవత్సరంలో ఇప్పటివరకూ 6.64 లక్షలకోట్లరూపాయలు వసూళ్లు అయ్యాయి. గత ఏడాదితోపోలిస్తే 3.95శాతం తగ్గినట్లు తేలింది. ఎక్కువగా రీఫండ్‌లు వెళ్లడం వల్లనే పనున్నరాబడుల్లో తగ్గుదల ఉందని ప్రభుత్వం మంగళవారం డేటా విడుదలచేసింది. కంపెనీలు, వ్యక్తులు, వృత్తినిపుణులు, ఇతర సంస్థలు చెల్లించినపన్నులు ప్రత్యక్ష పన్నుల పరిధిలోకి వస్తాయి. నికర కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు రూ.2.29 లక్షలకోట్లుగా ఉంది. నాన్‌కార్పొరేట్ ట్యాక్స్ రూ.4.12 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడి అయింది. సెక్యూరిటీస్ లావాదేవీలపన్ను 22,362 కోట్లవరకూ ఉన్నట్లు తేలింది. ఈ ఏడాది ఏప్రిల్ 1నుంచి ఆగస్టు 11 వరకూ చూస్తే కొంతమేర తగ్గుదలనమోదయింది.




మొత్తంగా నికర వసూళ్లు రూ.6.64 లక్షలకోట్లుగా ఉన్నాయి గత ఏడాది ఇదేకాలంలో 6.91 లక్షలకోట్లు వసూళ్లుకాగా ఈఏడాది తగ్గుదల నమోదయింది. ఇక రీఫండ్‌ల పరంగాచూస్తే పదిశాతం పెరిగాయి. రూ.1.35 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు తేలింది. రీఫండ్‌లకు ముందు స్థూల పన్నువసూళ్లు రూ.7.99 లక్షలకోట్లుగా ఉన్నాయి. 1.87శాతం తగ్గి 8.14 లక్షలకోట్లుగా ఉంది. స్థూల వ న్నుల వ న నాళ్ల లో క ూ డా రీఫండ్‌లకారణంగానే తగ్గుదల ఉన్నట్లు తేలింది. ప్రభుత్వం ప్రత్యక్షపన్నుల వసూళ్లు ఈ ఏడాది రూ.25.20 లక్షలకోట్లుగా ఉంటాయని అంచనా వేస్తోంది. గత ఏడాదికంటే 12.7శాతంపెరుగుతాయని చెపుతోంది. ఎస్‌టిటిద్వారా రూ.78వేల కోట్లు రాబట్టాలన్న టార్గెట్ విధించింది.

## మైక్రోఫైనాన్స్‌రంగానికి 220 బిలియన్ డాలర్ల క్రెడిట్ గ్యారంటీ అవసరం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌లోని సూక్ష్మఫైనాన్స్ రంగం కేంద్ర ప్రభుత్వంనుంచి 220 బిలియన్ డాలర్ల క్రెడిట్‌గ్యారంటీ మద్దతుఅవసరం అవుతుందని ఈ రంగ నిపుణులు అంచనావేస్తున్నారు. దీనివల్ల మైక్రోఫైనాన్స్ రంగంలో రుణాల వృద్ధిపెరుగుతుందని అంచనావేస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌లో బ్యాంకులనుంచి తీసుకున్న రుణాల్లో 75శాతం డిఫాల్ట్ గ్యారంటీ కవరేజ్ కేంద్రం ఇస్తే కొంతమేర కోలుకుంటుందని, మైక్రోఫైనాన్స్ సంస్థ సిఇఒ అలోక్‌మిశ్రా వెల్లడించారు. మైక్రోఫైనాన్స్ రుణపరపతి మార్చి 2024లో అత్యంత గరిష్టానికి వెళ్లింది. 4.3 లక్షలకోట్లరూపాయలు రుణపరపతినిచ్చినట్లు తేలింది. ఈ రంగంలో మొత్తం బకాయిలు రూ.3.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2024 జూన్‌తోపోలిస్తే 16.7శాతం తగ్గినట్లు మైక్రోఫైనాన్స్ నెట్‌వర్క్ చెపుతోంది. ఎలాంటి హామీలేని రుణాలకు మైక్రోఫైనాన్స్ పెట్టిందిపేరు. రుణగ్రహీతలకు రెండువేల డాలర్లకు తగ్గకుండా రుణపరపతి కల్పిస్తుంది. అందువల్లనే అల్పాదాయ రంగాల



కుటుంబాలు మైక్రోఫైనాన్స్‌పై ఎక్కువ ఆధారపడుతున్నాయి. మైక్రోఫైనాన్స్ నెట్‌వర్క్ చీఫ్ వినీత్ ఛాత్రీ మాట్లాడుతూ ఈ స్కీం వల్ల బ్యాంకులకు రిస్కుతగ్గుతుందని, తక్కువ వడ్డీలకు మైక్రోఫైనాన్స్‌లకు రుణాలివ్వడం, రికవరీ కూడా సులువవుతున్నందున మైక్రోఫైనాన్స్‌కు క్రెడిట్ గ్యారంటీకి కూడా ప్రభుత్వం మద్దతిస్తున్నదని చెపుతున్నారు.

కరోనా కాలంలోకూడా మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీని సంరక్షించేందుకుగాను కేంద్రం 750 కోట్లరూపాయలు క్రెడిట్ సపోర్టు ఇచ్చింది. ప్రస్తుతం ఈ రంగానికి అధిక వడ్డీరేట్ల సమస్య ఎక్కువగా ఉంది. ఇందుకోసం రుణపరపతిల్లో సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని ఆర్థికరంగ నిపుణులు సైతం చెపుతున్నారు.




## 312 బ్రోకరేజి సంస్థలపై సెబీ తనిఖీలు!

**ముంబయి, ఆగస్టు 12:** స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ 2025లో తనిఖీలు ముమ్మరంచేసింది. స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్ల సొమ్ముకు భద్రత కల్పించడంలో విఫలం అయిన బ్రోకరేజి సంస్థలపై నిఘా పెంచింది. ఈ ఏడాది ఇప్పటివరకూ 312 బ్రోకరేజి సంస్థలను తనిఖీచేసింది. గత ఏడాది ఇదేకాలంలో 146 సంస్థలను పరిశీలించింది. మొత్తం రీసెర్చి అనలిస్టులపైనా 149 ఇన్‌స్పెక్షన్లు నిర్వహించింది. 2024లో కేవలం 15 తనిఖీలుమాత్రమేచేసిన సెబీ ఇన్వెస్ట్‌మెంట్ సలహాదారులపైనా 207 మందిపై తనిఖీలునిర్వహించింది. గత ఏడాది 21 మందిపైనే తనిఖీచేసింది. ఇక మ్యూచువల్‌ఫండ్ ఇన్‌స్పెక్షన్స్‌పరంగా చూస్తే స్థిరంగా ఉన్నాయి.

24 ఫండ్ సంస్థలపై తనిఖీలుచేసినట్లు సెబీవార్షిక నివేదికలో వెల్లడించింది. ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్‌పరంగా సెబీ 287 విచారణలుచేసింది. ఇన్‌సైడర్‌ట్రేడింగ్‌కేసులపై ఎక్కువ ఫోకస్‌పెంచి వీటిపైనే విచారణచేసింది. ఇక ధరల రిగ్గింగ్‌కేసులపరంగాచూస్తే గత ఏడాది 77 వరకూ ఉంటే సెబీ నిఘా వల్లనోఏమోకాని 61కి తగ్గాయి. ఇక స్టాక్‌ట్రేడింగ్‌లో సహేతకమైన విధానాలు అనుసరించకపోవడం నిబంధనలు ఉల్లంఘించడం వంటి వాటిపై 106 దర్యాప్తులుచేసింది. అదే గత ఏడాది 160 వరకూ చేసింది. స్టాక్ మార్కెట్లపై తరచూ ఇన్‌సైడర్‌ట్రేడింగ్, స్టాక్ ధరలను అనూహ్యంగాపెంచి రికార్డుల్లో చూపించడం, సంస్థల విలువలనుకూడా వాస్తవానికి భిన్నంగా చూపించడం వంటివి ఎక్కువ కొనసాగుతుంటాయి. వీటిని ఆసరాగాచూసుకుని స్టాక్‌బ్రోకరేజి సంస్థలు ఇన్వెస్టర్లను ఊరించడం ఆపై ఇన్వెస్టర్లు మోసపోవడం వంటివిజరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకే సెబీ ప్రతిఏటా తన జూలు విదిలిస్తోంది.



## జులై రిటైల్ ద్రవ్యోల్బణం 2.1%

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌రిటైల్‌ద్రవ్యోల్బణం జులై నెలలో 1.55శాతంగా నమోదయింది. జూన్‌లో 2.1శాతం ఉన్న రిటైల్‌ద్రవ్యోల్బణం జులైలో గణనీయంగా తగ్గింది. దీనితో వరుసగా తొమ్మిదోనెలలోకూడా ధరల సవరణకు మార్గం ఏర్పడింది. రిజర్వుబ్యాంకు వేసిన అంచనాలు 2-6 మధ్యలో ఉంటుందన్న అంచనాలకు కూడా తగ్గి నమోదుకావడం మంచిపరిణామంగా ఆర్థికనిపుణులు చెపుతున్నారు. 2017 జూన్‌తర్వాత మొదటిసారిగా అతితక్కువ ద్రవ్యోల్బణం నమోదయింది. పప్పుదినుసులు, రవాణా, కమ్యూనికేషన్, వెజిటబుల్స్, తృణధాన్యాలు, విద్య, కోడిగుడ్లు, చక్కెర వంటి వాటిధరలు తగ్గడమే ఇందుకుకారణం. అలాగే ఆహార ఉత్పత్తుల ధరలు మాత్రం ప్రతికూలంగా ఉన్నాయి. వినియోగరంగ ఆహార ఉత్పత్తులధరలసూచీ సిఎఫ్‌పిఐ పరంగాచూస్తే మైనస్ 1.76శాతంగా జులైలో నమోదయింది. అంతకుముందునెలలో మైనస్ 1.01గా ఉన్న ఈ ద్రవ్యోల్బణం మరింతగాపెరిగింది. గ్రామీణ, పట్టణ ధరలపరంగా ద్రవ్యోల్బణం గ్రామీణ ప్రాంతాల్లో జులైనెలకుగాను 1.72నుంచి 1.18శాతానికి దిగివచ్చింది. అలాగే పట్టణప్రాంతాల్లో రిటైల్‌ద్రవ్యోల్బణం 2.56 శాతంనుంచి 2.05శాతానికి దిగివచ్చింది. గ్రామీణప్రాంతాల్లో ఆహార ఉత్పత్తులదరలు మరింత క్షీణించాయి. మైనస్1.76గా ఉన్నాయని అంచనావేసింది. ఇక హెల్త్‌కేర్ వ్యయాలు కొద్దిగాపెరిగాయి. 4.57శాతంగా ఉంది. ఇంధనం, విదునయత్ వంటి కూడా కొంతమేర ఎగువకు నమోదయ్యాయి. 2.55శాతంనుంచి 2.67శాతంగా ఉన్నాయి. ఇక విద్య, రవాణా వ్యయాలు సరళం అయ్యాయి. విద్యరంగపరంగా 4.37శాతంనుంచి 4శాతం, రవాణాపరంగా 3.90శాతంనుంచి 2.12శాతానికి దిగివచ్చాయి. హౌసింగ్ వ్యయాలు స్థిరంగా ఉన్నాయి. 3.17శాతంవద్దనే నమోదయినట్లు తేలింది. ఇక కేరళలో అయితే అత్యధికద్రవ్యోల్బణం జులైలో 8.89శాతంగా నమోదయింద.ఇ జమ్ముకాశ్మీర్‌లో అతితక్కువ అంటే 3.77శాతం, పంజాబ్‌లో 3.53శాతంగా రిటైల్‌ద్రవ్యోల్బణం నమోదయింది. ఇందుకు అనుగుణంగా అస్సాం, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాలు ప్రతికూల ద్రవ్యోల్బణం నమోదుచేసాయి.

## కుటుంబ వ్యాపారాల్లో గుప్తా, అగర్వాల్‌లే అధికం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** భారత్‌లోని టాప్ కుటుంబ వ్యాపార సంస్థల్లో అగర్‌వాల్, గుప్తా ఇంటిపేర్లే అధికంగా ఉన్నట్లు బార్‌క్లేస్‌ప్రైవేట్‌క్లయింట్స్, హరూన్ ఇండియా సంస్థలు వెల్లడించాయి. 2025 ప్రైవేట్‌క్లైయిట్స్ జాబితాలో ఎక్కువశాతం అగర్వాల్, గుప్తా కుటుంబాలే ఉన్నాయి. ఈ ఇంటిపేర్లతో చెరొక 12 కుటుంబాలున్నాయి. అనిల్ అగర్వాల్ హిందూస్థాన్ జింక్ 2.6 లక్షలకోట్లు ఉంటే అనిల్‌రాయ్‌గుప్తా హ్యావెల్స్ ఇండియా 97,400 కోట్లు విలువైన కంపెనీగా ఉంది. ఇక పటేల్ ఇంటిపేరుతో కూడా పదికుటుంబాలున్నాయి. పంకజ్‌పటేల్ జైడస్‌లైఫ్‌సైన్సెస్ రూ.1.1 లక్షలకోట్ల విలువైన సంస్థగా నడుస్తోంది. ఇక జైన్‌కుటుంబాలుకూడా తొమ్మిది బిజినెస్ సంస్థలున్నాయి. వివేక్‌జైన్స్ ఐనాక్స్ జిఎఫ్‌ఎల్‌గ్రూప్ విలువలు రూ.57,600 కోట్లవరకూ ఉన్నట్లు అంచనా. కుటుంబ వ్యాపారాల్లో అగర్వాల్, గుప్తా, పటేల్ ఈ మూడుకుటుంబాలే ఎక్కువ ఉన్నాయి. కొన్ని తరాలుగా ఈ కుటుంబాలు బిజినెస్‌లో నిమగ్నం అయ్యాయి. ఆ తర్వాత మెహతా, గోయంకా, షా కుటుంబాలు కూడా ఐదేసి సంస్థలచొప్పున నడుపుతున్నాయి. టొరెంట్‌ఫార్మా, ఫస్ట్‌సోర్స్ సొల్యూషన్స్, ఫైన్ ఆర్గానిక్ ఇండస్ట్రీస్ వంటివి ఉన్నాయి. ఇతరత్రా సింగ్; రావ్, దోషి ఇలాంటిపేర్లు కూడా ఉన్నాయి. రాజీవ్‌సింగ్ డిఎల్‌ఎఫ్ ఇపుడు రూ.2.1 లక్షలకోట్లతో ఉంది. విహెచ్‌పిఎల్ రావ్ కుటుంబంనుంచే వచ్చింది. ఎక్‌జై ఇండస్ట్రీస్ దోషి కుటుంబంనుంచి నడుపుతున్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ వానయపారసంస్థలు 130 లక్షలకోట్ల సంపదను భావితరాలకు బదలీచేయనున్నట్లు అంచనా. మొత్తం 71 కుటుంబాలు ఇప్పటికీ కుటుంబ వ్యాపారసంస్థలు నిర్వహిస్తున్నారుని బార్లేక్స్ ప్రైవేట్ బ్యాంక్ హెడ్ నితిన్‌సింగ్ చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps